
www.andhrajyothy.com srikakulam

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16

శ్రీకాకుళం

మంగళవారం 1 ఆగస్టు 2017



వైభవం.. 'మహాయోగం'

- భారీగా తరలివచ్చిన భక్తులు
- తొలిరోజు బిందుతీర్థంలో స్నానాలు
- పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దంపతులు

- మధ్యపేజీల్లో

శ్రీముఖలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

'అష్టతీర్థ రాజమహాయోగం'లో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దంపతులు, దేవాదాయశాఖ ఏసీ శ్యామలాదేవి



సాగునీటి కోసం పోరాటం

- తోటపల్లి కాలువల ద్వారా శివారు ప్రాంతాలకూ అందజేయాలని రైతుల డిమాండ్
- పాలకొండ ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

16లో



నీటి పారుదల శాఖ అధికారులను నిలదీస్తున్న రైతులు

రిజిస్ట్రేషన్ చార్జీలు నేటి నుంచి పెరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాత ధరతో రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు సోమవారం భూముల క్రయవిక్రయదారులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో బారులుదీరారు. జిల్లాలో 14 కార్యాలయాలూ.. కిటకిటలాడాయి. రాత్రి 10గంటల వరకు రిజిస్ట్రేషన్లకు వచ్చిన వారు వేచి ఉన్నారు. సుమారు వెయ్యికి పైగా రిజిస్ట్రేషన్లు పూర్తయి.. ప్రభుత్వానికి.. రూ.4కోట్ల మేర ఆదాయం సమకూరింది.

కిటకిట

- పెద్దఎత్తున రిజిస్ట్రేషన్లు
- కిక్కిరిసిన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు
- నేటి నుంచి 25శాతం చార్జీల పెంపు

(రణస్థలం/నరసన్నపేట)

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు క్రయవిక్రయదారులతో కిటకిటలాడాయి. ప్రభుత్వం ఒకేసారి భూముల ధరలతోపాటు.. రిజిస్ట్రేషన్లపై 25 శాతం అదనపు చార్జీలు పెంచాలని నిర్ణయించింది. ఆగస్టు 1 నుంచి వీటిని అమలుచేయాలని ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు గత వారంరోజులుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు భూముల క్రయ, విక్రయదారులు పరుగులు తీస్తున్నారు. పాత చార్జీలతో రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు చివరి రోజు సోమవారం భారీగా ఎగబడ్డారు. రాత్రి 10 గంటల వరకూ రిజిస్ట్రేషన్ల కోసం వేచి ఉన్నారు. ప్రతిరోజూ ప్రధాన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పదికి మించి రిజిస్ట్రేషన్లు జరిగేవి కాదు. కానీ, ప్రభుత్వం రిజిస్ట్రేషన్ల చార్జీలు మంగళవారం నుంచి పెంచనుండడంతో ప్రస్తుతం అధికసంఖ్యలో రిజిస్ట్రేషన్లు - మిగతా 14లో



నరసన్నపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రద్దీ

వేటు పడింది

- ఉపకార వేతనాల కుంభకోణం నిందితులకు షాక్
- డిప్యూటీ డీఎంహెచ్‌వో నాయక్ సస్పెన్షన్
- సహనిందితులు వెంకటనాయుడు, ఝాన్సీరాణి,ఎర్రన్నాయుడు కూడా
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం



ఏసీబీ డీఎస్పీ అరెస్టు చేసిన నిందితులు...(ఫైల్)

(శ్రీకాకుళం,ఆంధ్రజ్యోతి)

ఉపకార వేతనాల నిధులను అడ్డంగా బొక్కేసిన అక్రమార్కులపై ఎట్టకేలకు వేటు పడింది. కుంభకోణానికి బాధ్యులైన నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వం ఇన్నాళ్లకు సస్పెండ్ చేసింది. నత్తనడక విచారణ కారణంగా ఏడాదిపాటు దర్జాగా తప్పించుకు తిరిగిన నలుగురు అక్రమార్కులను గతనెల 19న జిల్లా అవినీతి నిరోధకశాఖ అధికారులు అరెస్ట్ చేయడంతో వీరి పాపం పండింది. అంతా కటకటాల్లోకి వెళ్లడంతో.. తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం వీరందరిని సస్పెండ్ చేస్తూ సోమవారం ఉత్తర్వులు విడుదల చేసింది. సీతంపేట డిప్యూటీ డీఎంహెచ్‌వో, ఇన్‌చార్జి గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్.. ఎం.పి.వి. నాయక్‌పై వేటు వేస్తూ జీవో నెంబర్ 332 జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సీతంపేట దాటి ఎక్కడకు వెళ్లకూడదని స్పష్టం చేసింది. అలాగే పాతపట్నం స్పెషల్ పోస్ట్‌మెట్రిక్ గిరిజన బాలుర వసతిగృహ సంక్షేమ శాఖ అధికారి - మిగతా 14లో

ఉపాధికి కొత్తబాట

- ఎన్‌సీఎస్‌తో అనుసంధానం
- జిల్లా ఉపాధి కార్యాలయంలో కొత్త ఒరవడి
- నిరుద్యోగ యువతకు ప్రయోజనం

(శ్రీకాకుళం సిటీ)

నిరుద్యోగ యువత సౌకర్యార్థం జిల్లాలో ఉపాధి కార్యాలయం కొత్తబాట పట్టనుంది. త్వరలోనే పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తెస్తోంది. దీంతో యువత తమ విద్యార్హతల ధ్రువపత్రాలతో ఉపాధి కార్యాలయానికి వెళ్లి సాధారణ పద్ధతిలో పేర్లు నమోదు - మిగతా 14లో



జిల్లా ఉపాధి కార్యాలయం

మినీలోకం



ఫాసీ రిజిస్ట్రేషన్, లైసెన్స్ తప్పనిసరి

ఆహార కల్తీలపై ప్రత్యేక డ్రైవ్‌లు

36 కేసుల నమోదు

సహాయ ఆహార నియంత్రణాధికారి నందాజీ



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

(అరసవల్లి)

ఆహారం తయారు చేసినా.. విక్రయించినా.. తప్పని సరిగా ఆహార భద్రతా ప్రమాణాల సాధికార సంస్థ (ఫాసీ) నుంచి రిజిస్ట్రేషన్, లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా సహాయ ఆహార నియంత్రణాధికారి జీఏబీ నందాజీ తెలిపారు. ఆయనతో ఆంధ్రజ్యోతి నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలను తెలిపారు.

ప్రశ్న: ఆహారం (తినుబండారాలు) తయారు చేసేవారు ఈ ఫాసీ రిజిస్ట్రేషన్, లైసెన్స్ ఎలా చేయించుకోవాలి?

అధికారి: అంతర్జాలంలో డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ. ఫాసీ.ఇన్‌కు లాగ్‌ఇన్ అయితే ఆహార భద్రతా ప్రమాణాల సాధికార సంస్థ (ఫాసీ) వెబ్‌సైట్ ఓపెన్ అవుతుంది. అందులో కొన్ని విభాగాలు ఉంటాయి. రాష్ట్రానికి సంబంధించిన క్లిక్ చేసి దానిలో ప్రొఫామ్ ఉంటుంది. దానిని నింపిన తర్వాత మా దగ్గరకు వస్తే సంస్థను తనికీ చేసి ధ్రువీకరణ పత్రం అందజేస్తాం.

ప్రశ్న: రిజిస్ట్రేషన్‌కు, లైసెన్స్‌కు తేడా ఏమిటి?

అధికారి: ఒక ఏడాదిలో సంస్థ టర్నోవర్ రూ.12 లక్షల లోపు ఉంటే ఫాసీలో రిజిస్ట్రేషన్ చేసుకుంటే సరిపోతుంది. అంతకు మించి ఉంటే లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుంది.

ప్రశ్న: జిల్లాలో ఎన్ని సంస్థలు ఆహారం తయారు చేసేందుకు, విక్రయించేందుకు అనుమతులు తీసుకున్నాయి. వాటి రిజిస్ట్రేషన్లు, లైసెన్స్‌లు ఎన్ని జరిగాయి?

అధికారి: జిల్లాల్లో ఇప్పటి వరకు 300 సంస్థలు లైసెన్స్‌లు తీసుకుని వ్యాపారాలు చేస్తున్నాయి. అలాగే 500 చిన్న తరహా సంస్థలు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నాయి.

ప్రశ్న: ఏఏ ఉత్పత్తుల వారు ఫాసీలో నమోదు చేసుకోవాలి?

అధికారి: బేకరీలు, హోటల్‌లు, చిప్స్ తయారీదారులు, ఫాస్ట్‌పుడ్, అప్పడాలు, స్వీట్ స్టాల్స్ ఇలా తినే ఆహారం తయారు చేసేవారు. విక్రయించే వారు తప్పని సరిగా అనుమతి పొంది ఉండాలి.

ప్రశ్న: ఇటీవల కల్తీ నూనె, నెయ్యి బయటపడుతున్నాయి. జిల్లాల్లో అలాంటి కేసులు ఏమైనా నమోదు అయ్యాయా?

అధికారి: కల్తీ నూనె... నెయ్యి అలాంటి తయారు చేసే ప్లాంట్‌లు లేవు కాని, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎప్పటికీ కప్పుడు కిరాణా, హోల్‌సేల్ షాపుల్లో తనిఖీలు చేస్తున్నాం.

ప్రశ్న: ఇటీవల కమిషనర్ ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాన్నారు.. వాటి వివరాలు?

అధికారి: ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు జూన్ మొదటి వారం నుంచి ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నాం. మొదటి వారం వాటర్ ప్లాంట్స్, రెండో వారం హోటల్స్, ఫాస్టుపుడ్స్, తర్వాతి వారం నూనె, నెయ్యి, పప్పు కిరాణా, అనంతరం పాలు, పాల పదార్థాలు తయారీ కేంద్రాల్లో దాడులు నిర్వహిస్తున్నాం.

ప్రశ్న: ప్రత్యేక డ్రైవ్‌లో ఎన్ని కేసులు, దేనిపై నమోదు చేశారు?

అధికారి: జిల్లాల్లో తాగునీటి ప్యాకెట్లు తయారు చేసే సంస్థలపై జూన్ మొదటి వారం తనిఖీలు చేసి ఐదు సంస్థలపై కేసులు నమోదు చేశాం. హోటల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై 11 కేసులు, కిరాణా దుకాణాల్లో నాణ్యత ప్రామాణాలు లోపించడంపై 9 కేసులు, పాలు, పాల ఉత్పత్తుల్లో అక్రమాలపై ఐదు కేసులు, నూనె తయారీ కల్తీ పదార్థాలు తయారు చేస్తున్న వారిపై ఆరు కేసులు నమోదు చేశాం.

బరువెత్తితే.. బంగారు పతకమే..

మహిళా వెయిట్‌లిఫ్టర్‌గా రాణిస్తున్న బరిటి ఆదిలక్ష్మి

ప్రభుత్వం ప్రోత్సహించి శిక్షణ ఇస్తే మరింతగా రాణించే అవకాశం

మగువ



స్వర్ణ పతకంతో ఆదిలక్ష్మి

(సంతబొమ్మాళి)

ఆమెకు భవంతులు లేవు, స్థితిమంతురాలు అంతకంటే కాదు. ఓ నిరుపేద కుటుంబంలో ఆమె పుట్టింది. తండ్రి అనారోగ్యంతో ఆమె చిన్నతనంలోనే మృతిచెందాడు. అన్నీ తానై కూలి పని చేస్తూ తన తల్లి ఆమెను చదివించి ప్రయోజకురాలిగా తీర్చిదిద్దింది. ఎన్నో కష్ట, నష్టాలను చవిచూసిన ఆమె చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించాలని యోచించింది. అనుకున్నదే తడవుగా వెయిట్ లిఫ్టింగ్‌లో మెళకువలు నేర్చుకుంది. తను అడుగుపెట్టిన ప్రతి పోటీలో బహుమతులు గెలుచుకుంది. తనకంటూ ఓ స్థానాన్ని పదిలపర్చుకుని పలువురితో ప్రశంసలు అందుకుంటోంది. ఆమె ఎవరో కాదు.. సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన బరిటి ఆదిలక్ష్మి.

తన తండ్రి చిన్నతనంలో మృతి చెందడంతో తల్లి కూలిపని చేస్తూ ఆదిలక్ష్మిని చదివిస్తోంది. ఓపక్క చదువుకుంటూ మరోపక్క ఆటలపై ప్రావీణ్యం సాధించేందుకు కృషి చేస్తోంది. ఆదిలక్ష్మి చిన్నప్పటి నుంచి బరువులెత్తడం అలవాటు చేసుకుంది. దీన్ని గుర్తించిన బోరుభద్ర ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పిలక ధనుంజయ్‌కుమార్ తాను నడుపు తున్న వీరాంజనేయ వ్యాయామ మండలిలో ఆదిలక్ష్మికి వెయిట్‌లిఫ్టింగ్‌లో శిక్షణ ఇచ్చారు. అతడు కూడా వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారుడు కావడంతో బరువులెత్తడంలో మెళకువులు నేర్పించారు. ప్రస్తుతం టెక్కలిలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఆదిలక్ష్మి పేదరికాన్ని జయించి పలు జాతీయ, రాష్ట్రస్థాయి, వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి పలు బంగారు పతకాలను కైవసం చేసుకుంది. పేదరికం వెంటాడుతున్నా తన లక్ష్యం వైపు దూసుకుపోతున్న ఆదిలక్ష్మికి ప్రభుత్వం కూడా ప్రోత్సహించి సాయం అందిస్తే మరిన్ని పతకాలు సాధించి జిల్లాకే కాదు రాష్ట్రానికే పేరు ప్రఖ్యాతులు తెచ్చే అవకాశముంది.

శిక్షణ ఇస్తే మరింతగా రాణిస్తా..



ఎనిమిదో తరగతి నుంచి వెయిట్‌లిఫ్టింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నాను. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ జాతీయస్థాయిలో రాణించాను. అందుకు కోచ్ ధనుంజయ్‌కుమార్ ప్రోత్సాహం మరువలేనిది. ప్రభుత్వం ప్రోత్సహించి వెయిట్ లిఫ్టింగ్‌లో శిక్షణ ఇస్తే మరింతగా రాణిస్తా.

బరిటి ఆదిలక్ష్మి, వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారిణి



కోచ్ సమక్షంలో సాధన చేస్తున్న ఆదిలక్ష్మి

సాధించిన పథకాలు..

- 2017 భువనేశ్వర్‌లో జాతీయస్థాయిలో జరిగిన ఖేల్ ఇండియాలో అండర్-17 వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఐదో స్థానం సాధించింది.
- శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి ఖేల్‌ఇండియా అండర్-17లో బంగారు పతకం.
- 2016లో జూనియర్ కళాశాల స్థాయి రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-19లో బంగారు పతకం.
- 2016 డిసెంబర్‌లో విజయనగరం కొండవెలగాడలో జరిగిన సబ్ జూనియర్ స్థాయిలో 63 కిలోల విభాగంలో బంగారు పతకం.
- 2015 నవంబర్‌లో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో వెయిట్ లిఫ్టింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించింది.
- 2014 అక్టోబర్‌లో విజయవాడలో జరిగిన మహిళా వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో సిల్వర్ మెడల్.
- 2014, 2015 సంవత్సరాల్లో ఏలూరు, గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్.
- 2010, 2014, 2015లో పైకా రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్.



పైకా క్రీడల్లో నెంబర్ 1 స్థానంలో నిలిచిన ఆదిలక్ష్మి

- 2013, 2014, 2015 సంవత్సరాల్లో జిల్లాస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ అసోసియషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీల్లో బంగారు పతకం.
- జిల్లాస్థాయి పైకా క్రీడలు, జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్, ఖేల్‌ఇండియా వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో 62 కిలోల విభాగంలో 2014 నుంచి ప్రతి సంవత్సరం బంగారు పతకాలు సాధిస్తూ వస్తోంది.
- గ్రామీణ ప్రాంతంలో పండగలు సందర్భంగా నిర్వహించే వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకాన్ని సొంతం చేసుకుంది.
- పవర్ లిఫ్టింగ్‌లో 2015 నవంబర్‌లో విశాఖపట్నంలో రాష్ట్రస్థాయి పవర్‌లిఫ్టింగ్‌లో బంగారు పతకం.
- 2016లో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి పవర్‌లిఫ్టింగ్‌లో బంగారు పతకం సాధించి తన విజయపరంపరను కొనసాగిస్తోంది.

అదే తీరు..

ఉపాధ్యాయ బదిలీల్లో గందరగోళం

వెంటాడిన సాంకేతిక సమస్యలు

రాత్రి వరకు కొనసాగిన కౌన్సెలింగ్

(శ్రీకాకుళం సిటీ)

ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్‌లో సమస్యల పరంపర కొనసాగుతోంది. ఎప్పటి మాదిరిగానే సోమవారం కూడా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. మొత్తం 500 మందికి కౌన్సెలింగ్ నిర్వహించాల్సి ఉంది. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన ప్రక్రియలో 91 మంది ఒరియా ఎస్జీటీల బదిలీలు మధ్యాహ్నం 2 గంటలకు పూర్తయ్యింది. అనంతరం మిగిలిన ఎస్జీటీల కౌన్సెలింగ్ నిర్వహించారు. సర్వర్ మొరాయించడం, ఆన్‌లైన్ సమస్యలు తలెత్తడంతో అధికారులు, ఉపాధ్యాయులు తలలు పట్టుకున్నారు. మొత్తమ్మీద రాత్రి వరకు కొనసాగింది. జిల్లా విద్యాశాఖాధికారి డా. ఆబోతుల ప్రభాకరరావు, పరిశీలకుడు సాయిబాబు, ఉప విద్యాధికారులు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించారు.

సమస్యాత్మకంగా బదిలీ ఉపాధ్యాయుల రిలీవింగ్

బదిలీల ప్రక్రియ తుది ఘట్టానికి చేరుకొంటుండగా కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఇటీవల పదోన్నతులు పొందిన 31 మంది అడ్‌హాక్ హెచ్ఎంలు, ఫిజికల్ డైరెక్టర్లు రిలీవర్లులేక తటస్థంగా ఉండిపోయారు. ఈ పరిస్థితుల్లో డీఈవో వద్ద ఉన్న పూల్ (మిగులు) ఉపాధ్యాయులను రిలీవింగ్ కోసం ఆయా పాఠశాలల్లో నియమించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరాయి. వాస్తవానికి విద్యాశాఖ రూపొందించిన షెడ్యూల్ ప్రకారం సోమవారంతో బదిలీల ప్రక్రియ పూర్తయి మంగళవారం కొత్త స్థానాల్లో చేరాల్సి ఉంది. కాని ఎదురైన సమస్యలతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి ఉంది. మొత్తానికి బదిలీల ప్రక్రియలో తలెత్తుతున్న సమస్యల విషయంలో జిల్లా విద్యాశాఖ కఠినపరిస్థితులు ఎదుర్కొంటోంది.



కౌన్సెలింగ్ కేంద్రంలో నిరీక్షిస్తున్న ఉపాధ్యాయులు

నేడు 501 నుంచి 1300 వరకు కౌన్సెలింగ్

మంగళవారం 501 నుంచి 1300 వరకు ఎస్జీటీలకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించేందుకు జిల్లా విద్యాశాఖ నిర్ణయించింది. ఉదయం ఎనిమిది గంటల నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం కానున్నట్టు డీఈవో ప్రభాకరరావు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీయైన ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, భాషాపండితులు సీఎస్ఈ వెబ్‌సైట్‌లో టీచర్ కార్నర్‌లో బదిలీ ఉత్తర్వులు పొందుపర్చామన్నారు.

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి


మృతి చెందిన జుజారి

హిరమండలం: భగీరథపురం గ్రామం సమీపంలో ఆదివారం రాత్రి ట్రాక్టర్ ఢీకొని ఒకరు మృతి చెందగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఎం ఎల్‌పురం పంచాయతీ గొడియాపాడుకు చెందిన ఊయక జుజారి, ఆయన కుమారుడు సురేష్ అదే గ్రామానికి చెందిన ఆరిక కృష్ణారావు కలిసి హిరమండలంలో సామగ్రి కొనుగోలు చేసి రాత్రి ఎనిమిది గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరుగు పయనమయ్యారు. భగీరథపురం సమీపంలో వ్యవసాయ పనులు ముగించుకొని ఎదురుగా వస్తున్న ట్రాక్టరు ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. బైకుపై ఉన్న జుజారి (60) కాలు నుజ్జునుజ్జయింది. అధిక రక్తస్రావం కావడంతో ఆయన మృతిచెందాడు. అలాగే సురేష్ కాలికి, కృష్ణారావు తలకు బలమైన గాయాలవడంతో స్థానిక పీటంవాచ్‌సీలో ప్రథమ చికిత్స చేసి శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ ఏపీ రెడ్డి చెప్పారు.

మృతదేహం గుర్తింపు


గుర్తు తెలియని మృతదేహం

రాజాం రూరల్: మండలం పొగిరి పంచాయతీ పరిధి లెప్రసీ ఆరోగ్య కేంద్రం సమీపంలో సోమవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్టు సీఐ ఎస్.శంకరరావు తెలిపారు. వీఆర్వో లెంక లక్ష్మన్నాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుని వయసు సుమారు 25 సంవత్సరాలు ఉంటుందన్నారు. జీన్స్ ప్యాంట్, నీలిరంగు జీన్స్ టీ షర్టు వేసుకుని చామన చాయి రంగుతో ఉండి 5.5 అడుగుల ఎత్తు ఉన్నట్టు గుర్తించారు. మృతదేహాన్ని గుర్తిస్తే పోలీసు స్టేషన్‌కు 08941 - 251033 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. అయితే మృతదేహం వెనుక భాగంలో షర్టు చిరిగిపోయి ఉండడంతో ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

ఇళ్ల మధ్య నుంచి రోడ్డు వద్దు

● బైపాస్ సర్వేను అడ్డుకున్న రైతులు ● ప్రమాదాలు జరుగుతాయని ఆందోళన


రావివలస వద్ద బైపాస్ సర్వే పనులను అడ్డుకుంటున్న రైతులు

రణస్థలం : జనవాసాల మధ్య నుంచి బైపాస్ రోడ్డు ఎలా వేస్తారని రావివల గ్రామానికి చెందిన పలువురు రైతులు రెవెన్యూ అధికారులను నిలదీశారు. రావివలస గ్రామానికి సమీపాన బైపాస్ రోడ్డుకు సంబంధించిన స్థలాన్ని సర్వే చేసేందుకు సోమవారం విచ్చేసిన రెవెన్యూ సిబ్బందిని రావివలస, బావరాజపాలెం, రణస్థలం గ్రామాలకు చెందిన రైతులు వి.ఆదినారాయణ, ఎన్.అసిరితల్లి, టి.బోడమ్మ, టి.రాముడు, టి.శ్రీను మరికొంత మంది రైతులు అడ్డుకున్నారు. రావివలస, బావరాజపాలెం గ్రామాల మధ్య నుంచి 200 అడుగుల రోడ్డు ఎలా వేస్తారని, బైపాస్ రోడ్డు ఏర్పాటుకు తాము అడ్డుకాదని, జనవాసాలకు, గ్రామాలకు కొంత దూరంలో బైపాస్ రోడ్డు వేయాలని టీడీపీ యూత్ అధ్యక్షుడు లంక ప్రభ రణస్థలం తహసీల్దార్ కె.శ్రీరాములును కోరారు. గ్రామాల మధ్యలో బైపాస్ రోడ్డు వేస్తే రైతులు పశుపక్షాదులతో బతకలేమని తమ ఇబ్బందులపై ఏకరువుపెట్టారు. ఇప్పటికే రావివలస గ్రామానికి చెందిన రైతులు రోడ్డు ప్రమాదల్లో మృత్యువాతపడ్డారని విన్నవించుకున్నారు. రైతులను అమాయకులను చేసి ఇష్టారాజ్యంగా రోడ్డు వేస్తే సహించమని స్పష్టం చేశారు. తహసీల్దారు రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా రైతులు ససేమిరా అనడంతో అధికారులు వెనుదిరిగారు.

ఫ్లైవోవర్ ఏర్పాటు చేయండి



గ్రామాల మధ్య నుంచి బైపాస్‌లు వేయడం మంచిది కాదు. ఊరు మధ్య నుంచి బైపాస్‌లు వేస్తే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. రణస్థలం జంక్షన్‌లో ఫ్లైవోవర్ వేసే ఆలోచన చేస్తే బాగుంటుంది. దీని వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు. గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది ఉండదు.

- కరమజ్జి మల్లేశ్వరరావు, నగరప్పాలేం

గ్రామాలకు దూరం నుంచి బైపాస్ వేయండి



బైపాస్ రోడ్డుకు వ్యతిరేకం కాదు. గ్రామాలకు దూరంలో బైపాస్ రోడ్డు వేస్తే మంచిది. జనవాసాల మధ్య నుంచి బైపాస్ ఎలా వేస్తారు. రావివలస ఊరు మధ్య నుంచి వెళ్లడం వల్ల కొన్ని ఇళ్లు పోతాయి. ఫ్లైవోవర్ వేస్తే రోడ్డు ప్రమాదాలు కొంత వరకు నివారించవచ్చు. ప్రభుత్వం ఆలోచన చేస్తే మంచిది.

- రెడ్డి విశేశ్వరరావు, పతివాడపాలెం

నిబంధనల చట్రంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు

వైద్య సహాయం కోసం నిరీక్షణ


శాంతిని పరీక్ష చేస్తున్న వైద్యుడు హేమసుందర్

పలాస: మడ్డు శాంతి... ఈమెది మందస మండలం లోహరిబంద గ్రామం. సోంపేట మండలం బెంకిలికి చెందిన మోహన్‌తో పదేళ్ల క్రితం వివాహమయ్యింది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. కూలీ పనులు చేసుకుంటున్న జీవిస్తున్న ఈ దంపతులకు ఫిబ్రవరిలో తెలిసిన ఓ వార్త ఆ కుటుంబాన్ని పాతాలంలోకి తొక్కేసినట్లయింది. 28 సంవత్సరాల వయసు కలిగిన మడ్డు శాంతి కిడ్నీ వ్యాధికి గురైందని తెలియడంతో ఇంటిల్లిపాది శోకసంద్రంలో మునిగిపోయారు. ఇప్పటి వరకూ 20సార్లు రిమ్స్, విశాఖపట్నం కెజిహెచ్, కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూవచ్చారు. సోమవారం శాంతికి ఊపిరి కూడా సక్రమంగా ఆడకపోవడంతో 108 వాహనంలో పలాస ప్రభుత్వాసుపత్రికి డయాలసిస్ కోసం తీసుకువచ్చారు. ఆమె పేరు ఇక్కడ నిర్వహిస్తున్న నెఫ్రోప్లస్ డయాలసిస్ కేంద్రంలో నమోదు కాకపోవడంతో డయాలసిస్ చేయడానికి నిరాకరించారు. దీంతో ఆమె తీవ్ర ఆందోళనకు గురైంది. వైద్యుడు హేమసుందర్ ఆమె పరిస్థితిని చూసి చలించిపోయారు. నిబంధనల మేరకు విజయా డయాలసిస్ కేంద్రంలో పరీక్షలు నిర్వహించిన అనంతరం నెఫ్రోప్లస్‌లో ఆధార్ నెంబరుతో సహా నమోదు చేస్తే ఇక్కడ డయాలసిస్ చేయడానికి అవకాశం ఉంటుందని నిర్వాహకులు చెప్పడంతో ప్రస్తుతానికి శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించి అత్యవసర డయాలసిస్ చేయాలని వైద్యులు సూచించారు. ఈలోగా నెఫ్రోప్లస్‌లో పేరు నమోదు చేయించుకొని ఇక్కడే డయాలసిస్ చేయడం జరుగుతుందని వారికి చెప్పారు. ఒక పక్క ప్రభుత్వం కిడ్నీరోగులకు వరాలు పూర్తి స్థాయిలో ప్రకటిస్తున్నే సరైన సౌకర్యాలు కల్పించడంలో మాత్రం విఫలమైందని చెప్పడానికి మడ్డు శాంతి వ్యవహారమే ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. శ్రీకాకుళం వెళ్లడానికి కూడా ఇబ్బందులు పడుతున్న వైనంపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

బాలుడికి విద్యుత్ షాక్

తండ్రి చొరవతో తప్పిన ప్రమాదం


విద్యుత్ షాక్ నుంచి కోలుకున్న రాహుల్

శ్రీముఖలింగం (జలుమూరు): శ్రీముఖలింగంలో జరుగుతున్న అష్టతీర్థ రాజమహాయోగం మొదటిరోజు ఉత్సవాల్లో అపశ్రుతి చోటు చేసుకుంది. అల్లాడ నుంచి ఉత్సవాలకు వచ్చిన రత్నాల రాహుల్ (6) అన్నుపురం వద్ద సోమవారం విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. తండ్రి గణపతి చాకచక్యంతో వ్యవహరించి రాహుల్‌కు అంటుకున్న విద్యుత్ తీగను కర్రతో తొలగించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రత్నాల గణపతి, భార్య స్రవంతి కుమారుడు రాహుల్‌ను తీసుకొని శ్రీముఖలింగం ఉత్సవాలకు వచ్చి అన్నుపురం బంధువుల ఇంటికి వెళ్లారు. అక్కడ వారు స్నానాలు చేసి స్రవంతి బట్టలు ఆరబెట్టడానికి ఇంటి స్లాబుపైకి వెళ్లింది. తల్లి వెనుక కుమారుడు రాహుల్ కూడా స్లాబుపైకి వెళ్లాడు. అయితే బట్టలు ఆరబెడుతున్న స్రవంతి కుమారుని చూడలేదు. ఇంతలో స్లాబుపై గల సర్వీసు వైరు తగిలి రాహుల్ విద్యుత్ షాక్‌కు గురై ఉండిపోయాడు. దీన్ని గమనించిన తల్లి స్రవంతి కేకలు పెట్టడంతో తండ్రి గణపతి చాకచక్యంగా వ్యవహరించి దగ్గరలో గల కర్రతో రాహుల్‌కు అంటుకున్న సర్వీసు వైరును తొలగించాడు. అనంతరం సపర్యలు చేపట్టడంతో రాహుల్ కోలుకున్నాడు. శ్రీముఖలింగేశ్వరుని దయవలన పెద్దప్రమాదం తప్పిందని తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

పిడుగుపడి రైతు మృతి

శివరాంపురం (నందిగాం) : నందిగాం మండలం శివరాంపురం గ్రామానికి చెందిన రైతు లండ ముఖలింగం (58) సోమవారం సాయంత్రం టెక్కలి మండలం బూరగాం పరిధిలో ఉన్న తన పొలానికి దమ్ము నిమిత్తం నీరుపెట్టారు. అయితే ఎంతమేరకు చేరిందో చూసేందుకు వెళ్లి అకస్మాత్తుగా పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న భార్య యర్రమ్మ, మానసిక వికలాంగురాలైన కుమార్తె వీరమ్మ రోదనలు మిన్నంటాయి. మృతుని కుమారుడు గోవిందరావు గొర్లెల కాపరి. స్థానిక ఎంపీటీసీ సభ్యులు ఎస్.జానకిరాం నందిగాం పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ వి.సత్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. అయితే సంఘటన ప్రాంతం టెక్కలి మండల పరిధిలోనిది కావడంతో టెక్కలి ఎస్ఐ జి.రాజేష్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం టెక్కలి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

బ్రహ్మాం ఏమయ్యాడు?

సమీప బంధువుపై కుటుంబ సభ్యుల అనుమానం

ఎట్టకేలకు కేసు నమోదు

పొందూరు: లోలుగు గ్రామానికి చెందిన లోలుగు బ్రహ్మాం వారం రోజులుగా కనిపించడం లేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అస్తిపరమైన విష యంలో బ్రహ్మాన్ని ఎవరైనా ఏమైనా చేసి ఉండవచ్చని గ్రామస్థుల నుంచి అనుమానం వ్యక్తమవుతోంది. వాస్తవానికి బ్రహ్మాం చాలా అమాయకుడు. అతని భార్యకు సమీప బంధువైన ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం ఉండేదని, అది ఇటీవల బెడిసికొట్టడంతో ఆ ప్రభావం బ్రహ్మాంపై పడి ఉంటుందని గ్రామస్థుల నుంచి వినిపిస్తోంది. అయితే భార్య ఈశ్వరమ్మతో పాటు కుటుంబ సభ్యులు తమ సమీప బంధువును అనుమానిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు పట్టించుకోలేదని బాధితులు వాపోతున్నారు. జరిగిన పరిణామాలతో గ్రామస్థుల అనుమానాలకు మరింత బలం చేకూరుతోంది. ఈ విషయమై రాజకీయ నాయకులు పోలీసులపై ఒత్తిడి తేవడంతో ఎట్టకేలకు ఎస్ఐ ఎస్. బాలరాజు కేసు నమోదు చేసి బ్రహ్మాం ఆచూకి తెలుసుకుంటామని చెప్పారు.

తట్టు నివారణ టీకాలు వేయండి


మాట్లాడుతున్న సంపతిరావు

వజ్రపుకొత్తూరు: తట్టు నివారణ టీకాలను చిన్నారులకు పూర్తిస్థాయిలో వేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారి సంపతిరావు తెలిపారు. సోమవారం వజ్రపుకొత్తూరు పీహెచ్‌సీ ఆవరణలో ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఈనెల ఒకటో తేదీ నుంచి సెప్టెంబర్ ఎనిమిదో తేదీ వరకు ఈ టీకాలను వేయనున్నామని చెప్పారు. తొలుత విద్యార్థులకు టీకాలు వేయనున్నామని, అందుకుతగిన ఏర్పాట్లు చేశామని చెప్పారు.

నిలిచిన విశ్రాంతి భవన నిర్మాణం


బుడంబోరామకృష్ణాపురం వద్ద అర్థాంతరంగా నిలిచిన భవనం

బుడంబో (హరిపురం): మందస మండలంలోని సాబకోట రోడ్డులో బుడంబో రామకృష్ణాపురం వద్ద రూ.రెండులక్షలతో నిర్మిస్తున్న విశ్రాంతి భవనం అర్థాంతరంగా నిలిచిపోయింది.దీంతో భవనం ప్లేట్లు, ఇటుకలు రాలిపడుతున్నాయి. నిర్మాణం ప్రారంభించి మూడేళ్లు దాటినా నేటికీ పూర్తి కాకపోవడంతో ఆయా ప్రయాణికులు, వాహనచోదకులు అవస్థలకు గురవుతున్నారు. దీంతోపాటు మండలంలో మరో ఆరు భవనాల నిర్మాణంలో ఇదే దుస్థితి నెలకొంది. మందసలో కనీసం విశ్రాంతి భవనంలేక ప్రయాణికులు దుకాణాల వద్ద ఉండాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మందసలో విశ్రాంతి భవనం మంజూరుచేయడంతోతోపాటు అర్థాంతరంగా నిలిచిన విశ్రాంతి భవన నిర్మాణం పూర్తిచేయాలని పలువురు కోరుతున్నారు.

మొక్కలు పెంచడం అందరి బాధ్యత


మొక్క నాటుతున్న సర్పంచ్ గోపి

పెదబాడం(వజ్రపుకొత్తూరు): మొక్కలు పెంచడం అందరి బాధ్యతని, పర్యావరణాన్ని పరిరక్షించాలని సర్పంచ్ సంఘ మండలాధ్యక్షుడు కొర్రాయి గిరి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొర్రాయి గోపి పిలుపునిచ్చారు. మండలంలోని పెద బాడం పంచాయతీ పరిధిలో 400 మొక్కలను సోమవారం నాటారు. వీటికి సంరక్షకులుగా జోగారావు, జోగ అప్పలమ్మ, గుర్రాల విజయలక్ష్మిని గ్రామస్థులు నియమించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పురుషోత్తం, జన్మభూమి కమిటీ సభ్యులు పీత శంకరరావు, వంకల తాతారావు, పీత పార్వతీశం, వెలుగు సీసీ ఉష, సీఎఫ్ సుజాత పాల్గొన్నారు.

అనుకూల సమయంలో బస్సు నడపండి

ఆర్టీసీ డీఎంకు వజ్రపుకొత్తూరు యువకులు వినతి

వజ్రపుకొత్తూరు: విద్యార్థులకు అనుకూలమైన సమయాల్లో ఆర్టీసీ బస్సు నడపాలని వజ్రపుకొత్తూరుకు చెందిన యువకులు పుక్కల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో పలాస డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు.వజ్రపుకొత్తూరు రూట్‌లో తిరిగే బస్సులకు ఆదాయం రాకపోవడంతో నడపలేకపోతున్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. తప్పనిసరిగా ప్రయాణికులు బస్సుల్లోనే ప్రయాణించే విధంగా ఆర్టీసీ రాయితీ కార్డులు కొనుగోలు చేయాలని కోరారు.దీంతో వజ్రపుకొత్తూరులో విద్యార్థులు సమావేశమై ఆర్టీసీ రాయితీ కార్డులపై చర్చించారు. అధికారులు నిర్ధేశించే లక్ష్యం ప్రకారం కొనుగోలు చేసేందుకు విద్యార్థులతో పాటు స్థానికులు ముందుకొచ్చారు. ఇదిలా ఉండగా ఆటో చార్జీలు ఒక్కసారిగా 50 శాతం పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వజ్రపుకొత్తూరు, అక్కుపల్లి రూట్లలో ఆర్టీసీ బస్సులు అదనంగా నడపాలని పలువురు కోరుతున్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు

రాంపురం(హరిపురం):వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ జుత్తు విజయలక్ష్మి తెలిపారు. మందస మండలంలోని రాంపురం పంచాయితీ పరిధిలో బిడిమి, గంగువాడ గ్రామాల్లో సోమవారం పారిశుధ్య పనులు ప్రారంభించారు. బావులు, బోర్లు వద్ద బ్లీచింగ్ చల్లుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహనరావు, ఏఎన్ఎం ఇందిర, పంచాయితీ సభ్యులు పాల్గొన్నారు.

సమాచారం

నేడు తట్టు టీకాలు

వజ్రపుకొత్తూరు:స్థానిక ఉన్నతపాఠశాలఆవరణలో తట్టు నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ఎంపీపీ గొరకల వసంతరావు మంగళవారం ప్రారంభిస్తారని పీహెచ్‌సీ వైద్యాధికారి సంపతిరావు తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు జరిగే కార్యక్రమంలో జడ్పీటీసీ ఉప్పరపల్లి నీలవేణి, ఎంపీడీవో తిరుమలరావు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

బినామీ అకౌంట్‌కు ఉపాధి వేతనం

ఎంపీడీవో చంద్రకుమారికి వినతి



మందస మండలపరిషత్ అధికారులకు ఉపాధి వేతనంకోసం నారాయణరావు, వజ్రపుకొత్తూరులో చెత్త విషయంపై వినతిపత్రం సమర్పించిన తీర ప్రాంత సర్పంచ్‌లు

మందస: మందసలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో బ్యాంకు ఖాతాకు జమచేయాల్సిన ఉపాధి పనుల వేతనం రూ.15,441 బినామీ వ్యక్తి ఖాతాకు మళ్లించారని బుడార్సింగి పంచాయతీ పెడంగో గిరిజన గ్రామానికి చెందిన బుయ్య నారాయణరావు ఎంపీడీవో పి.చంద్రకుమారికి వినతిపత్రం అందజేశాడు. తనకు 14 వారాలకు సంబంధించి ఉపాధి కూలీ డబ్బులు రావాల్సి ఉండగా ఇంతవరకూ ఒక్క పైసా కూడా చెల్లించలేదని వాపోయాడు. ఎండల్లో ఉపాధి పనుల్లో పాల్గొన్నానని, తనకు కూలి డబ్బులు దక్కకుండా అధికారులు మోసగించారని ఆవేదన వ్యక్తంచేశాడు. కాగా తనకు నాలుగేళ్ల నుంచి బిల్లు బకాయిలు చెల్లించకుండా గృహ నిర్మాణశాఖాధికారులు తిప్పుతున్నారని కమలాపురం గ్రామానికి చెందిన ఇప్పిలి నర్సమ్మ గ్రీవెన్స్‌లో ఫిర్యాదుచేసింది.తనకు ఇల్లు మంజూరు చేయాలని గోవిందపురానికి చెందిన ఎం.శేషమ్మ వినతిపత్రం అందజేసింది. ఈ కార్య క్రమంలో ఎంపీపీ జయలక్ష్మి, ఈవోఆర్‌డీ డి.రాజేశ్వరరావు, ట్రాన్స్‌కో ఏఈ సూర్యారావు, ఐసీడీఎస్ పీవో రంగలక్ష్మి, సూపరింటెండెంట్ మోహనరావుపట్నాయక్, హెచ్‌వో ఉమాభరణి పాల్గొన్నారు.

చెత్త సమీకరణ కేంద్రం ఏర్పాటుచేయండి

వజ్రపుకొత్తూరు:కంబాలరాయుడుపేట పంచాయతీ పరిధిలో పొడిచెత్త సమీకరణ కేంద్రం ఏర్పాటుచేయాలని సర్పంచ్ కంబాల దానేసు సోమవారం వజ్రపుకొత్తూరులో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. తీరప్రాంత గ్రామంలో చెత్తనివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కేంద్రం ఏర్పాటుచేయడంతో గ్రామాలు పరిశుభ్రంగా ఉండడంతోపాటు ఎరువులుగా వినియోగించవచ్చని తెలిపారు. గ్రీవెన్స్‌కు ఏడు వినతులు వచ్చాయని ఎంపీడీవో తిరుమలరావు చెప్పారు.

నీరుగారుతున్న మరుగుదొడ్ల లక్ష్యం

● బిల్లులందక...నిర్మాణాలు నోచుకోక ● అందోళన చెందుతున్న లబ్ధిదారులు

స్వచ్ఛభారత్ లక్ష్యసాధనలో చిత్తశుద్ధి లేమి.. ఆపైనిర్లక్ష్యం.. దీనికితోడు పెచ్చుమీరిన అవినీతి.. వెరసి ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది. గ్రామాల్లో వ్యక్తిగత నిర్మించిన మరుగుదొడ్లకు నెలలు గడుస్తున్నా.. నేటికీ బిల్లులు అందక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. నిర్మించిన లబ్ధిదారులకు బిల్లుల అందక, కొత్త నిర్మాణాలకు నోచుకోక ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.


పితాతోళిలో పూర్తికాని మరుగుదొడ్డి


భోగాపురంలో అర్థాంతరంగా నిలిచిన మరగుదొడ్డి నిర్మాణం

హరిపురం: పలాస నియోజకవర్గంలో మందస, వజ్రపుకొత్తూరు, పలాస మండలాల్లో 3,786 వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణానికి అధికారులు మంజూరుచేశారు. వెలుగు ఆధ్వర్యంలో ప్రతి మండలంలో పంచాయతీలపరిధిలో లబ్ధిదారులను గుర్తించారు. కాగా మంజూరుచేసిన వాటిలో కేవలం 1,324 మరు గుదొడ్లు మాత్రమే పూర్తిచేశారు. మరో 685 వివిధదశల్లో ఉన్నాయి. నాలుగోవంతు కూడా నిర్మాణంకాకపోవడంతో గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యంఎలా సాధ్యమని సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ పారిశుధ్య పథకం, ఎన్‌ఆర్‌జీఎస్ ఆధ్వర్యంలో ఒక్కో మరుగుదొడ్డికి రూ.12వేలు, 15 వేలు చొప్పున రెండు శ్లాబ్‌ల్లో చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఉపాధిపథకం సిబ్బంది మార్కింగ్ ఇవ్వడంలో జాప్యంచేస్తుండడంతో పథకం ముందుకు సాగడంలేదు. కార్యాలయాలచుట్టూ తిరగలేని లబ్ధిదారులు నిర్మాణాలపై ఆసక్తి చూపడం లేదు. విసిగిన కొందరు అసలు మరుగుదొడ్డ వద్దంటున్నారు.

ఓడిఎఫ్ గ్రామాల్లో...

ప్రతి మండలంలోనూ ప్రభుత్వం ఓడీఎఫ్ పంచాయతీలుగా గుర్తించి నిధులు కేటాయించింది. వీటి పరిధిలో ప్రతి ఇంటికీ పక్కాగా మరుగుదొడ్డి నిర్మించేలా సర్వేచేపట్టి లబ్ధిదారులను గుర్తించారు. కాగా ఆయాగ్రామాల్లో వందల సంఖ్యలో మరుగుదొడ్లు నిర్మించగా.. పదులసంఖ్యలో మాత్రమే బిల్లులు అందించారు. అప్పుచేసి నిర్మాణాలు చేపట్టిన పేదలకు వెలుగు అధికారులు మొండిచేయి చూపి, కట్టని నిర్మాణాలకు బిల్లులు చెల్లించారు. ఉపాధి అధికారులు, వెలుగు అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వం సదాశయంతో చేపట్టిన పథకం పక్కదారి పడుతోంది.

బిల్లులు అందక ఇక్కట్లు



మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న అరకొర నిధులు కూడా సకాలంలో అందక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజూ పదుల సంఖ్యలో లబ్ధిదారులు ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయం చుట్టూ తిరిగినా కనీసం పట్టించుకొనే నాథుడే కరవయ్యాడు. దీంతో నిరుపేదలు ఇక్కట్లు పడుతున్నారు.

-బాడ జగన్నాయకులు, సర్పంచ్, పితాతొళి

ఓడీఎఫ్‌లోనూ...



మండలంలో భోగాపురం గ్రామాన్ని ఓడీఎఫ్ పంచాయతీగా ప్రభుత్వం గుర్తించింది. దీంతో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి శతశాతం మరుగుదొడ్లు నిర్మించాం. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో పనులు చేపట్టాం. ప్రజలతో మాట్లాడి నిర్మాణాలు చేపడితే నేటికీ సగం బిల్లులు కాలేదు.

-బేసి గణపతి, సర్పంచ్, భోగాపురం

నిర్మించకుండా బిల్లులు..



గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించకుండా వెలుగు అధికారుల ఆధ్వర్యంలో రూ.వేలల్లో బిల్లులు పొందారు. నిర్మించిన వారికి బిల్లులు ఇవ్వరు. నిర్మాణాలు చూసైనా.. పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లిస్తారంటే అదీ లేదు. నిర్మాణాలు ప్రారంభించమని చెప్పారు. పూర్తయ్యేసరికి వెలుగు అధికారులు స్త్రీనిధి నిధులు నిలుపుదల చేశారు.

-పందిరి బైరాగి, రంగనాథపురం,లబ్ధిదారుడు

ప్రజలను చైతన్య పరుస్తాం



వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వల్ల కలిగే లాభాలుప్రజలను చైతన్యపరుస్తాం. బిల్లులు ఇవ్వడంలో జాప్యం లేకుండా చూస్తాం. వెలుగు అధికారులు ఏప్రిల్ నుంచి బిల్లులు మంజూరు నిలిపివేయడంతో సమస్య నెలకొంది.దీనిపై సమీక్షించి మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతంగా చేయిస్తాం. లక్ష్యాలను పూర్తి చేయిస్తాం.

-శ్రీనివాసరావు, ఏపీవో, ఎన్‌ఆర్‌ఈజీఎస్, మందస

చంద్రన్న బీమా పంపిణీ

సూదికొండకాలనీ(పలాస):ఇటీవల మృతి చెందిన బోనెల చిన్నమ్మ కుమారుడు అప్పన్నకు మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు సోమవారం చంద్రన్నబీమా నగదు రూ.ఐదు వేలు అందజేశారు. మిగిలిన బీమామొత్తం వారి బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సైన వల్లభరావు, కూర్మారావు, పృథ్వి, జ్యోతి పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి నగదు అందజేస్తున్న పూర్ణచంద్రరావు



కృష్ణమూర్తిని సన్మానిస్తున్న రమణారావు

కృష్ణమూర్తి సేవలు మరువలేం

పురుషోత్తపురం(పలాస):పురుషోత్తపురం ఎస్‌బీఐ హెడ్ ఆర్మ్‌డ్ గార్డుగా పదవీ విరమణ చేసిన బమ్మిడి కృష్ణమూర్తి సేవలు మరువలేనిదని చీఫ్‌మేనేజర్ జీవీరమణారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం పలాసలోని ఎస్‌బీఐ ఆవరణలో కృష్ణమూర్తి, సావిత్రి దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు, బ్యాంక్ సిబ్బందికి సమన్వయకర్తగా ఉండి అందరి మన్ననలు పొందారన్నారు. 15 సంవత్సరాలు రక్షణ రంగంలో పనిచేసి సేవలు అందించిన కృష్ణమూర్తి ఎస్‌బీఐలో 20 సంవత్సరాలపాటు హెడ్‌ఆర్మ్‌డ్ గార్డుగా సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో డీబీజీ మేనేజర్ యు.రాజ్‌కుమార్, అకౌంటెంట్ వి.రమేష్, సీనియర్ అసిస్టెంట్ కె.జోగారావు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రాలతో ప్రయోజనం



చెత్తసంపద కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న జయలక్ష్మి

బేతాళపురం(హరిపురం):ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న చెత్త సంపద కేంద్రాలతో ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎంపీపీ దాసరి జయలక్ష్మీతాతారావు తెలిపారు. మందస మండలంలోని బేతాళపురంలో సోమవారం రూ.లక్షా.50 వేలతో చెత్త సంపద కేంద్రం పనులకు ఎంపీపీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటినుంచి వచ్చే చెత్త వృథాగా పోకుండా తిరిగి సైక్లింగ్ చేసి వివిధ రూపాల్లో సద్వినియోగం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో పడాల చంద్రకుమారి, సర్పంచ్ జుత్తు ఊర్వశి, ఎంపీటీసీ కారి ఈశ్వరరావు, కొరిబెల్లి మోహనరావు, అప్పలస్వామి, బి.లక్ష్మయ్య, తవిటయ్య, జుత్తు పాపారావు, కేశవరావు, తిరుపతి, సాంబమూర్తి పాల్గొన్నారు.

మీజిల్స్, రూబెల్లా టీకాలపై అవగాహన



మీజిల్స్, రూబెలా టీకాలపై అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

పలాస: తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల్లోపు బాలబాలికలు మీజిల్స్, రూబెల్లా టీకా(ఎంఆర్)ను వేసుకోవాలని సోమవారం వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్య క్రమంలో వైద్యులు మనోహర్,హెల్త్ సిబ్బంది గోపాల్, వీర్రాజు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు. కాగా కాశీబుగ్గ జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు మీజిల్స్, రూబెల్లా టీకా వేయనున్నట్లు అధికారులు తెలిపారు.

కుక్క కాటుకు ఇద్దరికి గాయాలు

పలాస: మండలంలోని పెద్దనీలావతి గ్రామానికి చెందిన బచ్చల డిల్లేశ్వరికి పిచ్చికుక్క కాటేయడంతో సోమవారం రాత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అలాగే బెండిగేటుకు చెందిన బాలుడు రంజిత్‌కుమార్‌ను కూడా కుక్కకాటేసింది. రెండురోజుల్లో మొత్తం 15మంది కుక్కకాటుకు గురయ్యారని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

రోడ్డెక్కిన మురుగు..!

కాలువల నిర్మాణానికి నోచుకోక.... మురుగంతా చెరువులోకి చేరుతున్న వైనం



కాశీబుగ్గ పెట్రోల్ బంక్ సమీపంలో నిల్వఉన్న మురుగు

పలాస:పలాస-కాశీబుగ్గ జంటపట్టణాల్లో మురుగు కాలువల నిర్వహణ అధ్వానంగా మారింది. దీంతో చిన్న పాటి వర్షానికే మురుగు నీరు రోడ్డెక్కుతోంది. అంతర్గత కాలువలు నిర్మించినా, బయటకు వెళ్లడానికి సరైన మార్గాలు లేకుండాపోయింది. ప్రస్తుతం జంటపట్టణాల్లో 100 కిలోమీటర్ల మేరకు మురుగు కాలువలు ఉండగా, ఇంకా 50 కిలోమీటర్ల మేరకు ని ర్మించాల్సి ఉంది.

●కాశీబుగ్గ పెట్రోల్‌బంకు నుంచి రైల్వేగేటు వరకు సుమారు రెండు కిలోమీటర్ల పొడవునా మీటరు వెడల్పుతో కాలువ నిర్మించాల్సి ఉంది.గతంలో నిర్మించేందుకు ప్రతిపాదనలు ఉన్నా ఇప్పటివరకు కార్యాచరణకు నోచుకోలేదు. ప్రస్తుతం కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్ నుంచి గేటు వరకు కాలువ పరిస్థితి అధ్వానంగా మారింది.కచ్చాకాలువ ఉండడంతో చిన్న పాటి వర్షానికే మురుగు రోడ్డుపైకి చేరుతోంది. ● కాశీబుగ్గ పెట్రోల్ బంకు నుంచి శ్రీచైతన్య స్కూల్ వరకు కాలువ నిర్మించలేదు.దీంతో మురుగునీరంతా ఇంటి ఆవాసాల వద్దే నిల్వ ఉంటోంది. గతంలో పద్మనాభపురం కాలనీ మీదుగా పాతజాతీయరహదారి మధ్యలో అండర్ డ్రెయిన్ ద్వారా మురుగునీరు వెళ్లేది. ప్రస్తుతం ఆ ప్రాంతమంతా ఆక్రమణకు గురికావడంతో ప్రత్యామ్నాయ మార్గాలు లేక నీరు ఎక్కడిపడితే అక్కడ నిల్వఉంటోంది. దీంతో వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.● తాళభద్రలో డ్రైనేజి సిస్టం పూర్తిగా లేదు. గ్రామంలో కాలువలు ఉన్నా బయటకు వెళ్లడానికి మార్గం లేకపోవడంతో జిరాయితీ భూముల మధ్యే మురుగునీరు చేరుతుండడంతో పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు. రైల్వేగేటు వరకు కాలువ నిర్మిస్తే మురుగునీటి సమస్యలు తీరుతాయని పలువురు చెబుతున్నారు. ● జగన్నాథసాగరంలోకి వంశధార దేశబట్టి ప్రధాన కాలువలో ద్వారా పలాస-కాశీబుగ్గకు చెందిన మురుగునీరంతా పిల్ల కాలువల ద్వారా విడిచిపెడుతున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు ద్వారా మురుగునీటికి బయటకు పంపించాల్సి ఉంది. అయితే దీన్ని నేరుగా చెరువులోకి పంపిస్తుండడంతో నీరంతా కలుషితమవుతోంది. ఆ నీటినే తాగునీటిగా అధికారులు సరఫరా చేస్తుండడంతో ఆందోళన వ్యక్తమవుతోంది.



తాళభద్రలో నిర్మాణానికి నోచుకోని కాలువ



జగన్నాథసాగరంలో దేశబట్టి కాలువ మురుగు



వంశధార కాలువ కలిసే ప్రాంతంలో జంటపట్టణాల్లోని మురుగునీరు

పూజారి కుటుంబానికి చేయూత

గుల్లలపాడు(వజ్రపుకొత్తూరు):గుల్లలపాడు శివాలయం పూజారి కల్యాణం సోమయ్య మృతి చెందడంతో ఆయన కుటుంబానికి కళింగ సంక్షేమ సంఘం తరపున రూ.ఐదువేలు ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు.కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు దువ్వాడ జీవితేశ్వరరావు, హనుమంతు రామ్మోహన్‌దొర, దువ్వాడ హేమబాబుచౌదరి, బగాది హరిర్కష్ణ, దువ్వాడ శంకరరావు, బగాది కామేశ్వరరావు పాల్గొన్నారు.

చంద్రన్నబీమా...

ఒంకులూరు(వజ్రపుకొత్తూరు): కిడ్నీ వ్యాధితో మృతి చెందిన జోగి కామేశ్వరరావు కుటుంబానికి సోమవారం చంద్రన్నబీమా పథకం ద్వారా రూ.ఐదు వేల సహాయాన్ని అందజేశారు. ఆయన గత సంవత్సరం నుంచి కిడ్నీవ్యాధితో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. కార్యక్రమంలో సర్పంచ్ సందుపల్లి రామలక్ష్మి, వైస్‌ఎంపీపీ దాసరి జేజేరావు, టీడీపీ నాయకులు సాతుపల్లి కామేశ్వరరావు, ఎర్రన్న, జగన్నాథం పాల్గొన్నారు.



పూజారి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న కళింగ సంక్షేమసంఘం నాయకులు

కంబాలరాయుడుపేటలో శ్రమదానం

కంబాలరాయుడు పేట(పూండి): వజ్రపుకొత్తూరు మండలంలోని కంబాలరాయుడుపేటలో పాండురంగసోదర సంఘం ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించి సోమవారం చెత్త తొలగించారు. వీధులు, పంచాయతీ భవనం, అంగన్‌వాడీ కేంద్రం వద్ద శుభ్రంచేసి బ్లీచింగ్ చల్లారు. కార్యక్రమంలో పాండురంగ సోదర సంఘం అధ్యక్షుడు కారి వెంకట్రావు, ఉపాధ్యక్షుడు డి.శాంతారావు,కోశాధికారి గురువులు, కార్యదర్శులు రాజు, దుమ్ము రామమూర్తి పాల్గొన్నారు.



చెత్త తొలగిస్తున్న యువకులు

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--ఫిదా

రవిశంకర్--ఏజెంట్ భైరవ

భాస్కరరామ-వాసుకి

శ్రీవెంకటేశ్వర-నిన్నుకోరి

అన్నపూర్ణ-గౌతమ్‌నంద

మందస

మహేంద్ర....గౌతమ్‌నంద

ఓటు హక్కు పాశుపతాస్త్రం

హరిపురం:ఓటు హక్కు పాశుపతాస్త్రవంటిదని తహసీల్దార్ డి.శ్యామసుందరరావు తెలిపారు.సోమవారం మందస మండలంలోని హరిపురంలో ఓటు హక్కు వినియోగంపై మేలుకొలుపు పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన యువత ఓటరుగా నమోదుచేసుకోవాలని కోరారు. గ్రామాల్లో ఓటు లేనివారు బీఎల్‌వోలను సం ప్రదించి ఓటును మోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శాతవాహన విద్యాసంస్థల డైరెక్టర్ బిన్నల శివ, వై.కిశోర్, బి.ప్రకాశరావు, నాగభూషణం, బి.నరసింహమూర్తి, దుదిష్టినాయుడు పాల్గొన్నారు.


చదరంగం పోటీలకు తొమ్మిది మంది ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో చెస్ అసోసియేషన్ కార్యదర్శి, తదితరులు

టెక్కలి: విజయనగరం జిల్లా బొబ్బిలిలో ఈనెల నాలుగు నుంచి ఆరో తేదీ వరకు జరిగే అండర్-15 రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు జిల్లా నుంచి తొమ్మిది మంది ఎంపికయ్యారని జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి సనపల భీమారావు తెలిపారు. సోమవారం టెక్కలి మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల ప్రాంగణంలో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా బాలికల విభాగంలో శ్రీకాకుళానికి చెందిన పి.చరిష్మా యాదవ్ (ప్రథమ), బీసీ బాలికల గురుకులానికి చెందిన యు.ఉదయభాను, సీహెచ్.రజిని, ఎస్.రేవతి ద్వితీయ, తృతీయ, నాలుగో స్థానాలు సాధించారు. బాలుర విభాగంలో శ్రీకాకుళానికి చెందిన బి.భీమతేజ్ ప్రథమ, బి.యశ్వంత్ ద్వితీయ, కోటబొమ్మాళి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎ.కిషోర్ తృతీయ స్థానం, బి.రాజేష్ నాలుగు, శ్రీకాకుళానికి చెందిన బి.శ్రీనుబాబులు ఐదో స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని భీమారావు తెలిపారు. అండర్-9 విభాగంలో బి.వెంకటసాయి చరణ్, సాయిచరణ్ ఆదిత్య, జేవీఆర్ రోహిత్‌లు ఎంపికకావడంతో ప్రిన్సిపాల్ పాపారావు, చెస్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేష్, రైకన్న, మురళి తదితరులు అభినందించారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ



పర్లాకిమిడి: పూల మొక్కల పెంపకం వల్ల అందంతో పాటు పర్యావరణానికి తోడ్పడతాయని ప్రభాల స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అప్పారావు తెలిపారు. పర్లాకిమిడిలోని మహిళా కళాశాలలో సోమవారం మొక్క నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లో ఉన్న పర్లాకిమిడి పట్టణానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అడాప్ట్ గజపతి పేరుతో కార్యక్రమం చేపడుతున్నారని, వారి సాయంతో కళాశాలను దత్తత తీసుకొని పచ్చదనం పెంపొందించనున్నట్లు తెలిపారు.త్వరలో స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపడతామని, ప్రతిఏటా ఐదు పాఠశాలలకు దత్తత తీసుకోనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణకుమారి, హార్టీకల్చర్ అధికారి అనిల్‌కుమార్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

అవిభక్త కవలల ఆపరేషన్‌కు....
సీఎంఆర్‌ఎఫ్ నుంచి రూ.కోటి సాయం



ఆపరేషన్ చేయాల్సిన అవిభక్త కవలలు

పర్లాకిమిడి: ముఖ్యమంత్రి రిలీఫ్‌ఫండ్ నుంచి అవిభక్త కవలల ఆపరేషన్ నిమిత్తం రూ.కోటి మంజూరయ్యాయి. కందమాల్ జిల్లా పరంగమా పోలీసుస్టేషన్ పరిధిలో గల మిల్లుపడ గ్రామంలో గారబాయి ఇంట్లో తలలు కలిసి ఉండే విధంగా కవలలు జన్మించారు. వార్ని వేరు చేయడానికి ఆపరేషన్ నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.కోటి ఆర్థిక సాయం ప్రకటించారు. ఢిల్లీలోని ఎయిమ్స్‌లో వారికి ఆపరేషన్ నిర్వహించనున్నారు. కోటి మంజూరుచేయడంపై బీకేఎంయూ అధ్యక్షుడు జెన్నా సుభాష్ సీఎం నవీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

శివాలయాల్లో భోల్‌భం భక్తుల పూజలు

పర్లాకిమిడి: పర్లాకిమిడిలోని శివాలయాలు శ్రావణ సోమవారం పురస్కరించుకొని భోల్‌భం భక్తులతో కిటకిటలాడాయి. మహేంద్రతనయ నది నుంచి కావిడి తో నీటిని తీసుకొచ్చి, రాయగడ సమితి గొండాహతి జలపాతం వద్ద స్నానాలు ఆచరించి భోల్‌భం భక్తులు శివాలయంలో పూజలుజరిపారు.గుమ్మా సమితిలోనూ భోల్‌భం భక్తులు పూజలు నిర్వహించారు.



స్తంభానికి మరమ్మతుచేస్తున్న అధికారులు

విద్యుత్ స్తంభానికి లారీ ఢీ

పర్లాకిమిడి: పర్లాకిమిడి ఆరోగ్యవీధిలో సోమవారం 12చక్రాల లారీ విద్యుత్ స్తంభానికి ఢీకొనడంతో స్తంభంనేలకొరిగింది. నిత్యం రద్దీగా ఉండే ఇక్కడ లారీ ఢీకొన్న సంఘటనలో ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. కాగావిద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో అధికారులు స్పందించి మరమ్మతు చేపట్టారు.

క్రీడలతో మానసికోల్లాసం

పర్లాకిమిడి: క్రీడలు మానసికోల్లాసం లభిస్తుందని ఎమ్మెల్యే కె.సూర్యారావు తెలిపారు. సోమవారం బెత్తగూడలో నవోదయస్కూల్‌లో రాష్ట్రస్థాయిక్రికెట్ పోటీలు ప్రారంభించారు.14 జిల్లాలకు చెందిన నవోదయ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ బి.రాజేంద్రరావు అధ్యక్షతన జరిగిన పోటీల్లో జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు దేవాశీష్‌పాఢి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ జెరాల్డ్ పాల్గొన్నారు.

ఏమార్చి...

- ఏటీఎం కార్డు అపహరణ
- ఖాతాలో నగదు కాజేత
- మందసలో తస్కరించి.. ఒడిశాలో డ్రా చేసిన వైనం
- మోసపోయిన ఉపాధ్యాయిని

మందస: బ్యాంకు ఏటీఎం కేంద్రానికి నగదు విత్‌డ్రా కోసం వెళ్లిన ఓ ఉపాధ్యాయిని వద్ద ఏటీఎం కార్డును ఓ వ్యక్తి మార్చి నగదు డ్రా చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఖాతాలో నిల్వ ఉన్న రూ.లక్షా 35 వేలు ఒడిశాలోని వివిధ ప్రాంతాల్లో గల ఏటీఎంల నుంచి డ్రా చేశాడు. దీంతో బాధితురాలు లబోదిబోమంటోంది. పోలీసులు, బాధితురాలి కథనం మేరకు... మందస శాసనంవీధిలో నివాసముంటున్న సవర కోటేశ్వరి ఎస్పీఎస్ఎం స్కూల్‌లో ఉపాధ్యాయినిగా పనిచేస్తోంది. ఆమె భర్త శ్రీను ఇతర రాష్ట్రంలోని ఓ కంపెనీలో పని చేస్తున్నారు. నగదు అవసరం నిమిత్తం జూలై 13న భర్త శ్రీనుకు సంబంధించిన ఏటీఎం కార్డును కోటేశ్వరి స్థానిక స్టేట్ బ్యాంకు ప్రాంగణంలో ఉన్న ఏటీఎం కేంద్రానికి వెళ్లింది. ఏటీఎం వద్ద తన వెనుక వైపున ఉన్న పరిచయం లేని ఓ వ్యక్తి చేతికి ఏటీఎం కార్డును ఇచ్చి రూ.12 వేలు డ్రా చేయాలని కోరింది. పిన్‌కోడ్ నెంబరు ఆ వ్యక్తికి తెలియజేయడంతో రూ. 12వేలు ఏటీఎం నుంచి తీసి డ్రా చేసి ఆమెకు ఇచ్చాడు. ఆ తర్వాత ఆమెకు శ్రీను పేరుతో ఉన్న ఏటీఎం కార్డు ఇవ్వకుండా భగవాన్‌పండా అన్న పేరుతో ఉన్న ఏటీఎం కార్డును ఇచ్చాడు. దీంతో ఆయన ఇచ్చిన ఏటీఎం కార్డు తనదే అనుకొని బ్యాగ్‌లో భద్రపరచుకుంది.

గత నెల 29న నగదు కోసం మందస ఏస్‌బీఐ ఏటీఎంకు నగదు విత్ డ్రా చేయడానికి వెళ్లడంతో ఆమె వద్దఉన్న కార్డు పనిచేయలేదు. తీరా కార్డు పరిశీలించగా, తన భర్తకు చెందిన ఏటీఎం కార్డు కాదని ఆమె గుర్తించింది. దీంతోస్టేట్‌బ్యాంకుకు వెళ్లి ఆమె ఈ విషయంపై ఫిర్యాదుచేసింది. తన భర్త ఖాతా నుంచి బరంపురం, బల్లుగాం, రాయ్‌పూర్ ప్రాంతాల్లోని ఏటీఎం కేంద్రాల నుంచి నగదు విత్‌డ్రా అయినట్లు ఆమెకు బ్యాంకు ఉద్యోగులు వివరించారు. ఏటీఎం కార్డు, ఖాతాలో ఉన్న నగదు విత్‌డ్రా అంశంపై ఆమె సోమవారం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భూ రికార్డులు మార్చేశారు..

పలాస తహసీల్దార్‌కు తోటూరు రైతుల ఫిర్యాదు



తహసీల్దార్ సమక్షంలో భూ రికార్డులు పరిశీలిస్తున్న తోటూరు గ్రామస్థులు

శాసనం(పలాస): పలాస మండలంలోని తోటూరు రెవెన్యూ పరిధిలో గల 30ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు నలుగురు మార్చేశారని ఆ గ్రామ రైతులు తహసీల్దార్ కళ్యాణచక్రవర్తికి సోమవారం గ్రీవెన్స్‌లో వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో 30 ఎకరాల భమి 40మంది సాగు చేస్తున్నారని, రైతుల సాగులో ఉన్న ఈ భూములకు చెందిన సర్వేనెంబర్లతో నలుగురు రైతులు తమ భూములుగా నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇటీవల రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా ఈ వ్యవహారం బయటకొచ్చిందని చెప్పారు. తమ భూములు సర్వే నెంబర్ల ప్రకారం ఇద్దరికి ఉండడంతో ఖంగుతిన్నామని తెలిపారు. తక్షణమే తమకు న్యాయం చేసి ఎవరు భూములు వారికి కేటాయించాలని తహసీల్దార్‌కు రైతులు సనపల నిర్మల, బాబూరావు, రోణంకి చంద్రయ్య, గుండమ్మ, ఎం.కమలమ్మ కోరారు.

మందుబాబులు వేధిస్తున్నారు

● పాఠశాలలకు వెళ్లలేకపోతున్నాం ● వెంటనే మద్యం దుకాణాలు తొలగించండి
● బొద్దాం, లావేరు బాలికల ఫిర్యాదు ● అర్జీలు స్వీకరించిన జేసీ చక్రధర్‌బాబు


మద్యం దుకాణం మూసేయాలని ఆందోళన చేస్తున్న బొద్దాం విద్యార్థినులు

కలెక్టరేట్: మద్యం మత్తులో కొందరు యువకులు తమను వేధిస్తున్నారని రాజాం మండలం బొద్దాం గ్రామానికి చెందిన టి.లలిత, కె.లక్ష్మి, డి.కల్పన, తదితరులు జేసీ చక్రధర్‌బాబుకు సోమవారం ఫిర్యాదు చేశారు. కోటరిపురం, బొద్దాం గ్రామాల మధ్యలో రహదారి పక్కన మద్యం దుకాణం ఏర్పాటు చేశారని, దీంతో సాయంత్రం రాజాంలోని పాఠశాలల నుంచి ఇంటికి వస్తున్న సమయంలో మందుబాబులు వెనుకపడుతున్నారని బాలికలు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మద్యం దుకాణాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో జేసీకి వినతిపత్రం అందజేశారు. ● లావేరు మండలం అదపాక పాఠశాల సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో తమ చదువుకు ఆటంకం ఏర్పడుతుందని పలువురు విద్యార్థినులు ఫిర్యాదుల విభాగం వద్ద ఆందోళన చేపట్టారు. వెంటనే దుకాణం తొలగించాలని జేసీని కోరారు. ● ఏడు నెలలకు సంబంధించిన ఉపాధి వేతనం ఇంతవరకు అందలేదని నరసన్నపేట మండడం చినకరగాం, పెద్ద కరగాం గ్రామాలకు చెందిన కూలీలు ఫిర్యాదు చేశారు. ● రెవెన్యూ రికార్డులను సరిచేయాలని సారవకోట మండలం చరణదాసుపురం రైతులు వినతిపత్రం అందజేశారు. ● వంశధార నదీ పరివాహక ప్రాంతంలో కూరగాయల పంటలను అధికారులు తొలగిస్తున్నారని నరసన్నపేట మండలం లుకలాం గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. గ్రీవెన్స్‌కు ఫిర్యాదు చేశారు. ●దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని వీరఘట్టం మండలం తలవరానికి చెందిన అలుగోలు హేమంత్‌కుమార్, వితంతు పింఛన్ మంజూరు చేయాలని పాలకొండలోని బెల్లానవీధికి చెందిన కె.లక్ష్మి, గీతకార్మిక పింఛన్ ఇవ్వాలని గారమండలం దీపావళికి పి.హనుమంతరావు, పింఛన్ పునరుద్ధరించాలని సోంపేట మండలం తాళ్లభద్రకు చెందిన బి.పకీర్, పోలాకి మండలం చీడివలసకు చెందిన కె.చంద్రశేఖరరావు, సత్యనారాయణ కోరారు.● ఇళ్లు మంజూరు చేయాలని ఎచ్చెర్ల మండలం పొన్నాడకు చెందిన పిల్లి రమణమ్మ, సోంపేట మండలం తాళ్లభద్ర నుంచి దివ్యాంగుడు గొరకల సాంబమూర్తి, లావేరు మండలం పాతకుంకాంకు చెందిన బి.లత జేసీకి వినతిపత్రం సమర్పించారు. ● మురికి కాలువ, రహదారి నిర్మించాలని శ్రీకాకుళం నగరంలోని దండివీధికి చెందిన కె.ఎం.ఎం.నారాయణ, టి.రమణ, తదితరులు కోరారు. ● తమ గ్రామంలో సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని ఆమదాలవలస మండలం కలివరం గ్రామానికి చెందిన వివేకానంద యువజన సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ● తమ గ్రామంలోని దెయ్యాల చెరువుని బాగు చేయాలని శ్రీకాకుళం రూరల్ మండలం వాకలవలకు చెందిన పేడాడరామారావు కోరాడు. ●తనకు రావాల్సిన రూ.5లక్షల యూత్‌ప్యాకేజీ చెక్కును అధికారులు వేరేవారికి అందించారని హిరమండలంలోని తులగాం గ్రామానికి చెందిన కొమలాపు రేవతి, ఉపాధి వేతనం అందడం లేదని పోలాకి మండలం ధనులక్ష్మీపురానికి చెందిన టి.జయలక్ష్మి గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జేసీ -2 రజనీకాంతరావు, డీఆర్‌వో ఎన్.సత్యనారాయణ, డీఆర్‌డీఏ పీడీ జీసీ కిషోర్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కేవీ ఆదిత్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు 13 వినతులు

కలెక్టరేట్: కలెక్టర్ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 13 ఫిర్యాదులు అంది నట్టు డీఆర్‌డీఏ పీడీ కిశోర్‌కుమార్ తెలిపారు. ●శ్రీముఖలింగేశ్వర అష్టతీర్థ మహాయోగం సందర్భంగా భక్తులు స్నానాలు చేసే తీర్థాల వద్ద ఊబులు ఉన్నాయని, ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని జలమూరు మండలం శ్రీముఖలింగం గ్రామానికి చెందిన నాయుడుగారి రాజశేఖర్ ఫోన్‌లో కోరాడు. ● మరుగుదొడ్డి కోసం దరఖాస్తు అందజేసి ఏడాదవుతున్నా ఇంత వరకు మంజూరు కాలేదని పాలకొండ మండలం గోపాలపురానికి చెందిన ఎ.ప్రసాద్ ఫిర్యాదు చేశాడు. ● తమ గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని మందస మండలం హరిపురం నుంచి జి.మురళీకృష్ణ ఫోన్ చేశాడు. ●రాజీవ్ విద్యామిషన్‌లో ఏఎంవోగా పనిచేసి సస్పెండ్ అయిన జగదీష్‌ను ఆరు నెలలు కాకముందే మళ్లీ విధుల్లోకి తీసుకున్నారని జలుమూరుకు చెందిన టి.రాణి ఫిర్యాదు చేసింది. ● తన భర్త పేరుపై ఉన్న పట్టాదారు పాస్‌పుస్తకాన్ని తన పేరుపై మార్పు చేయాలని గత ఫిబ్రవరిలో ఫిర్యాదు చేసినా ఇంతవరకు పరిష్కారం కాలేదని రణస్థలం మండలం సిల్ల పేట నుంచి ఎ.ఎర్రాయమ్మ ఫోన్‌లో ఫిర్యాదు చేసింది. ● ఏడు నెలల ఉపాధి వేతనం అందలేదని మెళియాపుట్టి మండలం చాపరకు నుంచి జె.సరోజిని, 14 నెలల వేతనం చెల్లించలేదని కొత్తూరు మండలం నివగాంకు చెందిన ఉపాధి కూలీ ఎస్.భారతి విన్నవించారు. ● ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని వంగర మండలం ఎం.ఎస్.ఆర్ పురం నుంచి కె.టి. బాబ్జి, ఇదే గ్రామానికి చెందిన డి.శంకర్‌రావు ఫోన్ చేసి తమ గ్రామంలోని చెరువులో పాలకేంద్రం వ్యర్థాలు చేరడంతో నీరు కలుషితమవుతుందని ఫిర్యాదు చేశారు.

కార్యక్రమంలో ముఖ్య ప్రణాళికాధికారి ఎం.శివరామ్‌నాయక్, వయోజన విద్యా ఉపసంచాలకులు జి.కృష్ణారావు,, వ్యవసాయ శాఖ ఏడీ రామారావు ఐసీడీఎస్ పీడీ కె.లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ గ్రీవెన్స్‌కు 14 వినతులు

శ్రీకాకుళం క్రైం: జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 14 వినతులు వచ్చాయి. వీటిలో 6 సివిల్ తగాదాలు, ఒకటి కుటుంబ సమస్య, ఇతర సమస్యలపై 7 ఫిర్యాదులు ఉన్నాయి. వెంటనే పరిష్కరించాలని ఎస్పీ త్రివిక్రమవర్మ పోలీసులకు సూచించారు. అలాగే అడిషనల్ ఎస్పీ ఎస్.కె.షరీనా బేగం నిర్వహించిన ఫ్యామిలీ కౌన్సెలింగ్‌కు 31 ఫిర్యాదులు వచ్చాయి. 13 కుటుంబాలు రాజీ అయ్యారు. కార్యక్రమంలో డీఎస్పీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌కు అధికారులు హాజరుకావాల్సిందే

● మంత్రి అచ్చెన్నాయుడు

నరసన్నపేట: మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌కు పక్కాగా మండల స్థాయి అధికారులు హాజరుకావాల్సిందేనని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సోమవారం నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌ను ఆకస్మికంగా ఆయన పరిశీలించారు. గైర్హాజరైన అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో విద్యాసాగర్‌కు ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న గ్రీవెన్స్‌ను ఇక నుంచి మండల పరిషత్ కేంద్రాల్లో నిర్వహించాలని జేసీ చక్రధర్‌రావుకు ఫోన్‌లో సూచించారు. ప్రజా సమస్యలపై అధికారులు సక్రమంగా స్పందిస్తే ప్రజాప్రతినిధులకు ఒత్తిడి తగ్గుతుందన్నారు. నరసన్నపేట మండలంలో దీన్‌దయాళ్ విద్యుత్ కనెక్షన్ల మంజూరుపై ఆ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్జీదారుల నుంచి దరఖాస్తులు తీసుకొని రసీదులు ఇవ్వాలన్నారు.


అధికారులతో మాట్లడుతున్న మంత్రి

ఉలిక్కిపడిన అధికారులు

మండల పరిషత్ కార్యాలయానికి మంత్రి హఠాత్తుగా రావడంతో అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. రికార్డుల్లో సంతకాలు పెట్టి వెళ్లిపోయిన అధికారుల వివరాలను ఎంపీడీవోని అడిగి తెలుసుకున్నారు. మంత్రి గ్రీవెన్స్‌కు వచ్చారని తెలుసుకున్న అధికారులు పరుగుపరుగున కార్యాలయానికి చేరుకున్నారు. గ్రీవెన్స్‌లో స్పందించకపోవడంతో అధికారులపై ప్రజలకు నమ్మకంపోయి ప్రజాప్రతినిధుల వద్దకు వస్తున్నారని.. ఇలా అయితే క్షమించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రమణమూర్తి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కరరావు, తహసీల్దార్ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 101 లెక్చరర్ పోస్టుల ఖాళీ

● జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి మల్లేశ్వరరావు

సారవకోట: జిల్లాలోని 43 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 101లెక్చరర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని జిల్లా వృత్తి విద్యా శాఖాధికారి బొడ్డేపల్లి మల్లేశ్వరరావు స్పష్టం చేశారు. సోమవారం స్థానిక జూనియర్ కాలేజీకి వచ్చిన ఆయన విలేఖరులతో మాట్లాడారు. జిల్లాలో 121మంది రెగ్యులర్ లెక్చరర్‌లు, 387మంది కాంట్రాక్టు లెక్చరర్లు పని చేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో జిల్లా రెండో స్థానంలో నిలిచిందన్నారు. ఒకేషనల్‌లో ప్రథమ స్థానం పొందామన్నారు. జూలై 30 వరకు ఇంటర్ ఫస్టియర్‌లో 9,731మంది విద్యార్థులు చేరారని చెప్పారు. ఎల్ఎన్‌పేట, రాజాం, జి.సిగడాం, కొయ్యాం కళాశాలల్లో ప్రిన్సిపాల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అన్ని కాలేజీలకు మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం ఉందని తెలిపారు. అయితే సిబ్బంది కొరత వేధిస్తోందన్నారు.

గిరిజనేతర ఉపాధ్యాయులకు న్యాయం చేయండి

కలెక్టరేట్: ఉపాధ్యాయ బదిలీల కౌన్సెలింగ్‌లో గిరిజనేతర ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని సీతంపేటకు చెందిన ఉపాధ్యాయులు యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ వద్ద ఆందోళన చేపట్టారు. జీవోలు 31, 32 ప్రకారం సీనియార్టీ జాబితా ఆధారంగా బదిలీలు చేయాల్సి ఉందని, కాని గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల గిరిజనేతర ప్రాంతాల ఉపాధ్యాయులు నష్టపోతున్నారని తెలిపారు. బదిలీల్లో ఐటీడీఏ పీవో కలుగుచేసుకొని గిరిజన ప్రాంతాల ఉపాధ్యాయులకు ప్రాధాన్యమిస్తున్నారని ఆరోపించారు. గతంలో గిరిజనాభివృద్ధి సంస్థ చేపట్టిన బదిలీల్లో వారికే తొలి ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. నిబంధన మేరకు ప్రభుత్వ, మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా బదిలీల్లో చోటు కల్పించాలని కోరారు. అనంతరం జేసీకి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు పి.సూరినాయుడు, ఎన్.అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమయపాలన పాటించండి

● నరసన్నపేట ఆసుపత్రిలో సిబ్బందిని పెంచుతాం
● నూతన భవనాలు పూర్తి చేయాలి
● మంత్రి అచ్చెన్నాయుడు

నరసన్నపేట: ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. సోమవారం స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. ఓపీని పరిశీలించారు. రోజుకు 200 మంది రోగులు వస్తున్నట్టు గుర్తించారు. వైద్యులు ఆరుగురే ఉండడంపై విస్మయం వ్యక్తం చేశారు. రోగుల తాకడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఎలా వైద్యసేవలు అందిస్తున్నారని సూపరింటెండెంట్ నిక్కు పద్మావతిని అడిగి తెలుసుకున్నారు. 100 పడకల ఆసుపత్రికి ఉండాల్సిన సిబ్బందిని ఏర్పాటు చేస్తానని, అందుకు వెంటనే ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. అనంతరం వార్డులను పరిశీలించారు. నూతన భవనాలను వెంటనే పూర్తిచేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. పోస్టుమార్టం గది, కొత్త ఆసుపత్రి భవనం చుట్టూ రక్షణ గోడ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని తెలిపారు. రోగులకు ఇబ్బందులు లేకుండా ఫాన్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎంపీపీ శిమ్మ పార్వతి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైరి భాస్కరరావు, ఎంపీటీసీ సభ్యులు జామి వెంకట్రావు, బైరి భాస్కరరావు , ఆసుపత్రి వైద్యులు బొడ్డేపల్లి మీనాక్షి, తదితరులు పాల్గొన్నారు.


ఆసుపత్రిని పరిశీలిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు



బిందు తీర్థంలో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు



బిందు తీర్థంలో స్నానాలు చేస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సతీమణి సుగుణమ్మ

వైభవంగా... అష్టతీర్థ మహాయోగం

● భారీగా తరలివచ్చిన భక్తులు ● మొదటి రోజు బిందు తీర్థంలో స్నానాలు
● పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు దంపతులు ● 100 మంది పోలీసులతో బందోబస్తు



బిందుతీర్థం వద్ద కలశపూజలు నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

శ్రీముఖలింగం (జలుమూరు): మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగంలో సోమవారం అష్టతీర్థ రాజమహాయోగం ఉత్సవాలను వైభవంగా ప్రారంభించారు. 17 ఏళ్ల తర్వాత నిర్వహించిన ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. శ్రావణమాసం శుద్ధ అష్టమి.. స్వాతీ నక్షత్రం సోమవారంతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఎనిమిది రోజుల పాటు జరగనున్నాయి. ఈ మహాయోగాన్ని పురస్కరించుకుని రోజుకొక తీర్థం వద్ద భక్తులు స్నానాలు ఆచరించి.. సమీపంలో దేవతామూర్తులను దర్శించుకుంటారు. తొలిరోజు సోమవారం బిందుతీర్థంలో భక్తులు స్నానాలు ఆచరించి.. పద్మనాభుడ్ని దర్శించుకున్నారు. ముందుగా దేవాదాయశాఖ అధికారులు, అర్చకులు ఉదయం 6 గంటలకు గణపతిపూజ నిర్వహించి పుణ్యాహవచనం, కలశారాధన, మండపారాధన పూజలు చేసి వంశధారనదీజలాలను 8 కలశాలలో నింపి బిందు తీర్థం వద్ద పూజలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి దంపతులు, దేవాదాయశాఖ ఏసి వి.శ్యామలాదేవి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ బైరి బలరాం, తత్ర బలరాం, కరకవలస సర్పంచ్ ప్రతినిధి పొన్నాడ దాలయ్య తదితరులు స్నానాలు ఆచరించి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం బిందు తీర్థంలో భక్తులకు స్నానాలకు అనుమతించారు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన స్నానాలు 9 నుండి 12 గంటలు వరకు భక్తులు రద్దీ కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు భక్తులు స్నానాలు ఆచరించారు. ఇక్కడ స్నానాలు ఆచరించిన భక్తులు కరకవలస వద్ద ఉన్న పద్మనాభస్వామి కొండపైగల కృష్ణార్జునులను దర్శించుకున్నారు. వృద్ధులు కొండపైకి వెళ్లలేక అన్నుపురం ముఖద్వారం వద్దనే మొక్కులు చెల్లించుకొని వెనుతిరిగారు. స్నాన ఘట్టాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. వెలమవీధికి చెందిన కొందరు భక్తుల అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్నానాలకు వచ్చే భక్తులకు కొమనాపల్లి సత్యసాయి భక్తులు, నరసన్నపేట డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు 30 మంది సేవలందించారు.



అన్నుపురం ముఖద్వారం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

8 రోజులూ.. భజన కార్యక్రమాలు

శ్రీముఖలింగంలో 8 రోజులు నిర్వహించే అష్టతీర్థ రాజమహాయోగం పురస్కరించుకొని రాధా గోవిందస్వామి మఠం వద్ద 8 రోజులు పాటు 25 భజన బృందాలుతో భజన చేస్తున్నట్టు ఆలయ ఈవో వి.వి. సూర్యనారాయణ తెలిపారు. కొమనాపల్లి, సైరిగాం, శ్రీముఖలింగం, ఉర్లాం, తిమడాం, అచ్యుతాపురం, నగిరికటకం తదితర గ్రామాలకు చెందిన భజన బృందాలు ఇందులో పాల్గొంటాయని ఆయన అన్నారు.

వివిధ శాఖలు సేవలు

సోమవారం ప్రారంభమైన అష్టతీర్థ ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీటితో పాటు పారిశుధ్య పనులు తత్ర బలరాం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచిత వైద్యశిబిరాన్ని అచ్యుతాపురం వైద్యాధికారి విజయలక్ష్మి ఏర్పాటు చేసి భక్తులకు ఆరోగ్య సేవలందించారు. ఆర్టీసీ అధికారులు శ్రీకాకుళం నుండి శ్రీముఖలింగానికి అదనపు బస్సులు నడిపారు.

తహసీల్దార్ ఆగ్రహం...

అష్టతీర్థ రాజమహాయోగం సందర్భంగా తహసీల్దార్ కె.ప్రవల్లిక స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాట్లను పరిశీలించారు. బిందు తీర్థం వద్ద మహిళలు బట్టలు మార్చుకొనే గుడారాలు ఏర్పాటు, తాత్కాలిక మరుగుదొడ్లు, నీటివసతి కల్పించక పోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. వాటిని సత్వరమే సరిచేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. అలాగే మంగళవారం పద్మనాభ కొండవద్ద గల గయా తీర్థంలో చేసిన ఏర్పాట్లపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

100 మంది పోలీసులతో బందోబస్తు

ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శ్రీకాకుళం డీఎస్పీ భార్గవరావు నాయుడు ఆధ్వర్యంలో నరసన్నపేట సీఐ పైడిపునాయుడు నేతృత్వంలో 100 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. ఎస్పీ ఆదేశాలు మేరకు భక్తులు తాకిడికి తగ్గట్టుగా బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్టు డీఎస్పీ తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తహసీల్దార్ ప్రవల్లిక, ఈవోపీఆర్డీ అప్పలనాయుడు, ఆలయ ఈవో వి.వి.సూర్యనారాయణ, నరసన్నపేట, సోంపేట ఆలయ ఈవోలు బి.వి.రమణ, బెండి రామారావు పరిస్థితులను సమీక్షించారు.



పరిస్థితులను పర్యవేక్షిస్తున్న డీఎస్పీ భార్గవరావునాయుడు, తహసీల్దారు ప్రవల్లికప్రియ

నేడు గయా తీర్థంలో స్నానాలు

శ్రీముఖలింగంలో నిర్వహించే అష్టతీర్థ రాజమహాయోగం 2వ రోజు.. నవమి మంగళవారం అన్నుపురం సమీపంలో గల గయా తీర్థంలో భక్తులు స్నానాలు ఆచరించి పద్మనాభకొండ దిగువన గల శ్రీమహావిష్ణు పాదాలను దర్శించుకుంటారు. వీటికి తగ్గట్టుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే అన్నిశాఖల సమన్వయంతో చేపట్టాల్సిన ఏర్పాట్లు అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో గయా తీర్థం వద్ద సోమవారం వరకు తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించలేదు. తహసీల్దార్ ప్రవల్లిక చొరవ తీసుకొన్ని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తులు అసౌకర్యానికి లోనుకాకుండా తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

నూజివీడులోనే.. ట్రిపుల్ ఐటీ క్లాసులు

● జిల్లాలో మౌలిక సౌకర్యాలు లేకే..
● నేటి నుంచి తరగతులు ప్రారంభం



నూజివీడులో ఓరియంటేషన్ తరగతులను పరిశీలిస్తున్న డైరెక్టర్ ప్రొఫెసర్ అప్పలనాయుడు తదితరులు

ఎస్ఎంపురం(ఎచ్చెర్ల): జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో సరైన సౌకర్యాలు లేకపోవడంతో నూజివీడు క్యాంపస్‌లో ట్రిపుల్ ఐటీ తరగతులు నిర్వహించనున్నారు. నేటి నుంచి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభంకానున్నాయి. ఎచ్చెర్ల మండలం ఎస్ఎంపురం కొండపై కేటాయించిన 21వ శతాబ్ధపు గురుకుల భవన సముదాయంలో సౌకర్యాలు పూర్తికాకపోవడంతో నూజివీడులో తాత్కాలికంగా తరగతులు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ ఏడాది ప్రథమ సంవత్సరం తరగతులు శ్రీకాకుళం క్యాంపస్‌లో నిర్వహించాలని సంబంధిత అధికారులు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. ప్రధానంగా ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి రాకపోవడంతో శ్రీకాకుళం క్యాంపస్‌లో తరగతులు నిర్వహణకు ప్రధాన అడ్డంకిగా ఏర్పడింది. ట్రిపుల్ ఐటీ తరగతులకు డిజిటల్ క్లాస్ రూమ్స్ అత్యంత అవసరం. ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి వచ్చేందుకు మరికొద్ది రోజులు పట్టే అవకాశముంది. రెండుమూడు నెలల్లో ఏర్పాట్లు పూర్తి చేసి క్లాసులు ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. దసరా తర్వాత శ్రీకాకుళం క్యాంపస్‌లో తరగతులు నిర్వహించనున్నట్టు తెలుస్తోంది. అప్పటి వరకు నూజివీడు క్యాంపస్‌లోనే తరగతులు నిర్వహిస్తారు.

ముగిసిన ఓరియంటేషన్ క్లాసులు

శ్రీకాకుళం క్యాంపస్‌కు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు న్యూజివీడు క్యాంపస్‌లో ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు ఓరియంటేషన్ తరగతులు నిర్వహించారు. కంప్యూటర్‌పై అవగాహన, మెయిల్ క్రియేట్ చేయడం, వీడియో కాలింగ్, డేటా పరిశీలన, తెలియని విషయాలు గూగుల్‌లో తెలుసుకోవడం తదితర విషయాలను విద్యార్థుకు వివరించారు. వీసీ ప్రొఫెసర్ వి.రామచంద్రరాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ పి.అప్పలనాయుడు పర్యవేక్షణలో ఓరియంటేషన్ తరగతులు విజయవంతంగా ముగిసాయి.

భర్తీకాని సూపర్‌న్యూమరీ ఖాళీలు

ఇక్కడ క్యాంపస్‌కు సంబంధించి ట్రిపుల్ ఐటీలో 989 సీట్లను ఇప్పటి వరకు భర్తీ చేశారు. స్పోర్ట్స్ కోటాకు సంబంధించి విద్యార్థుల క్రీడా సర్టిఫికేట్లను పరిశీలించేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు పంపించారు. స్పోర్ట్స్ కోటాలో ఐదారు సీట్లు భర్తీ అయ్యే అవకాశముంది. ఏయూ రీజియన్ పరిధిలో 43 మండలాల నుంచి ఒక్కరికి కూడా ట్రిపుల్ ఐటీ సీట్లను కేటాయించలేదు. ఈ మండలాల నుంచి సీట్లు కేటాయించనున్నారు.

రెండు వ్యాధులు... ఒకటే టీకా



ఎంఆర్ వ్యాక్సిన్

● 6.55 లక్షల మంది పిల్లలకు ప్రయోజనం
● మిజిల్స్, రుబెల్లా వ్యాధి నివారణే ధ్యేయం
● నేటి నుంచి ఎంఆర్ వ్యాక్సిన్స్

ఎంఆర్ వ్యాక్సిన్ సిద్ధం..

తట్టు, రూబెల్లా వ్యాధులకు ఒకే టీకా వేయడం మంచి కార్యక్రమం. ఈ టీకా వేయించుకోవాలని ఇప్పటికే గ్రామాల్లో ప్రచారం చేశాం. ఈ టీకా వల్ల శాశ్వతింగా వ్యాధి సోకకుండా నివారించవచ్చు. 9 నెలలు నుంచి 15 సంవత్సరాల పిల్లలకు తప్పని సరిగా ఈ వ్యాక్సిన్‌ను తల్లిదండ్రులు విధిగా వేయించాలి. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలి.

- కృష్ణచైతన్య, పాతర్లపల్లి వైద్యాధికారి



తట్టుబారిన పడిన దృశ్యం

(రణస్థలం/సోంపేట)

శరీరంపై నీటి బిందువులతో కూడిన బొడుపులు, అవి పగిలి పెద్దపెద్ద గాయాలుగా మారుతుంటాయి. ఈ లక్షణాలను గ్రామీణ ప్రాంతాల్లో అమ్మవారని, మరి కొంత మంది తట్టుకు సంబంధించినవని అంటారు. ఈ వ్యాధి 9 నెలల పిల్లల నుంచి పెద్దవారి వరకు సోకుతుంది. ఎక్కువగా 15 ఏళ్ల పిల్లలో ఈ లక్షణాలు కనిపిస్తాయి. ఇది శక్తివంతమైన అంటువ్యాధి. వైరస్ వల్ల ఈ వ్యాధి సోకుతుంది. జిల్లాలో ఏటా వేలాది మంది చిన్నారులు, పెద్దలు ఈ వ్యాధి బారిన పడుతున్నారు. చిన్నారులు పట్ల ప్రాణాంతకరంగా మారిన అమ్మవారు (తట్టు), రూబెల్లా వ్యాధుల నివారణకు ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి సెప్టెంబర్ 8వతేదీ వరకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలు 6,55,360 మంది ఉన్నారు. వీరికి ఈ టీకా ద్వారా ప్రయోజనం కలుగుతుంది. స్థానిక సంస్థలు, విద్యాశాఖ, ఐసీడీఎస్ విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, వైద్య సిబ్బంది దృష్టి సారించి ఎంఆర్ టీకా వేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. 9 నెలల నుంచి 12 నెలల వయస్సు పిల్లలకు ఒక డోస్, 16 నుంచి 24 నెలల మధ్య పిల్లలకు రెండో డోస్‌ను వేయనున్నారు.

రూబెల్లా లక్షణాలు : ఈ వ్యాధి 15 ఏళ్లలోపు పిల్లలకు ఎక్కువగా సోకుతుంది. వైరస్ ద్వారా సంక్రమించే ఈ వ్యాధి కూడా పూర్తిగా అంటురోగం. శరీరంపై ఎర్ర దద్దురులు, జ్వరం, తీవ్రతల నొప్పి, ఎర్రగా కళ్లుమారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఎక్కువగా జలుబు చేసి ముక్కు నుంచి నీరు కారుతుంది.

తట్టు లక్షణాలు : ఈ వ్యాధి ప్రాణాంతకరమైన వ్యాధి. తల్లి గర్భం నుంచి బయటపడే చిన్నారులు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉందని వైద్యులు అంటున్నారు. ఈ వ్యాధి ద్వారా చనిపోతున్న పిల్లల్లో ప్రతి ముగ్గురిలో ఒకరు భారదేశంలో ఉన్నట్టు వైద్యఆరోగ్య శాఖ చేసిన సర్వేలో తేలింది. ఇంటి వద్దనున్న చిన్న పిల్లలు, పాఠశాల్లో చదువుకునే విద్యార్థులు అందరికీ ఎంఆర్ టీకాను వేయనున్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో సంపూర్ణ రక్షణ

● వైద్య ఆరోగ్యశాఖ ఉపసంచాలకురాలు సావిత్రి



శ్రీకాకుళం సిటీ : ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ విశాఖపట్నం ప్రాంతీయ ఉపసంచాలకురాలు డాక్టర్ జి.సావిత్రి అన్నారు. స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయ ప్రాంగణంలో ఎంఆర్ వ్యాక్సిన్ వినియోగంపై ర్యాలీని సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేఇన ఆమె జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్యా వ్యాప్తంగా ఆగస్ట్ 1 నుంచి సెప్టెంబర్ 8వ తేదీవరకు చేపడుతున్న ఎంఆర్ వ్యాక్సిన్ క్యాంప్‌లో 9 నెలల నుంచి 15ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. దీని వల్ల ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుందన్నారు. డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఏడురోడ్లకూడలి వరకు కొనసాగింది. అనంతరం మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బగాది జగన్నాధరావు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి దవళ భాస్కరరావు, ఆరోగ్య బాలరక్ష సమన్వయ అధికారి డా. మెండ ప్రవీణ్, కృష్ణమోహన్, వివిధ నర్సింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మ పాలు అమృతం

● తల్లిపాలలో పోషక విలువలు
● కొద్దిపాటి జాగ్రత్తలతో పరిపూర్ణ ఆరోగ్యం
● నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు



(శ్రీకాకుళం సిటీ)

'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే నానుడి పురాతన కాలం నుంచి వస్తున్నప్పటికీ... ఇది ఎప్పటికీ నిత్య నూతనమైనదే. ఎంత ఐశ్వర్యమున్నా మనిషి ఆరోగ్యంగా లేకపోతే అంతా శూన్యమే. అంతటి ప్రాధాన్యమున్న ఆరోగ్యానికి 'అమ్మే' ప్రధాన బిందువు. అమ్మ ఆరోగ్యమే బిడ్డకు శ్రీరామరక్ష. ఈ సృష్టిలో కల్తీకి ఆస్కారం లేనివి తల్లిప్రేమ... తల్లిపాలు. బిడ్డకు జన్మనిచ్చిన అమ్మ ఆ క్షణంలోనే మరో జన్మ ఎత్తినట్టే. తన బిడ్డ ఆరోగ్యం కోసం ఎంతో పరితపిస్తుంది. బిడ్డ పుట్టిన తర్వాత ఆరోగ్యంగా ఉండాలనుకోవడం కంటే.. తన కడుపులో పిండం పడినప్పటి నుంచి తాను ఆరోగ్యంగా ఉం డే విధంగా తగు జాగ్రత్తలు తీసుకుంటే... బిడ్డ ఈ లోకంలోకి వస్తూనే పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని సొంతం చేసుకుంటాడని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో తల్లిపాల విశిష్టత, గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు ఎన్నో ఉంటాయి. ఆ విషయాలపై ఆంధ్రజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం.

- జిల్లాలో ఐసీడీఎస్ ప్రాజెక్టులు:18
- తల్లిపాల వారోత్సవాలు నిర్వహించే అంగన్‌వాడీ కేంద్రాలు: 4192
- నమోదైన గర్భిణుల సంఖ్య: 20,371
- బాలింతలు: 20534
- ఆరు నెలల నుంచి ఏడాది వయస్సు పిల్లలు: 22,195
- శిశు మరణాలు(వెయ్యి జననాలకు) : 10 శాతం
- అయిదేళ్లలోపు శిశుమరణాలు : 25 శాతం

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం..

తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం. ముఖ్యంగా తల్లిపాలలో కొలస్ట్రాం (బిడ్డ జన్మించిన వెంటనే పసుపు పచ్చని రంగులో ఉండేవి) అనే పోషక విలువలతో కూడిన పాలు తాగితే బిడ్డకు ఎంతో శ్రేష్టం. బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు ఆరోగ్యంగా, చురుగ్గా ఉంటాడు. శిశువుకు ఎన్ని రకాల పోషకాహారాలు పెట్టినా తల్లిపాలకు సాటిరావు. తల్లిపాలు తాగడం వల్ల ఐక్యూ (తెలివితేటలు) పెరుగుతుంది. దీని వల్ల తల్లి ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది.

గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

గర్భిణీ అని నిర్ధారణ కాగానే మొదట తమ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పేరు నమోదు చేయించుకోవాలి. అక్కడ అందిస్తున్న పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలి. ఆహారం ఒకేసారి ఎక్కువ మోతాదులో తీసుకోకుండా తక్కువగా ఎక్కువ సార్లు తీసుకోవాలి. అయోడైజ్ ఉప్పును వాడడం మంచిది. రక్తహీనత నివారణకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మందులు కనీసం వంద రోజులు వాడాలి. ధనుర్వాతం నివారణకు రెండు టీటీ ఇంజక్షన్లు, కనీసం ఐదుసార్లు ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలి. వీలైనంత మానసిక ప్రశాంతత, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండాలి. తప్పనిసరిగా ఆసుపత్రిలోనే ప్రసవించాలి.

బాలింతలు పాటించాల్సినవి..

బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపు శిశువుకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలి. పరిశుభ్రతను పాటి స్తూ... ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. క్రమం తప్పకుండా బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్ వంటి రుగ్మతలను నివారించవచ్చు. ఆరు నెలల వరకూ బిడ్డ బరువు ప్రతి నెలా తెలుసుకోవడం మంచిది. బిడ్డకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి. ఐదు రకాల వ్యాధులను నివారించగలిగే పెంటావలెంట్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి.

ఆహార నియమాలు...

రోజూ, పాలు, గుడ్లు తీసుకోవడం వల్ల గర్భిణులు, బాలింతలు ఆరోగ్యం ఉంటారు. పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా తినడం వల్ల పోషకాహార లోపం తలెత్తదు. వేరుశెనగ, బెల్లం ఉండలు తీసుకుంటే మంచిది. ఐరన్ శాతం ఎక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యతనివ్వాలి.

● తల్లిపాల ఆవశ్యతకను తెలియజేస్తాం..

తల్లిపాల ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ తెలియజేస్తాం. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాం. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో వారోత్సవాలు నిర్వహిస్తాం. వీటిలో భాగంగా వెల్ బేబీషో (ఆరోగ్యవంతమైన బిడ్డల పోటీలు), అవగాహన ర్యాలీలు, సదస్సులు, గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు వంటి కార్యక్రమాలు చేస్తాం.

- కె.లీలావతి, పీడీ, సమగ్ర శిశు అభివృద్ధి పథకం

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. ICC Women's Cricket World Cup 2017 won by…
1) England 2) India
3) South Africa 4) Australia

2. 105th Indian Science Congress 2018 to be held in
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. Find the wrong pair?
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. Name the largest economy in the European Union (EU)?
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. The United Nations declared 2017 as…..
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. Nobel Prizes are awarded every year in …..
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. Find the Indirect Tax?
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. At present member nations of NATO?
1) 27 2) 28 3) 29 4) None of these

11. Who is associated with Bachpan Bachao Andolan?
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. Income Tax Day observed every year in India on…..
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. Which country has recently declared total independence from IMF and World Bank (WB)?
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. Who is Takehiko Nakao?
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

18. Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?
1) Veerappa Moily 2) Shashi Tharoor
3) Ashwani Kumar 4) None of these

19. Rahul Chaudhari is associated with which sport?
1) Billiards 2) Hockey
3) Shooting 4) Kabaddi

20. Who among the following person is NOT associated with BRICS countries?
1) Mauricio Macri 2) Vladimir Putin
3) Jacob Zuma 4) Xi Jinping

21. Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?
1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by defeating Stan Wawrinka (Switzerland).
3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
4) All of the above

FOR ALL COMPETITIVE EXAMS



22. Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?
1) Amitabh Bachchan
2) Shah Rukh Khan
3) Priyanka Chopra 4) None of these

23. Match the following?

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. Shikha Sharma is the MD & CEO of……
1) Kotak Mahindra 2) AXIS Bank
3) HDFC Bank 4) ICICI Bank

25. The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...
1) Arvind Subramanian
2) Arvind Panagariya
3) Ajit Kumar Doval
4) Nand Kishore Singh (N. K. Singh)

26. The 18th Anniversary of 'Kargil Vijay Diwas' was observed recently on…..
1) 24 July 2) 25 July 3) 26 July 4) 27 July

27. The Insurance Regulatory and Development Authority of India (IRDAI) is head quartered at..
1) New Delhi 2) Mumbai
3) Chennai 4) Hyderabad

28. Mayawati is resigned from Rajya Sabha recently. She is the national President of …..
1) Bahujan Samaj Party (BSP)
2) Samajwadi Party (SP)
3) Nationalist Congress Party (NCP)
4) All India Trinamool Congress (AITC)

29. The World Economic Outlook (WEO) is a survey conducted and published by…..
1) World Trade Organisation (WTO)
2) World Economic Forum (WEF)
3) International Monetary Fund (IMF)
4) Organisation for Economic Co-operation and Development (OECD)

30. Which of the following is a nodal statutory agency responsible for protecting and promoting public health in India through the regulation and supervision of food safety?
1) FICCI 2) FIPO
3) FSSAI 4) None of these

31. Which of these are payment banks in India?
1) Airtel Payments Bank
2) Paytm Payments Bank
3) India Post Payments Bank
4) All of the above

32. Global Conference on Cyber Space (GCCS) 2017, the world's largest conference on cyber space and related issues, will be held in November 2017 in..
1) New Delhi 2) Mumbai
3) Bengaluru 4) Hyderabad

33. What is the 'Malabar Exercise 2017'?
1) It is the naval exercise amongst USA, UK and India.
2) It is the naval exercise amongst Russia, Japan and India.
3) It is the naval exercise amongst USA, Japan and South Korea.
4) It is the naval exercise amongst USA, India and Japan.

34. Which country faced highest number of terrorist attacks in 2016? (According to the Country Report on Terrorism released by the US State Department)
1) Iraq 2) Afghanistan 3) India 4) Pakistan

35. Tedros Adhanom Ghebreyesus (Ethiopia) is the Director General of………
1) WTO 2) WHO 3) ILO 4) WEF

36. Find the correct statement?
1) The Cabinet Committee on Economic Affairs (CCEA) has approved sale of government's 51.11% stake along with management control in HPCL to ONGC.
2) The Union Ministry of Rural Development launched Aarambh mobile app for performance based maintenance contracting and community contracting for maintenance of rural roads.
3) The Union Ministry of Earth Science has launched Sagar Vani, an integrated information dissemination system that will serve the coastal community, especially the fishermen community with the advisories and alerts towards their livelihood as well as their safety at Sea.
4) All of the above

37. Name the trophies/Cups which are associated with Tennis?
1) Davis Cup 2) Hopman Cup
3) Fed Cup 4) All of the above

38. The current Central Vigilance Commissioner of India?
1) K.K.Venugopal 2) K.V.Chowdary
3) Achal Kumar Jyoti 4) R.K.Mathur

Answers

1) 1	6) 4	11) 4	18) 3	25) 4	32) 1
2) 1	7) 2	12) 2	19)4	26) 3	33) 4
3) 3	8) 4	13) 3	20) 1	27) 4	34) 1
4) 3	9) 1	14) 2	21) 4	28) 1	35) 2
5) 3	10) 3	15) 4	22) 3	29) 3	36) 4
		16) 4	23) 4	30) 3	37) 4
		17) 2	24) 2	31) 4	38) 2

JOBS ఉద్యోగాలు

పవర్ గ్రిడ్

న్యూఢిల్లీలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్-నార్త్ ఈస్టరన్ రీజియన్ పవర్ సిస్టం ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌కోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 382
పోస్టులు - ఖాళీలు: ఫీల్డ్ ఇంజనీర్(ఎలక్ట్రికల్ 80, సివిల్ 42), ఫీల్డ్ సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్ 192, సివిల్ 63), ఫీల్డ్ ఆఫీసర్(ఎన్విరాన్‌మెంట్ & సోషల్ మేనేజ్‌మెంట్)5
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: 55 శాతం మార్కులతో ఇంజనీర్ పోస్టులకు (బిఇ/ బిటెక్)(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్)/ బిఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. సూపర్‌వైజర్ పోస్టులకు సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 29 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంజనీర్ పోస్టులకు అభ్యర్థులను రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు. సూపర్‌వైజర్ పోస్టులకు టెక్నికల్ నాలెడ్జ్ టెస్ట్, ఆప్టిట్యూడ్ టెస్ట్, డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ ద్వారా ఎంపిక ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.powergridindia.com

హెచ్‌సిఎల్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్(హెచ్‌సిఎల్)- ట్రేడ్ అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్‌కు దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 20, ఎలక్ట్రీషియన్ 16, వెల్డర్ 3, మెషినిస్ట్ 1, టర్నర్ 2
అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: రెండేళ్ల ఐటిఐ అభ్యర్థులకు నెలకు రూ.5148 కాగా ఏడాది ఐటిఐ కోర్సు చేసిన అభ్యర్థులకు రూ.4576
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
రాత పరీక్ష: సెప్టెంబరు 10న
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 19
చిరునామా: Ch Mgr.(HR)R&E, Indian Copper Complex, PO- Moubhandar - 832103, East Singhbhum, Jharkhand
వెబ్‌సైట్: www.hindustancopper.com

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్)- **ఆఫీస్ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అడ్మినిస్ట్రేషన్ రంగంలో మూడేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 21 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.21,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటరాక్షన్/ డిస్కషన్ ద్వారా
పరీక్షల వివరాలు: జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ గ్రామర్, ఇంగ్లీష్ రైటింగ్ అంశాలకు సంబంధించి రాత పరీక్ష ఉంటుంది. స్కిల్ టెస్ట్‌లో వర్డ్, ఎక్సెల్& పవర్ పాయింట్ అంశాలమీద కంప్యూటర్ నాలెడ్జ్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ఉంటాయి.
దరఖాస్తు ఫీజు: 300
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Assistant General Manager (HR), Corporate Office , BECIL Bhawan, c - 56/ A-17, Sector - 62, Noida 201307
వెబ్‌సైట్: www.becil.com

స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

గ్రూప్స్ ప్రత్యేకం - జనరల్ స్టడీస్ - ఫిజిక్స్

ఉష్ణం

1. ఆర్‌సిసి రూఫ్‌లో స్టీలు కడ్డీలను వాడడానికి కారణం?
ఎ) కాంక్రీటులోకి స్టీలు వ్యాపనం
బి) స్టీలు, కాంక్రీటు వ్యాకోచ గుణకాలు సమానం
సి) స్టీలు వ్యాకోచ గుణకం, కాంక్రీటు వ్యాకోచ గుణకం కంటే చాలా తక్కువ
డి) స్టీలు, కాంక్రీటు మధ్య ససంజన బలం, అసంజన బలం ఏర్పడేందుకు

2. పరమ శూన్య ఉష్ణోగ్రతలను కొలిచేందుకు ఉపయోగించే ఉష్ణమాపకం?
ఎ) వికిరణ ఉష్ణమాపకం
బి) ఫైరో హీలియో ఉష్ణమాపకం
సి) అయస్కాంత ఉష్ణమాపకం
డి) సీబెక్ ఉష్ణమాపకం

3. ఒక లోహపు పలకలో వృత్తాకార రంధ్రం ఉన్న పలకను వేడిచేస్తే రంధ్రం వ్యాసం?
ఎ) పెరుగుతుంది బి) మారదు
సి) తగ్గుతుంది డి) ఫైవేవీకావు

4. కిందివాటిలో ఉష్ణోగ్రత మారినపుడు స్థితిస్థాపకత స్థిరత్వం కల్గిన పదార్థం?
ఎ) ద్విలోహ పలక బి) ఎలిన్ వార్
సి) ఇన్‌వార్ స్టీల్ డి) ఆల్నికో

5. ఘనపరిమాణ వ్యాకోచ గుణకం?
ఎ) దైర్ఘ్య వ్యాకోచ గుణకం కంటే తక్కువ
బి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి రెట్టింపు
సి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి సమానం
డి) దైర్ఘ్య వ్యాకోచ గుణకానికి మూడు రెట్లు

6. కింది వానిలో సరైన దానిని గుర్తించండి
ఎ) $1^0C < 1^0F$ బి) $1^0C > 1^0F$
సి) $1\,^0C \leq 1\,^0F$ డి) $1^0C \geq 1\,^0F$

7. ఒక కెలోరీ/ గ్రా. సెంటిగ్రేడ్ = -------- జౌల్/ కిగ్రా. కెల్విన్
ఎ) 10^3 బి) 4.186 సి) 4.2×10^3 డి) 4.186×10^2

8. ఒక స్టీలు కడ్డీ ఉష్ణోగ్రత 330K. దాని ఉష్ణోగ్రత సెంటిగ్రేడ్స్‌లో
ఎ) 55 బి) 57 సి) 59 డి) 63

9. బాహ్య పీడనం పెరిగితే
ఎ) నీరు మరిగే ఉష్ణోగ్రత పెరుగుతుంది
బి) మంచు ద్రవీభవన ఉష్ణోగ్రత పెరుగుతుంది
సి) రెండూ పెరుగుతాయి డి) రెండూ తగ్గుతాయి

10. విశిష్టోష్ణం---------- పై ఆధారపడుతుంది
ఎ) పదార్థ ఉనికి బి) పదార్థ తొలి ఉష్ణోగ్రత
సి) పదార్థ తుది ఉష్ణోగ్రత డి) పదార్థ ద్రవ్యరాశి

11. α, β, γ మధ్య సంబంధం?
ఎ) 2:3:1 బి) 1:2:3 సి) 2:1:3 డి) 3:2:1

12. పైరో హీలియో మీటర్‌ను దేనిని కొలవడానికి ఉపయోగిస్తారు?
ఎ) అల్ప ఉష్ణోగ్రత బి) అధిక ఉష్ణోగ్రత
సి) సౌర స్థిరాంకం డి) శోషణ సామర్థ్యం

13. సూర్యుని ఉపరితల ఉష్ణోగ్రతను ఏ సూత్రం నుంచి అంచనా వేయవచ్చు?
ఎ) న్యూటన్ శీతలీకరణ సూత్రం
బి) కిర్కాఫ్ సూత్రం సి) జౌల్ సూత్రం
డి) స్టీఫెన్ సూత్రం

14. అధమ ఉష్ణ శోషకాలు?
ఎ) అధమ ఉద్గారిణులు
బి) ఉత్తమ ఉద్గారిణులు
సి) ఎక్కువ పాలిష్‌తో ఉంటాయి
డి) ఉద్గారాలు కావు

15. వికిరణ శక్తిని కొలవడానికి ఉపయోగపడని పరికరం
ఎ) పైరోమీటర్ బి) బారోమీటర్
సి) కెలోరీమీటర్ డి) రేడియో మైకోర్ మీటర్

16. సూర్యుని నుంచి వచ్చే ఉష్ణం భూమికి ఎలా చేరుతుంది?
ఎ) వహనం బి) సంవహనం
సి) కణ పుంజం డి) వికిరణం

17. ఏ ఉష్ణోగ్రత వద్ద వస్తువు వికిరణాన్ని ఉద్గారించదు?
ఎ) 0^0C బి) -273^0C సి) 100^0C డి) 273^0C

18. మానవ శరీర ఉష్ణోగ్రత?
ఎ) $37^\circ C$ బి) $98.4^\circ F$ సి) $36.9^\circ C$ డి) ఎ, బి

19. ప్రెషర్ కుక్కర్‌లో ఎంత వరకు ఉష్ణోగ్రత పెరుగుతుంది?
ఎ) $110^\circ C$ బి) $120^\circ C$ సి) $130^\circ C$ డి) $150^\circ C$

20. $10^\circ C$ గల A అనే వస్తువుకు 10K వద్ద B వస్తువుతో ఉష్ణీయ స్పర్శలో ఉంచితే ఉష్ణం ప్రవహించే దిశ?
ఎ) B నుంచి A బి) B నుంచి B
సి) A నుంచి B డి) A నుంచి A

21. సురక్షిత అగ్గిపుల్ల తల భాగంలో ----- ఉంటుంది?
ఎ) ఆంటిమొని ట్రై సల్ఫైడ్
బి) ఆంటిమొని డై సల్ఫైడ్
సి) ఆంటిమొని ట్రై సల్ఫేట్
డి) ఆంటిమొని డై సల్ఫేట్

22. సురక్షిత అగ్గి పెట్టె పక్క తలంలో ------ ఉంటుంది?
ఎ) తెల్ల పాస్ఫరస్ బి) ఎర్ర పాస్ఫరస్
సి) పిండి డి) బంకమన్ను

13. వేసవి రోజుల్లో ఉక్కపోతకు కారణం?
ఎ) అధిక బాష్పీభవనం బి) అధిక ఉష్ణోగ్రత
సి) కరెంట్ కోత డి) సాంద్రీకరణం

24. ఊర్ధ్వ స్థిర స్థానాన్ని గుర్తించేందుకు వాడే సాధనం?
ఎ) ఆల్టీమీటర్ బి) హైగ్రో మీటర్
సి) హైడ్రో మీటర్ డి) హిప్సొ మీటర్

25. ఒక పదార్థ విశిష్టోష్ణం, దాని కెలోరిఫిక్ విలువలు సాధారణంగా
ఎ) సమానం బి) అసమానం
సి) పోల్చలేం డి) పైవేవీకావు

26. తాపన నియంత్రకాల్లో ఉపయోగించేది?
ఎ) స్విచ్ బి) డయోడ్
సి) ద్విలోహ పట్టీ డి) ట్రయోడ్

27. నీటి విశిష్టోష్ణం --------- cal/gr°C
ఎ) 1 బి) 0.94 సి) 0.03 డి) 0.52

28. స్కేటింగ్ ఏ సూత్రంపై ఆధారపడుతుంది?
ఎ) పీడనం ఎక్కువైతే ద్రవీభవన స్థానం తగ్గుతుంది
బి) పీడనం ఎక్కువైతే నీరు మరిగే స్థానం పెరుగుతుంది
సి) పీడనం తక్కువైతే మంచు ద్రవీభవన స్థానం తగ్గుతుంది
డి) పీడనం తక్కువైతే నీరు మరిగే స్థానం తగ్గుతుంది

29. అధిక దైర్ఘ్య వ్యాకోచ గుణకం గల పదార్థం?
ఎ) అల్యూమినియం బి) రాగి సి) మంచు డి) సీసం

30. ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం?
ఎ) $du = dq + dw$ బి) $dw = dq + dv$
సి) $dq = du + pdv$ డి) $dw = dq + pdv$

31. అత్యధిక విశిష్టోష్ణం గల పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) ఇనుము డి) వజ్రం

32. ఏ ఉష్ణోగ్రత వద్ద సెంటిగ్రేడ్, ఫారన్‌హీట్ కొలతలు సమానంగా ఉంటాయి?
ఎ) $0^\circ C$ బి) $32^\circ C$ సి) $-40^\circ C$ డి) $40^\circ F$

33. ఏ ఉష్ణోగ్రత వద్ద వాయు ఘనపరిమాణం సున్న అవుతుంది?
ఎ) $0^\circ C$ బి) $273^\circ C$ సి) $-273^\circ C$ డి) $546^\circ C$

34. ఎస్‌టిపి వద్ద 1 మోల్ వాయువు ఘనపరిమాణం విలువ లీటర్లలో
ఎ) 11.2 బి) 22.4 సి) 5.2 డి) 18.6

35. $pv = nRT$ సమీకరణంలో n అనేది?
ఎ) అవగాడ్రో సంఖ్య బి) మోల్స్ సంఖ్య
సి) వాయు పరమాణువుల సంఖ్య
డి) వాయు భారం

36. టార్ అనేది దేని ప్రమాణం?
ఎ) పీడనం బి) ఘనపరిమాణం
సి) సాంద్రత డి) ఉష్ణోగ్రత

37. వాయు ఘనపరిమాణం, పీడనానికి మధ్య సంబంధాన్ని తెలిపేది?
ఎ) చార్లెస్ నియమం బి) గెలూసాక్ నియమం
సి) బాయిల్ నియమం డి) డాల్టన్ నియమం

38. ఒకే వ్యాపన వేగం గల వాయువుల జంటను గుర్తించండి?
ఎ) CO, NO బి) N_2O, CO_2
సి) N_2O, CO డి) CO_3, CO_2

39. కింది వాటిలో శీతలీకరణ పదార్థం?
ఎ) క్లోరిన్ ద్రవం బి) అమ్మోనియా ద్రవం
సి) సంపీడ్యత ఆక్సిజన్ డి) సంపీడ్యత హీలియం

40. స్థిరోష్ణక ప్రక్రియలో వాయువు వ్యాకోచం చెందితే అది
ఎ) చల్లగా మారుతుంది బి) వేడెక్కుతుంది
సి) చల్లగా మారదు, వేడెక్కదు డి) పైవేవీ కాదు

41. వాయువుపై ---------పెంచి ద్రవీకరిస్తారు
ఎ) ద్రవ్యరాశి బి) ఘనపరిమాణం
సి) పీడనం డి) ఉష్ణోగ్రత

42. వాయువుల అణు సిద్ధాంతాన్ని మొదట ప్రతిపాదించింది?
ఎ) న్యూటన్ బి) బాయిల్ సి) బెర్నౌలి డి) క్లాసియస్

43. పీడనాన్ని పెంచి వాయు ఘనపరిమాణాన్ని తగ్గించే విధానాన్ని ఏమంటారు?
ఎ) సంపీడ్యత బి) వ్యాపనం
సి) విసరణం డి) అధిశోషణం

44. గ్రాహం విసరణ నియమాన్ని ఉపయోగించి బొగ్గు గనుల్లోని ఏ వాయువును గుర్తించవచ్చు?
ఎ) ఆక్సిజన్ బి) మార్ష్ సి) హైడ్రోజన్ డి) క్లోరిన్

45. O_2, N_2, H_2, CO_2 వంటి వాయువుల పీడనాన్ని దేని ద్వారా నిర్ణయిస్తారు?
ఎ) బారోమీటర్ బి) మానోమీటర్
సి) స్టెరోమీటర్ డి) హైగ్రోమీటర్

46. కింది వానిలో మంచి ఉష్ణ వాహకం?
ఎ) గాజు బి) చెక్క సి) రాగి డి) కాగితం

47. రసాయన శక్తిని ఉష్ణ శక్తిగా మార్చేది?
ఎ) విద్యుత్ హీటర్ బి) టార్చిలైట్
సి) గ్యాస్ స్టవ్ డి) ఎలక్ట్రిక్ బల్బ్

48. గాలిని ద్రవీకరించిన శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిండే
సి) దేవార్ డి) కామర్ లింగ్ ఓన్స్

49. హైడ్రోజన్‌ను ద్రవీకరించిన మొదటి శాస్త్రవేత్త?
ఎ) ఫారడే బి) లిడే సి) దేవార్ డి) కపిట్జా

50. సీబెక్ ప్రభావానికి విపర్యం?
ఎ) ఓమ్ నియమం బి) కిర్కాఫ్ నియమం
సి) జౌల్ నియమం డి) కూలోంబ్ నియమం

సమాధానాలు

1) బి	9) ఎ	17) బి	25) సి	34) బి	43) ఎ
2) సి	10) ఎ	18) డి	26) సి	35) బి	44) బి
3) ఎ	11) బి	19) బి	27) ఎ	36) ఎ	45) బి
4) బి	12) సి	20) సి	28) ఎ	37) సి	46) సి
5) డి	13) డి	21) ఎ	29) సి	38) బి	47) సి
6) బి	14) ఎ	22) బి	30) సి	39) బి	48) బి
7) సి	15) సి	23) ఎ	31) బి	40) ఎ	49) సి
8) బి	16) సి	24) డి	32) సి	41) సి	50) సి
			33) సి	42) సి	

అడ్మిషన్స్



బార్క్

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) - **డిప్లొమా** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇది ఏడాది వ్యవధి గల పోస్ట్ ఎమ్మెస్సీ ప్రోగ్రామ్.
విభాగం: రేడియోలాజికల్ ఫిజిక్స్
సీట్లు: 30(నాన్ స్పాన్సర్డ్ 25 కాగా స్పాన్సర్డ్ 5)
అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 26 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నాన్ స్పాన్సర్డ్ అభ్యర్థులకు నెలకు రూ.9,300 ఇస్తారు
ఎంపిక: కామన్ ఎంట్రెన్స్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
కామన్ ఎంట్రెన్స్ టెస్ట్: సెప్టెంబరు 3
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 4 నుంచి 6 వరకు
పరీక్ష కేంద్రం & ఇంటర్వ్యూ వేదిక: New Training School Complex, Anushakti nagar, BARC, Trombay, Mumbai- 400094
అడ్మిషన్ ఫీజు: రూ.3000 **దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
వెబ్‌సైట్: recruit.barc.gov.in

క్యాట్ 2017

దేశంలోని పలు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) & ఇతర మేనేజ్‌మెంట్ సంస్థల్లో ప్రవేశానికి ఉద్దేశించిన **కామన్ అడ్మిషన్ టెస్ట్** (క్యాట్) 2017కు ప్రకటన విడుదలయింది.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
క్యాట్ 2017 స్కోర్ వ్యాలిడిటీ: 2018 డిసెంబరు 31 వరకు
అభ్యర్థుల ఎంపిక: షార్ట్ లిస్ట్, రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
క్యాట్ 2017 జరుగు తేదీ: నవంబరు 26న
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 18 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1800(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.900)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం ప్రారంభం: ఆగస్టు 9 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
వెబ్‌సైట్: www.iimcat.ac.in

JOBS ఉద్యోగాలు

విశాఖ వైద్య విధాన పరిషత్

విశాఖపట్నంలోని ఏపీ వైద్య విధాన పరిషత్ - సంబంధిత ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 35
పోస్టులు - ఖాళీలు: గైనకాలజిస్ట్ 3, అనెస్థటిస్ట్ 5, పీడియాట్రీషియన్ 6, స్టాఫ్ నర్స్ 21
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణత + సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నర్స్ పోస్టులకు ఇంటర్ + డిప్లొమా(జనరల్ నర్సింగ్/ మిడ్ వైఫరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
చిరునామా: District Coordinator of Hospital Services, Peda Waltair, Opp. Govt. ENT Hospital, Dt. Cold Chain Complex Building, Visakhapatnam.

ఎన్ఐఆర్‌డిపిఆర్

హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
జాయింట్ డైరెక్టర్
విభాగం: ట్రైనింగ్ & డెవలప్‌మెంట్
అసిస్టెంట్ డైరెక్టర్ **ఖాళీలు:** 2
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
ప్రాజెక్ట్ ఆఫీసర్ **ఖాళీలు:** 5
విభాగం: మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 12
వెబ్‌సైట్: www.nird.org.in, www.ddugky.info

ఎంఆర్ టీకా వేయించండి

ఇచ్ఛాపురం: చిన్నారుల్లో మీజిల్స్, రుబెల్లా నివారణకు ఎంఆర్ టీకాను తప్పనిసరిగా వేయాలని పాఠశాలల ప్రత్యేక అధికారి ఆర్.వాసంతి తెలిపారు. పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో మంగళవారం ఈ టీకా కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్పర్సన్ పిలక రాజలక్ష్మి ప్రారంభిస్తారన్నారు. తొమ్మిది నెలలు నుంచి 15 ఏళ్ల పిల్లలకు ఈ టీకాను వేయించాలన్నారు. అన్ని పాఠశాలల విద్యార్థులకు ఈ వ్యాక్సిన్ అందిస్తామన్నారు.

నేడు ఏపీ ఫైబర్ గ్రిడ్ ప్రారంభం

కవిటి : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా చేపడుతున్న ఏపీ ఫైబర్ గ్రిడ్ని జగతి అక్షయ్ కేబుల్ నెట్ వర్క్ ద్వారా మంగళవారం ప్రారంభించనున్నారు. ఉదయం 10గంటలకు ఎమ్మెల్యే బి.అశోక్ ఫైబర్ గ్రిడ్ని ప్రారంభిస్తారు.

ఏం తమాషాగా ఉందా!

- ప్రజా సమస్యలు పట్టవా..
- గ్రీవెన్స్ అంటే అంత అలుసా
- అధికారుల గైర్హాజరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

కవిటి: ఏమనుకుంటున్నారు.. తమాషాగా ఉందా.. సరదా అనుకుంటున్నారా.. ప్రజా సమస్యలు పట్టవా.. అంటూ ఎమ్మెల్యే బెందాళం అశోక్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కవిటి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ విభాగానికి ఎమ్మెల్యే ఆకస్మికంగా వచ్చారు. అధికారులు ఎంతమంది వచ్చారో ఆరా తీశారు. పలువురు డుమ్మా కొట్టడంపై మండిపడ్డారు. ఆర్ అండ్బీ ఏఈ రవికాంత్ ఎందుకు రాలేదో అడిగారు. రిజిస్టర్లో ఫర్ అని రాసి వర్క్ఇన్స్పెక్టర్ రవికాంత్ అని ఉండడంపై ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇకపై అలా జరగడానికి వీలు లేదని చెప్పారు. రెవెన్యూ



ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తున్న బసవకొత్తూరు ఉపాధి వేతనదారులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

అధికారులు, సాక్షరభారత్, ఆరోగ్యశాఖ అధికారుల గైర్హాజరుకు కారణాలు అడిగారు. ఉపాధి హామీ పథకం పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బెలగాం పంచాయతీ బసవకొత్తూరుకు చెందిన వేతనదారులు తమకు బిల్లులు అందడం లేదని ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు. వెంటనే వీరికి బిల్లులు చెల్లించాలని ఏపీవో కె.భాస్కరరావును ఆదేశించారు. ఇకనుంచి గ్రీవెన్స్కు వచ్చిన ప్రతి ఫిర్యాదునూ మీకోసం వెబ్సైట్లో నమోదు చేయాలని సూచించారు. ఇప్పటికైనా అధికారుల్లో మార్పు రావాలని, గ్రీవెన్స్కు తప్పనిసరిగా మండల స్థాయి అధికారులే హాజరు కావాలని ఆదేశించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ, అవసరమైన సీసీ రోడ్లకు ప్రతిపాదనలు అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు బి.రమేష్, ఎంపీడీవో ఎస్.చిరంజీవి, సర్పంచ్ పి.శేఖర్, ఈవోపీఆర్డీ డి.సుదర్శనరావు, ఏఎంసీ వైస్ఛైర్మన్ ఎస్.వి.రమణ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కృష్ణారావు, మణి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ గ్రీవెన్స్కు రెండు వినతులు

ఇచ్ఛాపురం : మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్కు రెండు వినతులు అందాయి. కండ్రవీధి ప్రాథమిక పాఠశాల వద్ద చెత్త తొలగించాలని త్రిలోచన బెహరా కోరారు. సత్యసాయి వీధిలో ట్రాన్స్ఫార్మర్ సమస్యను పరిష్కరించాలని కమిషనర్ రవిబాబుకు ఆ వీధి వాసులు వినతిపత్రం అందజేశారు.

అధికారుల ఫోన్నెంబర్లు

తహసీల్దార్:
డి.రామ్మోహన్ రావు 9492726038
ఎంపీడీవో
సీహెచ్ శ్రీనివాసరెడ్డి 8790007115
ఈవోపీఆర్డీ
పి.వసంతకుమారి 7382242950
ఎంఈవో(ఇంజినీరింగ్)
ప్రవీణ్ కుమార్ 9914334858
ఎంఈవో(ఎడ్యుకేషన్)
ఉదయభాస్కర్ 7680070739
ఏఈ (హౌసింగ్)
దుర్గాప్రసాద్ 7093930230
ఏఈ (విద్యుత్శాఖ)
పి.దుర్గాప్రసాద్ 9440812437
ఏఈ (ఇరిగేషన్)
పాణిగ్రాహి 8985236846
ఏవో (వ్యవసాయం)
పి.కిరణ్వాణి 9908777355
పశు వైద్యాధికారి
బి.శ్రీకాంత్ 7680815777
ఏఈ (తాగునీటిశాఖ)
మురళీ కిషోర్ 7702113335
ఏపీఎం (వెలుగు)
పి.కూర్మారావు 8008803911
సబ్ ఇన్స్పెక్టర్
ఎం.వేణుగోపాలరావు 9440795840
\- కంచిలి

'తట్టు, రూబెల్లాను సమూలంగా నిర్మూలిద్దాం'



తిలారులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ప్రజాప్రతినిధులు

తిలారు(కోటబొమ్మాళి): తట్టు, రూబెల్లా వ్యాధుల ను సమూలంగా నిర్మూలిద్దామని ఎంపీపీ తర్ర రామ కృష్ణ అన్నారు. సోమవారం ఆయన కోటబొమ్మాళి మండలం తిలారులో నిర్వహించిన ర్యాలీనుద్దేశించి మాట్లాడారు. తట్టు, రూబెల్లా వ్యాధులపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, చిన్నచిన్న సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే దగ్గర్లో ఉన్న పీహెచ్సీ, సీహెచ్సీల్లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిలారు పీహెచ్సీ వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక పీఎన్ కాలనీలోని బీసీ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా ర్యాలీ నిర్వ హించి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.చిట్టిబాబు, ఏపీటీఎఫ్ నేత ఎల్.కరుణాకర్ పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్పై అవగాహన

సంతబొమ్మాళి: తట్టు, రూబెల్లా వ్యాధులపై విద్యా ర్థులకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. తొమ్మి ది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు విద్యార్థులు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. ఆగస్టు 1 నుంచి అందరు విద్యార్థులు ఈ వ్యాక్సిన్ వేయించుకొని తట్టు, రూబెల్లా వ్యాధి నుంచి రక్షణ పొందాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అప్పలరాజు, ఏఎన్ఎం మేరీ, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'అభివృద్ధిని చూసి ఓర్వలేకే మంత్రిపై విమర్శలు'



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

టెక్కలి: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని టెక్కలి సర్పంచ్ కృష్ణవేణి బెహరా అన్నారు. సోమవారం ఆమె టెక్కలిలో విలేఖరులతో మాట్లాడుతూ పదేళ్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు టెక్కలి పంచాయతీని ఏ అభివృద్ధి చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. మూడేళ్లలో అచ్చెన్నాయుడు చేసిన కార్యక్రమాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. సత్తారు ఉషారాణి ప్రాదేశిక పరిధిలోనే రూ.50 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు జరిగాయని గుర్తుచేశారు. ఉనికి కోసం విమర్శలు చేయడం సహేతికం కాదన్నారు. ఈ సమావేశంలో కాశీ బెహరా, బర్ల తవిటయ్య, దల్లి ప్రసాదరెడ్డి పాల్గొన్నారు.

ఓటు చాలా విలువైనది



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ కలెక్టర్ సవరమ్మ

ఇచ్ఛాపురం : ఓటు హక్కు ఎంతో విలువైనదని, దీన్ని వినియోగించుకొని నిజాయితీగల నాయకులను ఎన్నుకోవచ్చని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి సవరమ్మ పేర్కొన్నారు. సోమవారం ఎం.తోటూరులోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. ఓటు కార్డుల్లో తప్పులుంటే తహసీల్దార్ కార్యాలయంలో కాని, ఆన్లైన్లో కాని సరి చేసుకోవచ్చని చెప్పారు. కళాశాలకు చెందిన 40మంది విద్యార్థులు ఓటరు దరఖాస్తులను పూర్తి చేసి అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, ఎలక్షన్ డీటీ గురుప్రసాద్, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు రమణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

712 మంది నమోదు

ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఇచ్ఛాపురం మండలం, మున్సిపాల్టీలో గతనెల ఒకటో తేదీ నుంచి 31 వరకు నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ద్వారా 712మంది కొత్త ఓటర్లుగా నమోదయ్యారని తహసీల్దార్ సురేష్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో వీఆర్వోలు, బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. తప్పులుంటే సవరించాలని సూచించారు.



బీఎల్వోలకు సూచనలిస్తున్న తహసీల్దార్ సురేష్

వైద్య సమాచారం

కంచిలి మండలం ఎంఎస్పల్లి పీహెచ్సీ పరిధిలోని మఠంసరియాపల్లి, భైరిపురం, కేశుపురం, బిన్నలకొత్తూరు, ఎక్కల గ్రామాల్లో మంగళవారం చంద్రన్న సంచార వైద్య సేవలు అందించనున్నట్టు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు కోరారు.

గ్యాస్ సమాచారం

- సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 1న గ్యాస్ బుకింగ్ చేసుకున్న పట్టణ వినియోగదారులకు 2న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 3న గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.
- ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్ఏజెన్సీ ద్వారా మున్సిపాల్టీలోని ఏఎస్పేట, పురుషోత్తపురంతోపాటు మండలంలోని కేదారిపురం, ముచ్చింద్ర, బెనుగానిపేట, మండపల్లి, అగ్రహారంలో మంగళవారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు వెంకటేష్, రామకోటి తెలిపారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస.. గౌతమ్నంద
శివ...... ఫిదా

ఇచ్ఛాపురం
పూర్ణ.... ఫిదా
శ్రీమణికంఠ.... గౌతమ్నంద

కవిటి
మహాలక్ష్మి.. గౌతమ్నంద
అశోక్..... ఫిదా

14వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులు


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

ఇచ్ఛాపురం రూరల్ : పంచాయతీలోని అన్ని గ్రామాల్లో 14వ ఆర్థిక సంఘం నిధులతో సిమెంట్ రోడ్లు వేస్తున్నామని బూర్జపాడు సర్పంచ్ బి.కామాక్షి తెలిపారు. సోమవారం బూర్జపాడు కొత్తవీధిలో రూ.1.70 లక్షలతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. పంచాయతీలోని ప్రధాన వీధుల్లో కాలువలు నిర్మిస్తామన్నారు. ఉపసర్పంచ్ బాలరాజు, సర్పంచ్ ప్రతినిధి జానకిరావు పాల్గొన్నారు.

ఎంత కాలం చీకట్లో మగ్గాలి

● వీధి దీపాలు ఏర్పాటు చేయరా? ● అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు ● వాడీవేడిగా మున్సిపల్ సాధారణ సమావేశం

ఇచ్ఛాపురం: మున్సిపాల్టీలోని అన్ని వార్డుల్లో వీధి దీపాలు వెలగడం లేదని, ఎంత కాలం రాత్రిపూట చీకట్లో మగ్గాలని కౌన్సిలర్లు నాగరాజు పాత్రో, శ్రీనువాసనసాహు, సాలిన ఢిల్లీ, పార్వతీశం అధికారులను నిలదీశారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. విద్యుత్ స్తంభాలకు ఉన్న ఎల్ఈడీ దీపాలు దొంగతనానికి గురౌతున్నా అధికారులు స్పందించకపోవడం దారుణమని కౌన్సిలర్ పార్వతీశం అన్నారు. టీడీపీ ప్రతినిధులు చెప్పినట్టు హౌసింగ్ జాబితాను తయారు చేశారని వైసీపీ కౌన్సిలర్లు తారకేశ్వరి, మంజులత, ఆనంద్, త్రివేణి, రవిబెహరా, శకుంతల, బుల్లమ్మ అధికారులపై మండిపడ్డారు. మున్సిపాల్టీలో చెరువుల అభివృద్ధిని పట్టించుకోకపోవడం దారుణమని 6వ వార్డు కౌన్సిలర్ మంజులత అన్నారు. మున్సిపాల్టీ అభివృద్ధిని అడ్డుకొంటున్నది మీరంటే మీరు అని వైసీపీ, టీడీపీ కౌన్సిలర్లు పరస్పర విమర్శలు చేసుకున్నారు.


సమావేశం నుంచి వాకౌట్ చేస్తున్న వైసీపీ కౌన్సిలర్లు



అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు, మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి

పనులకు ఆమోదం

ఎజెండాలోని పలు అంశాలపై సమావేశంలో చర్చించి ఆమోదించారు. 3,4,5,6,9, 10,11,19,21 వార్డుల్లో సీసీ రోడ్లు వేసేందుకు రూ.55.48లక్షలు కేటాయించి ఆమోదం తెలిపారు. మెయిన్ రోడ్డు పక్క పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు రూ.40వేలు కేటాయించి కౌన్సిల్ ఆమోదం కోరింది. దీనికి కౌన్సిలర్లు నాగరాజుపాత్రో, శ్రీనువాసనసాహు అభ్యంతరం తెలిపారు. చెత్తను పూర్తిగా తొలగించేందుకు ఈ నిధులు సరిపోవని, మళ్లీ అంచనాలు తయారు చేయాలని కోరారు. మిగతా కౌన్సిలర్లు జోక్యం చేసుకోవడంతో ఈ అంశాన్ని ఆమోదించారు. ట్రీగార్డుల కొనుగోలుకు రూ.లక్ష, 16వ వార్డు పరిధిలోని గాంధీపార్కు అభివృద్ధికి రూ.2.35లక్షలు, అర్బన్ పరిధిలోని 70అంగన్‌వాడీ కేంద్రాలను 13 సెంటర్లుగా మార్పుచేసి సదుపాయాల కల్పనకు ఒక్కో కేంద్రానికి రూ.10వేలు చొప్పున కేటాయిస్తూ సభ్యులు ఆమోదం తెలిపారు. రత్తకన్న హైస్కూల్‌లో తెలుగు బోధనకు వలంటీర్‌ను నియమించి నెలకు రూ.6,500 ఇచ్చేందుకు సభ్యులు అంగీకరించారు. కార్యక్రమంలో కమిషనర్ రవిబాబు, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అధికారపక్షం కౌన్సిలర్ల వాకౌట్...

తమ వార్డుల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని అధికారపక్షం వైసీపీకి చెందిన ఏడుగురు కౌన్సిలర్లు సమావేశం నుంచి వాకౌట్ చేశారు. ఎన్నిసార్లు సమస్యలు ప్రస్తావించినా స్పందించడం లేదని 5,6,8,11,14,18,22 వార్డులకు చెందిన కౌన్సిలర్లు శకుంతల, తారకేశ్వరి, ఆనంద్, రవిబెహరా, మంజులత, బుల్లమ్మ, త్రివేణి సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు.


రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ అధికారి శంకరరావు

సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు

ముండల (కంచిలి): సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ విస్తరణ అధికారి డి.శంకరరావు అన్నారు. సోమవారం ముండల గ్రామంలో వరి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సేంద్రియ ఎరువులపై రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో ఎటువంటి రసాయనాలను వినియోగించకుండా కోనోకోడర్ సాయంతో కలుపుని నివారించుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్ర ప్రధాన్, మాజీ సర్పంచ్ రమేష్‌మహంతి, రైతులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

కంచిలి : మండలంలోని జాడుపుడి, కంచిలి, పెద్దకొజ్జిరియా, తలతంపర గ్రామాల్లో అనారోగ్యంతో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బెందాళం అశోక్ సోమవారం పరామర్శించారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ బంగారు కురయ్య, ఎంపీటీసీ సభ్యుడు మురళీమోహన్‌పట్నాయక్, జన్మభూమి కమిటీ సభ్యులు మాదిన రామారావు, బి.కామేష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

విద్యుత్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయండి


ఆందోళన చేస్తున్న స్థానికులు

కవిటి : మండల కేంద్రంలో విద్యుత్‌శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ ఎ.మధు, జి.రామారావు, పి.భాస్కరరావు, ఎం.సీతాలు, మహేష్, తదితరులు డిమాండ్ చేశారు. సోమవారం కవిటి మండల పరిషత్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. కవిటికి 5 కిలోమీటర్ల దూరంలో విద్యుత్ కార్యాలయం ఉండడంతో అంతదూరం వెళ్లి సమస్యలు చెప్పుకునేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చిన్న సమస్య పరిష్కారానికి రెండు, మూడు రోజుల సమయం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కవిటిలో విద్యుత్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు

ఈపాస్ ద్వారా ఎరువుల పంపిణీ

సోంపేట : ఈపాస్ ద్వారా రైతులకు ఈ ఏడాది ఎరువులను పంపిణీ చేస్తున్నట్టు జడ్పీటీసీ సభ్యుడు సూరాడ చంద్రమోహన్, వ్యవసాయశాఖ ఏడీఏ టి.వెంకటేష్ తెలిపారు. స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. వెబ్‌ల్యాండ్ ద్వారా పంపిణీతో రైతులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఈనేపథ్యంలో ఈపాస్ ద్వారానే ఎరువులను అందిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఏవో పి.శ్రీదేవి, ఎంపీఈవో సాయికుమార్, పీఏసీఎస్ చైర్మన్ రౌతు విశ్వనాథం, సీతవో నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



ఎరువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

పేదల సంక్షేమమే ధ్యేయం


మహిళకు గ్యాస్ పొయ్యి అందిస్తున్న రమేష్

సహలాపుట్టుగ(కవిటి రూరల్): పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీటీసీ సభ్యుడు రమేష్ అన్నారు. సోమవారం సహలాపుట్టుగలో మహిళలకు 30 గ్యాస్ కనెక్షన్‌లను పంపిణీ చేశారు.పొగరహిత సమాజానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు త్రినాథ్, యర్ర బాసు, పొట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురం(ఇచ్ఛాపురం రూరల్): ధర్మపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాలికలకు ఎంపీపీ దక్షత ఢిల్లీరావు సోమవారం సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఎం.లింగరాజు, ఏఎంసీ చైర్మన్ ఎస్.సహదేవ్‌రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి సోమయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు సేవిత


క్రీడాకారులును అభినందిస్తున్న పీఈటీ కృష్ణయ్య, కోచ్ దుర్గాప్రసాద్

ఇచ్ఛాపురం : జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఇచ్ఛాపురానికి చెందిన పి.సేవిత ఎంపికయ్యింది. జూలై 29న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 3వ ఏపీ కేడెట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపియన్ షిప్ పోటీల్లో సేవిత బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యింది. అలాగే, ఆర్.కుమార్ సిల్వర్, ఎ.జయశ్రీ, సిద్ధు, శివాని బ్రాంజ్ మెడల్స్ సాధించారు. వీరిని సోమవారం స్థానిక ప్రజా ప్రస్థాన విజయ వాటిక వద్ద పీఈటీ అసోషియేషన్ అధ్యక్షుడు కృష్ణయ్య, కోచ్ దుర్గాప్రసాద్ అభినందించారు. ఈ నెల 4నుంచి 7 వరకు ఆగ్రాలో జరగనున్న జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో సేవిత పాల్గొంటుందని కోచ్ దుర్గా ప్రసాద్ తెలిపారు.

సేవితకు సన్మానం

ఆర్.బెలగాం(కవిటి రూరల్): ఆర్.బెలగాం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న పలికల సేవిత జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికవడంతో ఆమెను పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు బాసుదేవ్ రౌళో, మృత్యుంజయం, మణి, తదితరులు పాల్గొన్నారు.


సేవితను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.




వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వేటు పడింది

(మొదటిపేజీ తరువాయి)

జి.వెంకటనాయుడు, సారవకోట మండలం గిరిజన బాలుర సంక్షేమ వసతిగృహ అధికారి ఎస్.ఝాన్సీరాణి, ప్రస్తుతం విశాఖ జిల్లా అరకులో పనిచేస్తోన్న గిరిజన సంక్షేమశాఖ అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ బి.ఎర్రన్నాయుడిని కూడా సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నలుగురు నిందితులు పనిచేస్తోన్న ప్రాంతాలను విడిచి ఎక్కడకు వెళ్లకూడదని హెచ్చరికలు జారీచేసింది.

జిల్లాలో గతేడాది బీసీ సంక్షేమశాఖలో ఉపకార వేతనాల కుంభకోణం చోటుచేసుకుంది. ఇప్పుడు సస్పెండ్ అయిన నలుగురు కలిసి 2009 నుంచి 2016 వరకు మొత్తం రూ.82 లక్షల ఉపకార వేతనాలు కాజేశారు. 927మంది లేని బీసీ విద్యార్థులను గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్నట్లు దొంగ లెక్కలు చూపించి ప్రభుత్వ నిధులు కొల్లగొట్టేశారు. ప్రధానంగా గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో లేని విద్యార్థులను డే స్కాలర్స్‌గా చూపించి ఈ పన్నాగం పన్నారు. ఇందులో ఏటీడబ్ల్యూ హోదాలో ఎర్రన్నాయుడు, పాలకొండ వసతిగృహ వార్డెన్ వెంకటనాయుడు, మరో వసతిగృహ వార్డెన్ ఝాన్సీ తదితరులు బీసీ ఉపకార వేతనాల సొమ్మును తప్పుడు ధృవపత్రాల సాయంతో కాజేశారు. కుంభకోణం ఏ విధంగా చోటుచేసుకుంది? అనే దానిపై తమ దర్యాప్తు వివరాలను గతనెల 19న నిందితులను అరెస్ట్ చేసిన సందర్భంగా ఏసీబీ వివరించింది. అప్పట్లో ఈ నిందితులు తెలివిగా కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారిని వినియోగించుకుని బీసీ సంక్షేమశాఖ ఉపకార వేతనాల చెల్లింపులకు సంబంధించిన కంప్యూటర్ పాస్‌వర్డ్‌ను దొంగిలించారు. మొత్తం 24 లావాదేవీల ద్వారా రూ.82లక్షలు తినేశారు. ఈ నిందితులతో చేతులు కలిపిన అప్పటి బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి రవిచంద్ర (ప్రస్తుతం రిటైర్ అయిపోయారు) 15లావాదేవీలకు సంబంధించి రూ.74లక్షలు గుట్టుచప్పుడు కాకుండా విడుదల చేశారు. దీంతో గతేడాది మేలో కేసు నమోదుచేసిన ఏసీబీ ఉపకార వేతనాల కుంభకోణం, ప్రభుత్వ పాస్‌వర్డ్‌ను దొంగిలించడం, ప్రభుత్వ సొమ్మును కాజేయడం వంటి కారణాలతో నిందితులపై చీటింగ్, సైబర్ క్రైం తదితర కేసులు నమోదు చేసి అరెస్ట్‌లు చూపించింది. దీంతో ప్రభుత్వం వీరందరిని సస్పెండ్ చేస్తూ విడివిడిగా నలుగురు ఉద్యోగులకు సంబంధించి జీవోలు విడుదల చేసింది. కాగా కుంభకోణంలో మరో కీలక నిందితుడు రవిచంద్ర రిటైర్ అయిన నేపథ్యంలో త్వరలో ఆయన పెన్షన్‌లో కూడా ప్రభుత్వం భారీ స్థాయిలో కోత విధించనుంది.

కిటకిట..

(మొదటిపేజీ తరువాయి)

అయ్యాయి. జిల్లావ్యాప్తంగా 14 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సుమారు 1000 రిజిస్ట్రేషన్లు జరిగాయి. ప్రభుత్వానికి రూ.4కోట్ల మేర ఆదాయం వచ్చింది. ప్రధానంగా రణస్థలం, పొందూరు, శ్రీకాకుళం, కోటబొమ్మాళి, నరసన్నపేట, టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఎక్కువ రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయి. నరసన్నపేటలోనే సోమవారం ఒక్కరోజు 42 రిజిస్ట్రేషన్లు చేశారు. రాజాం, టెక్కలి, హిరమండలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సర్వర్లు మొరాయించడంతో కక్షిదారులు వెనుదిరిగాల్సిన పరిస్థితి ఎదురైంది. ఇదిలా ఉండగా పక్కాగా ఎన్ని రిజిస్ట్రేషన్లు జరిగాయో.. అధికారులు లెక్క చెప్పలేకపోతున్నారు. ఎందుకంటే.. కొన్ని రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో ఉంచుతున్నారు. ఇటువంటివి రిజిస్ట్రేషన్ జరిగినట్లే లెక్క. కానీ, పెండింగ్ పేరుతో కొన్నింటిని ఉంచి తరువాత వాటిపై పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించనున్నారు.

నేటి నుంచి భారీగా పెరుగుదల

జిల్లావ్యాప్తంగా భూములు, భవనాల రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ నేటి నుంచి భారీగా పెరగనుంది. ప్రస్తుతం ప్రభుత్వ మార్కెట్ విలువ కంటే అదనంగా 25 శాతం వరకూ పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. జాతీయరహదారి పక్కన ఉన్న మండలాల భూముల మార్కెట్ విలువ పరిశీలిస్తే.. ప్రస్తుతం రూ.24లక్షల ఉంటే.. దానిని రూ.30 లక్షలకు పెంచనున్నట్టు సమాచారం. ఇళ్ల స్థలాల మార్కెట్ విలువ కూడా రూ.30 శాతం వరకూ పెంచారు. ఇక గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ భూముల మార్కెట్ విలువ ప్రస్తుతం రూ.4 లక్షలు ఉన్నది రూ.5 లక్షలకు పెరగనుంది. ఇటీవల నోట్లు రద్దుతో భూముల క్రయ, విక్రయాలు కొంత మేరకు తగ్గాయి. ఫలితంగా ప్రభుత్వ ఆదాయం కూడా తగ్గింది. ఈ నేపథ్యంలో భూముల మార్కెట్ విలువ పెంచడంతో భూ క్రయ, విక్రయాలు.. రియల్‌ఎస్టేట్ రంగంపై ప్రభావం పడుతుందని కొందరు అభిప్రాయపడుతున్నారు.



రణస్థలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రద్దీ..

ఉపాధికి కొత్త బాట

(మొదటిపేజీ తరువాయి)

చేసుకోవాల్సిన అవసరం ఉండదు. అంతా ఆన్‌లైన్‌లోనే చేయొచ్చు. దేశవ్యాప్తంగా అమలవుతున్న వివిధ సేవల్లో భాగంగా అతి త్వరలోనే జిల్లా ఉపాధి కార్యాలయంలో పేర్ల నమోదు ప్రక్రియ కూడా ఆన్‌లైన్‌లోకి రానుంది.

ఉపాధి కార్యాలయాల్లో పేర్ల నమోదుకు సంబంధించి 1992 నాటి 'అరుంధతి' సాఫ్ట్‌వేర్‌ను అమలు చేస్తున్నారు. ఈ విధానంలో యువత పేర్లు నమోదు చేసుకున్న తర్వాత ఇచ్చే ధ్రువపత్రం కాలపరిమితి మూడేళ్ల వరకూ మాత్రమే చెల్లుబాటులో ఉంటుంది. అనంతరం ఆరు నెలల గ్రేస్ పీరియడ్ ఇస్తారు. ఆలోగా యువత తమ వివరాలను నవీకరించుకోవాల్సి ఉంటుంది. చాలా మంది సకాలంలో తమ వివరాలను ఉపాధి కార్యాలయంలో నవీకరించుకోవడం లేదు. తద్వారా సీనియారిటీని కోల్పోతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఆన్‌లైన్ విధానం దోహదపడుతుంది. అరుంధతి సాఫ్ట్‌వేర్ స్థానే 'నేషనల్ కెరీర్ సర్వీసెస్' (ఎన్‌సీఎస్) అనే నూతన సాఫ్ట్‌వేర్‌ను అమల్లోకి తీసుకొచ్చారు. దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లోని దాదాపు వెయ్యి ఉపాధి కార్యాలయాలను ఇప్పటికే దీని పరిధిలోకి తెచ్చారు. త్వరలోనే మన రాష్ట్రంలో ఉపాధి కార్యాలయాలకు కూడా నూతన సాఫ్ట్‌వేర్‌ను అనుసంధానం చేయనున్నారు. దీనిలో భాగంగా 'డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్ (డీజీఈటీ) ఆధ్వర్యంలో వివిధ జిల్లాల ఉపాధి కల్పనాధికారులకు జూన్‌లో దేశ రాజధానిలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ తరగతులకు జిల్లాఉపాధి కల్పనాధికారి హాజరయ్యారు.

ప్రస్తుతానికి జాబ్ ఫెయిర్స్ మాత్రమే

జిల్లాలో ఎన్‌సీఎస్‌తో అనుసంధానించి ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నమోదు చేస్తున్నాం. ప్రస్తుతం జాబ్ ఫెయిర్స్ వరకూ నమోదవుతున్నాయి. దశలవారీగా అన్నీ ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తాం. కొద్ది కాలం తర్వాత ఉపాధి కార్యాలయాలన్నీ మోడల్ కెరీర్ సెంటర్లుగా మారనున్నాయి. కేవలం ఆన్‌లైన్ నమోదు మాత్రమే కాకుండా కొందరు నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణలు అందించే వీలుంటుంది. ఆన్‌లైన్ విధానంలో పారదర్శకత ఉంటుంది. ఉద్యోగం ఇచ్చే సంస్థలు కూడా తప్పుడు సమాచారం ఇచ్చే అవకాశం ఉండదు. ఇది నిరుద్యోగులకు ఎంతో ప్రయోజనం చేకూర్చుతుంది.

డి.అరుణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి

ఉపయోగాలివి...

● యువత పేర్ల నమోదు కోసం జిల్లా ఉపాధి కార్యాలయానికి రావాల్సిన అవసరముండదు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఎన్‌సీఎస్.జీవోవీ. ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.

● నూతన విధానం అమల్లోకి వస్తే అభ్యర్థుల సెల్‌ఫోన్‌కు, ఈ మెయిల్‌కు నేరుగా సమాచారాన్ని పంపించే అవకాశం లభిస్తుంది. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగావకాశాల సమాచారాన్ని, కెరీర్ గైడెన్స్‌కు సంబంధించిన సమాచారాన్ని జిల్లా ఉపాధి కార్యాలయం అధికారులు నేరుగా యువతకు సెల్‌ఫోన్, మెయిల్ ద్వారా పంపించనున్నారు.

● వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగావకాశాలు, ఇతర వివరాల కోసం యువత ఆన్‌లైన్ ద్వారానే సంబంధిత యాజమాన్యాలతో సంప్రదించే అవకాశం కలుగుతుంది.

జిల్లాలో నమోదు ఇలా...

జిల్లాలో ఇప్పటివరకు 54891 మంది యువత ఉపాధి కోసం పేర్లు నమోదు చేయించుకున్నవారు. అయితే డిగ్రీతో పాటు బీఈడీ వంటి ప్రొఫెషనల్ కోర్సుల వరకూ ఇక్కడ నమోదుచేస్తున్నారు. పీజీ నుంచి విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీలో నమోదు చేస్తున్నారు.

ఆఫ్‌షోర్ ప్రాజెక్టు సత్వరమే పూర్తిచేయండి


● జలవనరుల అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం

● 'వంశధార' ప్రగతిపై ఆరా

(శ్రీకాకుళం సిటీ)

జిల్లాప్రజలకు గుండెకాయ వంటి ఆఫ్‌షోర్ ప్రాజెక్ట్ పనులను సత్వరమే పూర్తిచేయాలని జలవనరులశాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ సాగునీటి ప్రాజెక్టులపై సోమవారం సాయంత్రం సమీక్షాసమావేశం నిర్వహించిన ఆయన వివిధ జిల్లాల అధికారులతో వీడియో సమావేశం సైతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆఫ్‌షోర్ ప్రాజెక్ట్‌కు అన్ని అనుమతులు, క్లియరెన్స్‌లు ఇచ్చినందున ప్రాజెక్ట్ వీలైనంత తొందరగా పూర్తిచేసి రైతులకు అంకితం చేయాలని, సాగునీటి సమస్యకు చెక్ చెప్పాలని సూచించారు. అలాగే వంశధార ప్రాజెక్ట్ పనుల పురోగతి, నిర్వాసితుల సమస్యలపై సీఎం ఆరా తీశారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రాజెక్ట్ పూర్తిచేయాలని, ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించాలని, అందుకు ప్రభుత్వ సహకారం తీసుకోవాలని ఆదేశించారు.

7న పాక్షిక గ్రహణం



నగేష్ శర్మ

అరసవల్లి: ఈనెల 7న హేవళంబి నామ సంవత్సరం శ్రావణ పౌర్ణమి కేతు గ్రస్త పాక్షిక గ్రహణం పడుతున్నట్లు అరసవల్లి దేవస్థానం వంశ పారంపర్య అర్చకుడు ఇప్పిలి రాజేశ్వరకాష్యప(నగేష్‌శర్మ) తెలిపారు. చంద్ర గ్రహణం సోమవారం రాత్రి 10:53 ప్రారంభమై 12:48 వీడుతుందని చెప్పారు. రాత్రి సమయంలో గ్రహణం పడడంతో ఆదిత్యుని ఆలయం దర్శన సమయాల్లో ఏమార్పు ఉండదని, గ్రహణాతరం మంగళవారం ఉదయం 7తరువాత స్వామివారి దర్శనం ఉంటుందని తెలిపారు. గ్రహణం వీడిన పిమ్మట మంగళవారం ఉదయం శుద్ధ పుణ్యావచనం, స్వామివారికి అభిషేకం, ఆలయ సంప్రోక్షణ చేపడతామన్నారు. గ్రహానంతరం గ్రహరాజు అయిన సూర్య భగవానుడిని దర్శించుకోవడం శుభమన్నారు. ఈ గ్రహణం శ్రావణ నక్షత్రంలో పడుతుండడంతో హస్త, రోహిణి నక్షత్రం, మకరరాశిలో జన్మించిన వారు చూడకూదన్నారు. ఈ నక్షత్ర, రాశుల వారు గ్రహానంతరం శాంతులు, దానాలు చేస్తే మంచిదని తెలిపారు.

ఉద్దానం అనాథలను దత్తత తీసుకుంటాం

మాచర్ల: ఉద్దానంలో కిడ్నీ వ్యాధుల భారినపడి మృతిచెందిన కుటుంబాలలో అనాథలైన పిల్లలను దత్తత తీసుకునేందుకు గుంటూరు జిల్లా మాచర్లలోని స్వామి వివేకానంద స్టూడెంట్ నిర్వాహకుడు మెట్టు గోవిందరెడ్డి ముందుకు వచ్చారు. పల్నాడులో పలువురు అనాథలను తాము చేరదీసి ఉచిత విద్య, వసతికల్పిస్తూ సేవలందిస్తున్నామన్నారు. కిడ్నీ బాధితుల వ్యథ కలిచివేసిందన్నారు. పదిమంది పిల్లల వరకు దత్తత తీసుకునేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 94400 06813ను సంప్రదించాలన్నారు.

నవ్వుల్ నవ్వుల్

మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తా రట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.



నిరంజన్ : అలా ఎందుకు రా?

మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!

నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !

ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తార నేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయక పోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.




మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ
ఉరుకులో లేను
మరుపులో ఉన్నా గానీ
మెరుపులో లేను
గాయంలో ఉన్నా గానీ
గానంలో లేను
అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్ఎమ్ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను'


- క్రిష్ చెంగప్ప

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

దారి కనుక్కోండి



చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

కదం తొక్కిన రైతాంగం

● సాగునీటి కోసం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

పాలకొండ టౌన్: సాగునీటి కోసం రైతులు కదం తొక్కారు. వరుణుడు కరుణించకపోవడం, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు సకాలంలో అందకపోవడంతో వారు కన్నెర్ర చేశారు. ప్రభుత్వ యంత్రాంగం, పాలకులు స్పందించడం లేదంటూ ఆవేదనను వెళ్లగక్కారు. పాలకొండలో సోమవారం రైతులు తోటపల్లి కాలువల ఆధునికీకరణ సాధన సమితి ఆధ్వర్యంలో కోటదుర్గమ్మ ఆలయ జంక్షన్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతాంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తోందన్నారు. తోటపల్లి ఎడమ, కుడి ప్రధాన కాలువల ఆధునికీకరణపై దృష్టి సారించకపోవడంతో సాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నామని వాపోయారు. వీటిని ఆధునికీకరిస్తే 65 వేల ఎకరాలకు సాగునీరందించే అవకాశం ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పాత కాలువలు కావడంతో వట్టిగెడ్డ, జంపరకోటగెడ్డ, ఒనిగెడ్డలతోపాటు అనేక చోట్ల కాలువలకు తరుచూ గండ్లు పడుతున్నాయన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ ఇప్పటికే ముంచుకొచ్చిందని, కానీ శివారు ప్రాంతాలకు చుక్క సాగునీరు అందలేదన్నారు. ఆయకట్టు శివారు భూములకు నీటి సరఫరా జరిగేటట్టు చూడాలన్నారు.



పాలకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు

నీరిస్తారా.. క్రాప్ హాలీడే ప్రకటిస్తారా?

తోటపల్లి పరిధిలోని భూములకు సాగునీరందిస్తారా... క్రాప్ హాలీడే ప్రకటిస్తారా అని అధికారులను రైతులు నిలదీశారు. రైతులు ధర్నా విషయం తెలుసుకున్న ఆర్డీవో ఆర్.గున్నయ్య, డీఈఈ గన్నిరా వారితో మాట్లాడే ప్రయత్నం చేశారు. దీంతో రైతు సంఘ నాయకులు, రైతులు అధికారులు ఎప్పటికప్పుడు కల్లబొల్లి కబుర్లు చెప్పి తప్పించుకుంటున్నారే తప్ప రైతుల సంక్షేమంపై దృష్టిసారించడం లేదని ఆక్షేపించారు. గత కొన్నేళ్లుగా ఆధునికీకరణపై పోరాటం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేడని వారిపై మండిపడ్డారు. సాగునీరందిస్తామని లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో చొరవ తీసుకున్న ఆర్డీవో సమస్యలపై చర్చిద్దామని కార్యాలయంలోకి ఆహ్వానించారు. శివారు ప్రాంత భూములకు ఈనెల 15లోగా సాగునీరందించేందుకు చర్యలు తీసుకుంటామని నీటిపారుదలశాఖ డీఈఈ గన్నిరాజు హామీ ఇచ్చారు. ఇప్పటికే నారుమడులు పూర్తిగా ఎండిపోయాయని, మరింత వ్యవధి తీసుకుంటే నాట్లు పడే అవకాశం లేదన్నారు. దీనిపై స్పందించిన ఆర్డీవో రైతులు సాగునీటి సరఫరాకు సూచనలు, సలహాలు అందించాలని కోరారు. దీంతో తోటపల్లి కాలువల ఆధునికీకరణ సాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు చేబోదుల లక్ష్మీనారాయణ, బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ హుస్సేనుపురం వద్ద ఎడమ ప్రధాన కాలువ నుంచి మూడున్నర అడుగుల మేర నీటిని దిగువకు విడిచిపెడితే శివారు ప్రాంతాలకు సకాలంలో సాగునీరందే అవకాశం ఉందని సూచించారు. ఎగువ ప్రాంత రైతులు సాగునీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేయకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై సమగ్ర నివేదికను తయారు చేసి ఇవ్వాలని ఆర్డీవో నీటిపారుదల శాఖ డీఈఈకి సూచించారు. రైతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ఐదు రోజుల్లో రైతులతో సమావేశం నిర్వహిస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారు. దీంతో రైతులు శాంతించి అక్కడ నుంచి వెనుదిరిగారు.

కార్యక్రమంలో చందక జగదీష్‌కుమార్, వంజరాపు ఈశ్వరరావు, గురు బిల్లి అప్పలనాయుడు, అల్లు శ్రీరామమూర్తి, బొత్స రఘు తదితరులు పాల్గొన్నారు.

రావివలసకు బోల్‌భం భక్తులు

- ఒడిశా నుంచి కాలినడకన రాక

- ఎండల మల్లన్నకు ప్రత్యేక పూజలు

టెక్కలి : శ్రావణ సోమవారం నాడు శైవక్షేత్రం రావివలస ఎండలమల్లిఖార్జునస్వామి ఆలయం బోల్.. భోం భక్తులతో కిటకిటలాడింది. ఒడిశాలోని గజపతి, గంజాం తదితర జిల్లాల ప్రాంతాలకు చెందిన వీరు కాలినడకన కాశీ కావుడ్లతో జలాలు, కొబ్బరికాయలను తెచ్చి ఎండలమల్లన్నకు అభిషేకం నిర్వహించారు. ఎండలమల్లన్న ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. వేకువజాము నుంచి సాయంత్రం వరకు కాలినడకన బోల్.. భోం భక్తులు వస్తూ పూజలు చేశారు.



ఒడిశా నుంచి కాలినడకన వస్తున్న బోల్..భం భక్తులు

నేటినుంచి శిరస్త్రాణం తప్పనిసరి

● ప్రమాదాలు నిరోధించేందుకే అమలు

● ధరించకుంటే రూ.600 చెల్లించాల్సిందే

● రెండోసారి పట్టుబడితే కేసు నమోదు

(శ్రీకాకుళం, ఆంధ్రజ్యోతి)

శిరస్త్రాణం నేటినుంచి వాహనదారుడు తప్పనిసరిగా ధరించాలి. లేకుంటే జరిమానా తప్పదు. ఏడాదిన్నర క్రితం నుంచి శిరస్త్రాణం ధరింపు విషయమై రవాణాశాఖ



పలు ఉత్తర్వులను విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేకంగా మార్గదర్శకాలను జారీచేసింది. అయితే ఆదేశాల అమలులో కాస్తంత మినహాయింపునిచ్చారు. ఇక ఆ మినహాయింపులకు కాలం చెల్లిపోయింది. డీజీపీ సాంబశివరావు జిల్లాలో సంభవిస్తున్న రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. వీటిని నిరోధించాలంటూ ఎస్పీ త్రివిక్రమవర్మకు ఆదేశించారు. దీంతో ఆగస్టు ఒకటి నుంచి హెల్మెట్ వినియోగం తప్పనిసరని ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో వాహనతనిఖీలు నేటినుంచి ముమ్మరం కానున్నాయి. హెల్మెట్ ధరించకుంటే రూ.600 అపరాధరుసుం విధిస్తారు. ఇప్పటికే ఈ విషయం జిల్లా అంతటా వ్యాపించింది. దీంతో వాహనదారులు హెల్మెట్లను కొనుగోలుచేస్తున్నారు.

● రోడ్డు రవాణా కమిటీ నిర్ణయం మేరకే: ఎస్పీ త్రివిక్రమవర్మ



గత నెలలో నిర్వహించిన రోడ్డు రవాణా కమిటీ సమావేశంలో హెల్మెట్ ధారణ విషయమై నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు ఆగస్టు ఒకటి నుంచి వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాల్సిందే. లేకుంటే రూ.600 అపరాధరుసుం చెల్లించాలి. రెండోసారి కూడా పట్టుబడితే కేసులు నమోదు చేస్తాం. వాహన తనిఖీలు పోలీసులు, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా నిర్వహిస్తారు. ప్రాణాలు ముఖ్యమన్నది వాహనదారులు గుర్తించి శిరస్త్రాణాన్ని ధరించాలి.

సంస్కృతి, సంప్రదాయాలపై అధ్యయనం చేయండి

● విద్యార్థులకు జేసీ చక్రధరబాబు సూచన

కలెక్టరేట్ : సంస్కృతి, సంప్రదాయాలపై అధ్యయనం అవశ్యకమని జేసీ కేవీఎన్ చక్రధరబాబు అన్నారు. సోమవారం ఆయన అనంతపురం స్థితిగతులు తెలుసుకునేందుకు జిల్లా నుంచి వెళ్తున్న విద్యార్థులకు వీడ్కోలు పలికారు. వీరి బస్సుకు కలెక్టరేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసీ ఆ విద్యార్థులతో ముచ్చటించారు. పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతపురంలో నీటి వనరులు, వర్షపాతం తక్కువగా ఉంటుందన్నారు. అక్కడి రైతులు వ్యవసాయం విధానం, పండించే పంటలపై అవగాహన పెంచుకోవాలను సూచించారు. ఆ విధానాలను మన జిల్లా రైతులకు తెలియజేయాలన్నారు. వెంకటగిరి, లేపాక్షి ప్రాంతాలు చేనేతకు ప్రసిద్ధి కల్గి ఉన్నాయని, మన జిల్లాలో పొందూరు ఖాదీ ప్రత్యేకతను



అధ్యయనంపై విద్యార్థినులకు వివరిస్తున్న జేసీ చక్రధర్‌బాబు

వారికి తెలియజేసి అక్కడ చేనేత ప్రసిద్ధికి మన జిల్లాలో కూడా అభివృద్ధి చేసే విధంగా విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ యాత్ర ద్వారా మంచి ఫలితాలు వస్తే మరిన్ని అధ్యయనాలు చేయడానికి యువతకు అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేసీ-2 పి.రజినీకాంతరావు, సెట్‌శ్రీ సీఈవో పి.ప్రసాదరావు, జిల్లా పర్యాటక అధికారి ఎన్.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న జేసీ

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఆమదాలవలస రూరల్ : పురపాలకసంఘ పరిధిలో 18వవార్డు బొడ్డేపల్లిపేటలో ఉన్న 33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులు చేపట్టనున్న సందర్భంగా మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటవరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ వేంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఉన్న 3.5 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో రూ.80 లక్షలతో కొనుగోలు చేసిన 5 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను అమర్చనున్నందున ఈ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఈ అసౌకర్యాన్ని ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు.

డిగ్రీ కళాశాల మంజూరు చేయరూ..!

● సరుబుజ్జిలి పరిధి విద్యార్థుల ఆవేదన ● సుదూర ప్రాంతాలకు వెళ్లలేక అవస్థలు ● అర్ధాంతరంగా ముగుస్తున్న చదువులు

డిగ్రీ చదవాలంటే అక్కడి విద్యార్థులు నానా అవస్థలు పడి బస్సుల్లో సుదూర ప్రయాణం చేయాల్సిందే.. సమయం వృథా కావాల్సిందే.. వ్యయప్రయాసలు పడాల్సిందే.. స్థానికంగా కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్న విద్యార్థులు.. పట్టించుకోని పాలకులు.. ఇదీ సరుబుజ్జిలి మండల పరిధి విద్యార్థుల పరిస్థితి.

సరుబుజ్జిలి: మండల కేంద్రంలో గల సరుబుజ్జిలి జంక్షన్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పలువురు విద్యా ర్థులు కోరుతున్నారు. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో సుదూర ప్రాంతాలైన ఆమదాల వలస, శ్రీకాకుళం, హిరమండలం, పాలకొండ వెళ్లాల్సి వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నాలుగు పట్టణాలకు మధ్యస్థంగా ఉన్న సరుబుజ్జిలి మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. బాలికలు సుదూర ప్రాం తాలకు బస్సుల్లో ప్రయాణం చేయలేక అర్థాంత రంగా చదువులను ముగించేస్తున్నారు. పాలకులు, అధికా రులు స్పందించి సరుబుజ్జిలి జంక్షన్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పలువురు విద్యా ర్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

● రాకపోకలకు ఇబ్బంది



మండల కేంద్రంలో గల సరుబుజ్జిలి జంక్షన్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో పై చదువుల కోసం సుదూర ప్రాంతాలైన ఆమదాలవలస, శ్రీకాకుళం, హిరమండలం, పాలకొండ వెళ్లాల్సి వస్తోంది. బస్సుల రద్దీగా ఉండడంతో రాకపోకలు సాగించేందుకు చాలా ఇబ్బంది పడుతున్నాం.

- బగాది ఢిల్లేశ్వరి, డిగ్రీ విద్యార్థిని, సరుబుజ్జిలి

● పాలకులు స్పందించండి



ఆడ పిల్లలను సుదూర ప్రాంతాలకు పంపించాలంటే భయపడాల్సి వస్తోంది. దూర ప్రాంతాలకు బస్సుల్లో ప్రయాణం చేయలేక అర్థాంతరంగా చదువులను ఆపివేస్తున్నారు. పాలకులు, అధికారులు స్పందించి సరుబుజ్జిలి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి.

- కె.హర్షవర్ధన్, సరుబుజ్జిలి

టీడీపీతోనే బడుగులకు న్యాయం



లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న దృశ్యం

పొందూరు : తెలుగుదేశం ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రంలో బడుగు, బలహీనవర్గాలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని పీఏసీఎస్ అధ్యక్షుడు కూన సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు సీహెచ్ రామ్మోహన్, ఏఎంసీ ఛైర్మన్ అన్నెపు రాము అన్నారు. సోమవారం మండలం కింతలి గ్రామంలో యాదవులకు (గొర్రె కాపరులకు) గొర్రె యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 50 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ప్రభుతం మంజూరు చేసిన రూ.5,100 విలువచేసే గొర్రెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి.గణపతి, ఎంపీటీసీ వెంకటరమణ, నాయకులు హనుమంతురావు రామారావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పేదలకు అండ

ఆమదాలవలస రూరల్ : చంద్రన్న బీమా కుటుంబ పెద్దదిక్కును కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత అన్నారు. సోమవారం తోటాడ గ్రామంలో ఇటీవల మృతి చెందిన గోరింట అసిరినాయుడు కుటుంబసభ్యులు గోరింట జనార్థనమ్మకు తక్షణ సాయంగా రూ.5 వేలును స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమానికి చంద్రబాబు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. జన్మభూమి కమిటీ సభ్యులు తమ్మినేని చంద్రశేఖర్, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం.ఎ.హబీబ్, వెలుగు ఏపీఎం జి.నారాయణ రావు, బీమామిత్ర టి.ధనలక్ష్మి, హనుమంతు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపుల నివారణకు సహకరించండి

బూర్జ: గ్రామాల్లో మద్యం బెల్టు షాపులను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు గ్రామస్థాయి అధికారులు సహకరించాలని ఎక్సైజ్ ఎస్ఐ కూర్మారావు తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌వోలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో మారుమూల ప్రదేశాల్లో మద్యం అమ్మకాలు చేపట్టినట్టయితే తమ శాఖకు సమాచారం అందించాలన్నారు. దీనిపై ప్రత్యేక కాల్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

జియో ట్యాగింగ్‌కు సహకరించండి

పొందూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆస్తుల జియోట్యాగింగ్‌కు ప్రజలు సహకరించాలని మేజర్‌పంచాయతీ ఈఓ మోహన్ బాబు కోరారు. పీఆర్ఐఎస్ లో భాగంగా పంచాయతీలలో ప్రభుత్వ, పంచాయతీ, ప్రైవేట్ వ్యక్తుల ఆస్తులు జియోట్యాగింగ్ నిర్వహిస్తున్నామని, గ్రామస్థులు అవసరమైన పత్రాలు అందించి సహకరించాలని అన్నారు.

సరుబుజ్జిలి : మండలంలో గల 21 గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్న జియోట్యాగింగ్‌కు ప్రజలందరూ సహకరించాలని ఈవోపీఆర్డీ యం.విజయభాస్కర్ అన్నారు. మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం విలేఖర్లతో మాట్లాడుతూ గ్రామాలలో ఇళ్లు డ్రైనేజీలు, మురికి గుంటలు అన్నీ జియోట్యాగింగ్ చేస్తామన్నారు. సోమవారం షళంత్రి, కొత్తకోట, సరుబుజ్జిలి, విజయరాంపురం, మతలబుపేట, పంచాయతీలలో ట్యాగింగ్ చేశామన్నారు.

26 మంది ఉపాధ్యాయులకు బదిలీ

పొందూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న 26 మంది ఉపాధ్యాయులకు బదిలీ అయింది. వారు సోమవారం విధులనుంచి రిలీవ్ అయ్యారు. హెచ్ఎం ఈదుల గోవిందరావుతో పాటు మిగిలిన ఉపాధ్యాయులు వివిధ పాఠశాలకు బదిలీపై వెళుతున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గోవిందరావును ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు.

గ్రామ కార్యదర్శిపై కుక్క దాడి

పొందూరు : మండలం కొంచాడ పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావుపై సోమవారం కుక్క దాడి చేయడంతో గాయపడ్డాడు. గ్రామంలో పీఆర్ఎస్ఐ సర్వేను నిర్వహిస్తుండగా ఒక్కసారిగా కుక్క దాడి చేసి గాయపరిచింది. వెంటనే గ్రామస్థులు, ఈవోపీఆర్డీ సత్యనారాయణలు ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు.

కోడిపిల్లలను సద్వినియోగం చేసుకోండి



కోడిపిల్లలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పెద్దపేట (బూర్జ): రైతుక్లబ్ సభ్యులు ప్రభుత్వం అందజేస్తున్న కోడి పిల్లలను సద్వినియోగం చేసుకోవాలని పశుసం వర్ధక శాఖ డీడీ సుదర్శనరావు తెలిపారు. సోమవారం పెద్దపేట మండలంలో ఆదిమ గిరిజన కుటుంబాలకు వెలుగు ఆధ్వర్యంలో కోడి పిల్లలు పంపిణీ చేశారు. సోమవారం పెద్దపేట ఆర్ఫ్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో 35మందికి ఒక్కొక్కరికి 45 గిరిరాజా జాతికి చెందిన కోడి పిల్లలను పంపిణీ చేసి మాట్లాడారు. ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ప్రభుత్వం అందజేస్తున్న ఈ కోడి పిల్లల యూనిట్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోడిపిల్లలను పెంచుకునేందుకు మెస్‌లు, నీటి తొట్టెలు, మేత తొట్టెలను అందజేస్తున్నట్టు చెప్పారు. ఈ కోడిపిల్లలు బతికేలా లబ్ధిదా రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్ర మంలో పశు వైద్యాధికారి జ్యోత్స్న, ఆర్ఫ్ కో ఆర్డినేటర్ శంకరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాహనాలకు వేలంపాట

పొందూరు : మండల కేంద్రంలో ఎక్సైజ్ స్టేషన్‌లో సోమవారం వాహనాలకు వేలంపాట నిర్వహించారు. ఉదయం 11 గంటలకు నిర్వహించిన ఈ వేలం పాటలో నలుగురు వ్యక్తులు పాల్గొన్నారు. సీఐ బేగం ఆధ్వర్యంలో నిర్వహించిన పాటలో ఆటోలు రెండు రూ.3500 చొప్పున, టీవీఎస్ వాహనాలు 3 రూ.1000 చొప్పున పాటదారులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



వేలంపాట నిర్వహిస్తున్న సీఐ

లక్ష సంతకాల సేకరణకు శ్రీకారం

పరివర్తన్ ట్రస్టు కన్వీనర్ రవికుమార్



మాట్లాడుతున్న చింతాడ రవికుమార్

ఆమదాలవలస : మూతపడ్డ సహకార సుగర్ ఫ్యాక్టరీని తెరిపించే దిశగా కోఆపరేటివ్ సొసైటీ పరిధిలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పరివర్తన్ ట్రస్టు కన్వీనర్ డాక్టర్ చింతాడ రవికుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫ్యాక్టరీ సాధనకు ప్రచురించిన కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేపట్టామని తెలిపారు. ఇప్పటికే మండలంతో పాటు సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు, శ్రీకాకుళం, గార, నరసన్నపేట మండలాలలో అనేక గ్రామాలలో తిరిగి కరపత్రాల పంపిణీ చేపట్టామని ఫ్యాక్టరీ మూతపడ టానికి దాగిఉన్న నిజాలను రైతులకు తెలియజేస్తు న్నామని అన్నారు. లక్ష సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టామని, మూతపడిన ఫ్యాక్టరీని రైతుల ఆధ్వర్యంలో కో ఆపరేటివ్ సొసైటీలో సాధించే లక్ష్యం దిశగా పోరాటం చేయడం తమ కర్తవ్యమని తెలిపారు.

ఇప్పటికే రైతుల, ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. ఈ పోరాటంలో సహకరిస్తున్న అన్ని సంఘాలను కలిసి వారి సలహాలు, సూచనలు ముందుకు సాగుతామన్నారు రైతులతో కలిసి ఫ్యాక్టరీని తెరిపించేందుకు ఉద్య మానికి కూడా సిద్ధమన్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతి నిధులు తక్షణమే స్పందించి కో ఆపరేటివ్ సొసైటీకి అప్పగించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతాడ రఘు, కె.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎంఆర్ వ్యాక్సిన్

వైద్య సిబ్బందితో అవగాహన ర్యాలీ



వ్యాక్సిన్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సరుబుజ్జిలి : మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు డా. యస్.వి.రాజేష్ హాజరై సోమవారం సిబ్బందికి ఎంఆర్ వ్యాక్సిన్ పై అవగాహన కల్పించారు. తొలుత సిబ్బందితో పీహెచ్‌సీ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పీహెచ్‌సీలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరై మాట్లాడారు. ఎంఆర్ వ్యాక్సిన్ సిబ్బంది గ్రామాలలో పిల్లలకు వేసేటప్పుడు సమయపాలన విధిగా పాటించాలన్నారు. తొమ్మిది నెలలనుండి 15 ఏళ్ళు వయసు లోపువారికి మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయాలన్నారు. ఈకార్యక్రమంలో సీహెచ్ఓ యస్ పద్మ, సూపర్ వైజర్లు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

పొందూరు : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం నుంచి తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ వేస్తున్నట్లు తాడివలసపీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ పి.రామతులసి తెలిపారు. సోమవారం ఈ మేరకు మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్య సిబ్బందికి పాఠశాలల యాజమాన్యాలు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

‘ఎస్సీ కార్పొరేషను విలీనం చేయడం అన్యాయం’

కలెక్టరేట్: ఎస్సీ కార్పొరేషన్‌ను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో విలీనం చేయటం సరికాదని ఎచ్చెర్ల మండల ఎస్సీ, ఎస్టీ సంఘ అధ్యక్షుడు యండ రాంబాబు ప్రకటనలో పేర్కొన్నారు. ఇలా విలీనం చేయడం వల్ల ఎస్టీలకు తీరని అన్యాయం జరగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ కార్పొరేషన్‌ను విలీనం చేయటం వారి ఆర్థి కాభివృద్ధిపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం అన్యాయమన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు చర్యలు

ఎచ్చెర్ల: మండలంలో పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు స్థానిక టీటీడీసీలో వెలుగు సిబ్బంది, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అనేక విషయాలపై చర్చించారు. ఉపాధి హామీ పథకం, పశుసంవర్ధకశాఖ కన్వర్జెన్సీలో భాగంగా పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సమావేశంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ డాక్టర్ జి.సురేష్‌కుమార్, డాక్టర్ ఆర్.అనుపమ, వెలుగు ఏపీఎం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ ఉన్నా... సౌకర్యాలు సున్నా!

● చాలని తరగతి గదులు ● సరైన రోడ్డు లేక అవస్థలు
● ఇదీ ఎచ్చెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల దుస్థితి


వరండాలపై చదువుకుంటున్న విద్యార్థులు

ఎచ్చెర్ల: నాలుగైదు మండలాల నుంచి విద్యార్థులు ఆ కళాశాలలో చదువుకునేందుకు క్యూ కడుతున్నారు. ఉత్తమ ఫలితాలు సాధిస్తూ జిల్లాలో ఓ ప్రత్యేకతను సంతరించుకుంది ఆ కళాశాల. 550 మంది విద్యార్థినీ విద్యార్థులతో కళకళలాడుతుంటుంది. అన్ని విషయాల్లో బాగున్నా, ఆ కళాశాలలో అసౌకర్యాలు రాజ్యమేలుతున్నాయి. ఇదీ ఎచ్చెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల దుస్థితి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వెనుక భాగాన వున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సరైన రోడ్డు సౌకర్యం లేదు. వర్షాకాలంలో తరగతులకు హాజరుకావడానికి విద్యార్థులు అపసోపాలు పడుతున్నారు. కళాశాలలో మొత్తం 550 మంది వరకు విద్యార్థులు ఉన్నారు. ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, జి.సిగడాం, పొందూరు మండలాలకు చెందిన విద్యార్థులు ఈ కళాశాలలో చదువుకుంటున్నారు. ఈ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ గ్రూపులు వున్నాయి. తరగతుల నిర్వహణకు ఎనిమిది గదులు, ప్రాక్టికల్స్ నిర్వహణకు నాలుగు ల్యాబ్‌లకు వేర్వేరుగా గదులు అవసరం. అయితే ఈ కళాశాలలో కేవలం 8 గదులు మాత్రమే ఉన్నాయి. దీంతో తరగతుల నిర్వహణ, ప్రాక్టికల్స్ చేయడానికి ఇబ్బందిగా తయారైంది, ఫలితాల సాధన వరకు బాగానే వున్నా, వసతి సమస్య ఈ కళాశాలను వేధిస్తోంది. ఇంగ్లీష్, తెలుగు, ఫిజిక్స్ సబ్జెక్ట్‌లకు రెగ్యులర్ అధ్యాపకులు లేక, కాంట్రాక్ట్ సిబ్బందితో పాఠాలు చెప్పిస్తున్నారు. ఈ కళాశాలకు ప్రధానంగా మరుగుదొడ్ల సమస్య వుంది. కళాశాల సిబ్బంది ద్విచక్ర వాహనాలు, విద్యార్థుల సైకిళ్ల నిలపడానికి వీలుగా నిర్మించిన పార్కింగ్ షెడ్ అసంపూర్తిగానే వుంది.


జూనియర్ కళాశాలకు వెళ్లే రోడ్డు ఇదే


అసంపూర్తిగా పార్కింగ్ షెడ్

అధికారులకు నివేదించాం



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇబ్బందులను ఉన్నతాధికారులకు నివేదించాం. రోడ్డు సౌకర్యం కల్పిస్తే చాలా వరకు సమస్యలు పరిష్కారమవుతాయి. తరగతి గదుల సమస్య కూడా ఉంది.

- గురుగుబెల్లి దామోదరరావు, ప్రిన్సిపాల్

చిన కొంగరాంలో అగ్ని ప్రమాదం


అగ్ని ఆహుతైన ఇళ్లును పరిశీలిస్తున్న రెవెన్యూ పరిశీలకులు

కొంగరాం(ఎచ్చెర్ల): మండలం కొంగరాం పంచాయతీ చిన కొంగరాం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన నక్క కృష్ణ, వరలక్ష్మి, లక్ష్మిలకు చెందిన మూడు ఇళ్లు దగ్ధమయ్యాయి. తిండి గింజలు, బట్టలు అగ్నికి ఆహుతయ్యాయి. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ పరిశీలకులు కూన వైకుంఠరావు సంఘటనా స్థలాన్ని సందర్శించి నష్టాన్ని అంచనా వేశారు. బాధిత కుటుంబాలకు పక్కా ఇళ్లు మంజూరుకు కృషి చేస్తామన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

లావేరు : ఎచ్చెర్ల శివాని కాలేజీలో ఆగస్టు 5న నిర్వహించనున్న జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాబ్ మేనేజర్ ఎన్.గోవిందరావు తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎం.కిరణ్‌కుమార్‌తో ఈ విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి, ఆపై విద్యార్హత ఉండి 18-36 ఏళ్లలోపు వయసు ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు అర్హులన్నారు. సాఫ్ట్‌వేర్, మార్కెటింగ్, సెక్యూరిటీ గార్డు, మొబైల్ సరీస్ తదితర రంగాల్లో ఉద్యోగావకాశాలు కల్పించనున్నామని ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు అక్కడే నియామక పత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఈయనతో పాటు ఏపీవో ఎం.శ్రీనివాసనాయుడు, జిల్లా జాబ్ ప్రతినిధి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అకడమిక్ బ్లాక్‌కు కరెంట్ కష్టాలు

ఎచ్చెర్ల: స్థానిక బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో అకడమిక్ బ్లాక్‌కు రెండు రోజులుగా విద్యుత్ సరఫరా లేదని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.తులసీరావు దృష్టికి సోమవారం వారు తీసుకొచ్చారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో తరగతుల నిర్వహణకు ఇబ్బందిగా ఉందని రిజిస్ట్రార్‌కు వివరించారు. అలాగే హాస్టల్‌కు వెళ్లే దారిలో విద్యుత్‌దీపాలు వెలగడం లేదని, రాత్రులు ఇబ్బందులు పడుతున్నామని ఆయన తెలిపారు. రిజిస్ట్రార్ స్పందించి ట్రాన్స్‌కో అధికారులతో మాట్లాడి అకడమిక్ బ్లాక్‌కు విద్యుత్ సమస్య పరిష్కరించాలని ఆయన కోరారు.

నేడు ర్యాగింగ్ నిరోధక అవగాహన సదస్సు

స్థానిక బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో ర్యాగింగ్ నిరోధక అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.చిరంజీవులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ డాక్టర్ త్రివిక్రమవర్మ, ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ జి.నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.తులసీరావు, న్యాయ సేవాధికార సంస్థ ప్రతినిధులు హాజరవుతారని ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.

కొత్తదిబ్బలపాలెం వరకు బస్సు నడపండి

డి.మత్స్యలేశం(ఎచ్చెర్ల): మండలం డి.మత్స్యలేశం పంచాయతీ కొత్తదిబ్బలపాలెం వరకు ఆర్టీసీ బస్సులను నడపాలని సర్పంచ్ మూగి మంగమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మూగి కొర్లయ్యలు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. శ్రీకాకుళం పాతబస్టాండ్ నుంచి పొన్నాడ బ్రిడ్జి మీదుగా డి.మత్స్యలేశం వరకు నడుపుతున్న ఆర్టీసీ బస్సును కొత్తదిబ్బలపాలెం వరకు నడిపేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ ప్రకటనలో కోరారు.

'ధర్మాన' వ్యాఖ్యలు అర్థరహితం

ఎచ్చెర్ల: మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యలు అర్థరహితమని జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, ఎంపీపీ బీవీ రమణారెడ్డి అన్నారు. ఎచ్చెర్లలో సోమవారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడుపై ధర్మాన చేసిన విమర్శలను ఖండించారు. అవినీతి ఆరోపణలపై జైలు జీవితాన్ని అనుభవించిన నాయకుడు స్థాపించిన పార్టీలోని ధర్మాన అవినీతి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మెండ రాజారావు, డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు బోర సాయిరాం, ఏఎంసీ మాజీ ఛైర్మన్ జీరు రామారావు, ఏఎంసీ డైక్టర్‌లు కొత్తకోట సురేంద్ర, బోర వెంకటరావు, సర్పంచ్‌లు గొలివి గోవిందరావు, మాజీ సర్పంచ్ తంగి మల్లేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్డుడు మూగి కొర్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి కమిటీలతో ప్రజాసంక్షేమం



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

రణస్థలం : ప్రజాసంక్షేమానికి జన్మభూమి కమిటీలు దోహదపడుతున్నాయని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి కాదని ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్, వైఎస్ ఎంపీపీ దుమ్ము అశోక్‌కుమార్, డీజీఎం ఆనందరావు అన్నారు. సోమవారం వారు స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు అహర్నిషలు కృషి చేస్తుంటే, అది చూసి ఓర్వలేక వైసీపీ నేతలు విమర్శంచడం మంచి సంస్కృతి కాదన్నారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో ప్రజాధనాన్ని దోచుకొని, ఆ పార్టీని వీడి వైసీపీలోకి చేరిన మీకు క్రమశిక్షణకు మారుపేరైన చంద్రబాబును విమర్శించే అర్హత లేదని వారు విమర్శించారు. ప్రజలకు, అధికారుల మధ్య వారదిగా పనిచేస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న జన్మభూమి కమిటీలను విమర్శించడం దెయ్యాలు వేధాలను వల్లించినట్టుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తెల్లరేషన్‌కార్డు, గ్యాస్ కనెక్షన్, పింఛన్లను పార్టీలకు అతీతంగా అందజేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకారావు, లంక ప్రభ, మజ్జి రమేష్, బాలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

తెలుగు దేశం పార్టీ బలోపేతానికి ప్రతి టీడీపీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఎంపీపీ గొర్లె విజయ్‌కుమార్, దుమ్ము అశోక్‌కుమార్, కనకారవు అన్నారు. బూత్ కమిటీల వల్ల గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయవచ్చని వారు స్పష్టం చేశారు. 100 ఓట్లుకు ఒక కమిటీని ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

చంద్రన్న బీమా అందజేత


లావేరులో చంద్రన్నబీమాను అందజేస్తున్న దృశ్యం


అజ్జరాం(ఎచ్చెర్ల): మండలం అజ్జరాం పంచాయతీ చిన అజ్జరాం గ్రామానికి చెందిన చాట్ల సూరమ్మ ఇటీవల మృతిచెందింది. మృతురాలు కోడలు చాట్ల మంగమ్మకు చంద్రన్న బీమా కింద తక్షణ సాయంగా రూ.5వేల నగదును సర్పంచ్ బోర శ్రీనివాసరావు సోమవారం అందజేశారు. మిగిలిన పరిహారం బాంక్ ద్వారా అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 31 ఎచ్చెర్ల 8- నగదును అందజేస్తున్న సర్పంచ్ శ్రీనివాసరావు

లావేరు : మండలం గుమ్మడాంకు చెందిన మహంతి పార్వతి ఇటీవల వల సహజమరణం చెందింది. ఆమె భర్త నర్శింగరావుకు చంద్రన్నబీమా పథకంలో భాగంగా రూ. 5వేలు నగదును సోమవారం ఎం.సురేష్ చేతులమీదుగా అందజేశారు. మిగిలిన పరిహారం బాంక్ ద్వారా అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బీవీ సుబ్బయ్యానాయుడు, ఎంపీపీప్రతినిధి మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ ప్రతినిధి పిన్నింటి మధుబాబు, బీమా మిత్రా ఎస్.రాధ పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో సంపూర్ణ రక్షణ

లావేరు : ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఎల్.లావణ్య అన్నారు. స్థానిక పాఠశాల, కళాశాల విద్యార్థులతో ఎంఆర్ వ్యాక్సిన్‌పై ప్రజల్లో అవగాహణ కల్పించేందుకు ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9నెలల నుండి 15ఏళ్ల వయసు పిల్లలు ఈ వ్యాక్సిన్ వేయించుకోవచ్చన్నారు. మంగళవారం ఈ వాక్సన్‌ను లావేరులో లాంచనంగా ప్రారంభించనున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పాతర్లపల్లి (రణస్థలం): ఎంఆర్ వ్యాక్సిన్ విధిగా చిన్నారులకు వేయించాలని డాక్టర్ కృష్ణచైతన్య అన్నారు. ఈ వ్యాక్సిన్‌పై ప్రజల్లో అవగహన కల్పించేందుకు సోమవారం పాతర్లపల్లి గ్రామంలో వైద్యసిబ్బంది ర్యాలీ నిర్వహించారు. నేటి నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.


పాతర్లపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నేడు జమ్ము అమ్మతల్లి ప్రతిష్ఠోత్సవం

జమ్ము (నరసన్నపేట) : మండలం జమ్ము గ్రామంలో మంగళవారం గ్రామ అమ్మతల్లి ప్రతిష్ఠోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించనున్నట్లు గ్రామ పురోహితులు మావుడూరి జగదీష్ ఒక ప్రకటనలో చెప్పారు. సత్యవరం రుత్వికులు బుచ్చిరామయ్య నేతృత్వంలో సుమారు 11 మంది బ్రాహ్మణుల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ప్రతిష్ఠోత్సవం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ రెడ్డి సంధ్య చెప్పారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం


అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బగ్గు

గొల్లలవలస(పోలాకి) : మండలంలోని గొల్లలవలసలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారిస్తుందన్నారు. చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టిహారం అందించాలనే లక్ష్యంతోనే 'అన్నఅమృతహస్తం' వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పంచిరెడ్డి లచ్చెమ్మ, అభివృద్ధి కమిటీ సభ్యుడు పంచిరెడ్డి సింహాచలం, పంగ శ్రీనివాసరావు, మెండ రాజులు, టీడీపీ నాయకులు బైరిబాస్కరరావు, తమ్మినాన భూషణరావు, రోణంకి కృష్ణంనాయుడు, గొండురామన్న, తోటాడ నుండి తర్ర అప్పలనాయుడు, మద్ది భాస్కరరావు, అంగన్‌వాడీ కేంద్ర పీఓ అనంతలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.

భయాందోళనలో పొన్నానపేట ప్రజలు

● సీసాలు, రాళ్లతో గుర్తు తెలియని వ్యక్తుల దాడులు

నరసన్నపేట: జమ్ము పంచాయతీ పొన్నానపేట గ్రామంలో రాత్రి ఏడుగంటల నుంచి గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు, సీసాలతో దాడులు చేస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమ వారం రాత్రి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలోకి చొరబడి గాజు సీసాలతో దాడులు చేశారని గ్రామస్థులు చెప్పారు. గత వారం రోజులగా రాత్రి సమయంలో రాళ్లతో దాడులు చేస్తూ మహిళలను భయాందోళనకు గురిచేస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. తిలారు రైల్వేస్టేషన్‌కు సమీపంలోగల రావాడపేట, దశుమంతుపురం, రాయిపాడు, టెక్కలిపాడు, తిలారుఆర్‌ఎస్, తిలారు, గవరంపేట గ్రామాల్లో రోజూ ఇదేతంతు జరుగుతుందని గ్రామస్థులు చెబుతున్నారు. ఆయా గ్రామాల్లో పోలీసులు పహారా చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కోడి గుడ్లుకు రంగుల మార్కులు


రంగులు ముద్రించిన కోడిగుడ్లు

సారవకోట : మధ్యాహ్న భోజన పథకం కోసం సరఫరా చేసిన కోడి గుడ్లుకు పైన రంగుల మార్కులు వేసి పాఠశాలలకు సరఫరా చేస్తున్నారు. కోడిగుడ్లపై ఎండీఎం, ఐసీడీఎస్ ముద్ర వేసి మధ్యలో ఏపి అని వ్రాసిన ముద్రను వేసి సరఫరా చేస్తున్నారు. ఒక్కో వారానికి ఒక్కో రంగుతో కూడిన ముద్రలు వేసిన కోడి గుడ్లు విద్యార్థులకు పెట్టాలి. నెలకు నాలుగు వారాలు పెడితే నాలుగు రంగులు, ఐదు వారాలు పెడితే ఐదు రంగులతో ముద్రలు వేసి సరఫరా చేస్తున్నారు. వారానికి ఒక రంగు కోడి గుడ్లు వాడాలి. అవి మిగిలితే రెండో వారం వాడకూడదని సమాచారం. విద్యార్థులకు సరఫరా చేసిన కోడి గుడ్లు స్వచ్ఛమైనవిగా ఉండాలని ప్రభుత్వం భావించి ఈ విధానం అమలు చేస్తుంది.

దళితులపై వివక్ష తగదు


మాట్లాడుతున్న తహసీల్దార్ రామారావు

పోలాకి: గ్రామీణ ప్రాంతాల్లో దళితుల పట్ల ఆచార వ్యవహారాల్లో కుల వివక్షత చూపవద్దని తహసీల్దార్ జెన్ని రామారావు అన్నారు. సోమ వారం దీర్ఘాశి ఎస్సీ కాలనీలో మానవహక్కుల దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ కులస్థులకు గ్రామాల్లో ఏ విధమైన బేధాభిప్రాయాలతో చూడకూడదన్నారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో మా పిల్లలు దూరంగా ఉండాలని ఇతర కులస్థులు అంటున్నారని ఫిర్యాదు చేశారు. స్పందించిన తహసీల్దార్ వారిపై విచారణ జరపాలని వీఆర్వో ప్రమీళను ఆదేశించారు. అదేవిధంగా ఎస్సీలకు కొత్తచెరువు గట్టుపైన మొక్కలు నాటి వాటిని సంరక్షించుకునేందుకు అనుమతి ఇవ్వాలని శిర్ల తంబయ్య వినతి సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పల్లిసూరిబాబు, ఆర్ఐ ఢిల్లీశ్వరరావు, ఎంపీటీసీ మెండ శ్రీను, మాజీ ఎంపీటీసీ మెండ ప్రసాద్, వీర్వోలు ప్రమీళ, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ


సారవకోట, పోలాకిలో వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సారవకోట : నేటి నుంచి వేయనున్న మీజిల్స్-రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్‌పై సారవకోటలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి తాడేల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆశా వర్కర్లకు, ఏఎన్ఎంలకు అవగాహన కల్పించారు. 9నెలల పిల్లల నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రామకృష్ణ, గిరిధర్, భువనేశ్వరరావు, మణి ప్రసాద్, పీహెచ్ఎన్ మణిమాల, హెచ్ఈ సింహాచలం, హెచ్‌వీలు లలితాంబ, హేమలత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

గుప్పెడుపేట(పోలాకి) : ఎంఆర్ వాక్సిన్‌పై గుప్పెడుపేట ఆరోగ్య కేంద్ర సిబ్బంది సోమవారం పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి బలగ మురళీ మాట్లాడుతూ నేటి నుంచి ఐదు వారాల పాటు వాక్సిన్ వేస్తామన్నారు. 7వేల మంది విద్యార్థులకు 60 పాఠశాలల్లో మూడు బృందాలు గ్రామాల్లో వ్యాక్సిన్ వేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమంలో విస్తరణాధికారి నల్లి రవికుమార్, నారాయణమ్మ, ధనలక్ష్మి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నరసన్నపేట: ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు రూబెల్లా, తట్టు నివారణకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలని జడ్పీటీసీ చింతు శకుంతల సూచించారు. సోమవారం దేశవానిపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, హెచ్ఎం టి. సాంబమూర్తి, గుప్పిడి పేట పీహెచ్‌సీ వైద్యులు బలగ మురళీ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు జనార్దనరావు

ఎమ్మెల్యే బగ్గు


ముద్దాడ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కోడూరు(పోలాకి): జిల్లాకే ఆదర్శ ప్రధానోపాధ్యాయుడిగా జనార్దనరావు నిలుస్తారని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం కోడూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ముద్దాడ జనార్ధనరావు పదవీవిరమణ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఉపాధ్యాయ సంఘాలు, పలువురు ఉపాధ్యాయులు సన్మానసభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ పూర్వపు ఎంఈవోగా పనిచేసి పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దారని కొనియాడారు. అనంతరం జనార్దనరావు దంపతులను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘ నాయకుడు చింతాడ దిలీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తమ్మినాన భూషణరావు, కోటబొమ్మాళి ఎంపీపీ తర్ర రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ బైరి భాస్కరరావు, జడ్పీటీసీ గొండురామన్న, వసతి గృహసంక్షేమాధికారి బులుసు మోహనరావు, వంశధార ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు మిరియప్పల్లి వెంకటప్పలనాయుడు, సర్పంచ్ కరుకోల రమేష్‌బాబు, గొర్లెదాలయ్య, ఎంపీ డీవోలు విద్యాసాగర్, అలివేలు మంగమ్మ, ఎంఈఓలు శ్రీనివాసనాయక్, బమ్మిడి మాధవరావు, పార్టీ అధ్యక్షుడు కిల్లివేణు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

సారవకోట : బాలికా విద్యకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, దీనిలో భాగంగా బాలికలకు సైకిళ్లు పంపిణీ చేస్తోందని ఎంఈవో మడ్డు వెంకటరమణ తెలిపారు. మండలం చిన్నకిట్టాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20మంది విద్యార్థినులకు సోమవారం సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య లభిస్తుందని, పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక సౌకర్యాలు గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జి.మల్లేసు, టీడీపీ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి సాదు చిన్నికృష్ణంనాయుడు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు పొడ్డిని రత్నాలునాయుడు, టీడీపీ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి సురవరపు తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్‌కు అండగా ఉంటాం

నరసన్నపేట: నరసన్నపేట మిలీనియం క్లబ్ సేవలు మరింత విస్తరించేందుకు గాను లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అండగా ఉండాలని డైరెక్టర్ విజయకుమార్ రాజును స్థానిక లయన్స్‌క్లబ్ ప్రతినిధులు చింతు రామారావు, సదాశివుని కృష్ణ కోరారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సమావేశంలో వీరు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో జి.సత్యన్నారాయణ, మెండ యయాతీ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రతిభా పరీక్ష

బుడితి (సారవకోట) : సారవకోట మండలం బుడితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన ప్రతిభా పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్షకు 82మంది విద్యార్థులు హాజరయ్యారు. ధర్మాన తాతారావు జ్ఞాపకార్థం ఈ ప్రతిభా పరీక్ష హెచ్ఎం ఎం. సత్యనారాయణ నిర్వహించారు. ఈ పరీక్షలో సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన డి. కార్తీక్ ప్రథమ స్థానం పొందగా, బుడితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు టి. భార్గవి. ఎ. శరణ్యలు ద్వితీయ, తృతీయ స్థానాలు పొందారు. కన్సొలేషన్ బహుమతులను శ్రీముఖలింగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి యజ్ఞదీప్తి, బుడితి ఉన్నత పాఠశాల విద్యార్థి కవితలు సాధించారు. ప్రోత్సాహక బహుమతులు ప్రదానం కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నిక్కు రామారావు, ధర్మాన తాతారావు కుమార్తె దేవిక, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పిల్ల కాలువకు గండి


రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు

నరసన్నపేట: స్థానిక కంబకాయి జంక్షన్ సమీపంలో పిల్లకాలువను కొందరు ఆక్రమించి నీరు వెళ్లకుండా చేయడంతో నీటి ఉధృతికి సోమవారం గండి పడింది. దీంతో వరదనీరు కంబకాయి రహదారిపై ప్రవహిస్తుంది. దీంతో బీటీ రోడ్డు పలు ప్రాంతాల్లో దెబ్బతింది. కొందరు ఆక్రమణదారులు పిల్లకాలువను ఆక్రమించడంతో రోడ్లు పాడవుతున్నాయని వెంటనే ఆక్రమణలను తొలగించాలని కంబకాయి సర్పంచ్ పోగోటి ఉమామహేశ్వరి కోరారు.

త్రినాథరావు సేవలు మరువలేనివి

జలుమూరు: పంచాయతీ కార్యదర్శిగా త్రినాథరావు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని ఏఎంసీ చైర్మన్ వెలమల చంద్రభూషణరావు కొనియాడారు. మండలం వెంకటాపురం పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ పొందిన త్రినాథరావు దంపతులను సోమవారం సాయంత్రం మండల పరిషత్ సమావేశ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ త్రినాథరావును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన శివాలయాలు


పూజలు చేస్తున్న భక్తులు

సారవకోట : శ్రావణ మాసం సోమవారం పురస్కరించుకుని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాల్లో బారులుతీరి శివలింగాలను దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. సారవకోట ఉమాత్రైలోకేశ్వరస్వామి ఆలయం, బుడితి రామలింగేశ్వరస్వామి ఆలయం, అంగూరు కుంభేశ్వర స్వామి ఆలయం భక్తులతో శోభిల్లింది. మండలంలో ఉన్న శివాలయాలకు భక్తులు వెళ్ళి పూజలు చేశారు.

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు గతనెల 30న బుక్‌చేసిన వారికి, గతనెల 29న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు మంగళవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి - రారండోయ్ వేడుక చూద్దాం
రాజేశ్వరి - ఫిదా
శ్రీవెంకటేశ్వర - గౌతమ్‌నంద

నేడు ఆదివాసీ ఆరోగ్య కార్యక్రమం

సీతంపేట: ప్రభుత్వం ప్రకటించిన ఆదివాసీ ఆరోగ్య కార్యక్రమాన్ని మళ్లి ఆశ్రమ పాఠశాలల్లో మంగళవారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నామని, దీనిని విజయ వంతం చేయాలని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ తెలిపా రు. సోమవారం పీఎంఆర్‌సీలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బం దితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖతో పాటు ఐటీడీఏ, విద్యా శాఖ అధికారులు పాల్గొనాలని ఆదేశించారు. ఇందులో భాగంగా ఎంఆర్ వ్యాక్సిన్ వ్యాక్సిన్ వేయడంతోపాటు దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

38 రోజుల పాటు ఎంఆర్ వ్యాక్సిన్ ప్రోగ్రాం

● వైద్య ఆరోగ్య శాఖ ఏడీ సావిత్రి

సీతంపేట: రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నుంచి 38 రోజుల పాటు జిల్లాలో ఎంఆర్ వ్యాక్సిన్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.సావిత్రి అన్నారు. సీతంపేటలో ఎంఆర్ వ్యాక్సిన్ నిర్వహణ ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మిజిల్స్-రుబెల్లా వంటి ప్రాణాంతక వ్యాధులు తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు వచ్చే అవకాశం ఉందన్నారు. వీటి ని నియంత్రించేందుకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈసందర్భంగా ఏర్పాట్లపై ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్‌తో చర్చించారు. ఐటీడీఏ పరిధిలో 20 వేల మంది పిల్లలకు వ్యాక్సినేషన్ చేయించేదుకు చర్యలు తీసుకుంటున్నామని పీవో తెలిపారు. క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది పర్యటించి ప్రజలను చైతన్యం చేయించాలని సూచించారు. సీతంపేట మండలం మళ్లి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభిస్తున్నామన్నారు. కుసిమి పీహెచ్‌సీ, మళ్లి గురుకుల పాఠశాలను సందర్శించి సూచనలు, సలహాలు అందజేశారు. సామాజిక ఆసుపత్రి వైద్యాధికారులు, సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీడీ ఎం. రోజారాణి, డిప్యూటీ డీఎంహెచ్‌వో ఈఎన్‌వీ నరేష్‌కుమార్, వైద్యాధికారులు అభిషేక్, గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.


సీతంపేట: వ్యాక్సిన్‌పై పీవోతో చర్చిస్తున్న ఏడీ


వీరఘట్టం: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

తప్పనిసరిగా టీకా వేయించండి

భామిని: తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా ఎంఆర్ టీకాను వేయించాలని భామిని పీహెచ్‌సీ వైద్యాధికారి పణికుమార్ కోరారు. మంగళవారం నుంచి సెప్టెంబర్ 9 వరకు ఈ టీకాల కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి ఎంఆర్ వ్యాక్సిన్‌లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌వీ చామంతి,సావిత్రి, లక్ష్మణరావు, చిన్నబాబు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

వీరఘట్టం: ఎంఆర్ వ్యాక్సిన్‌పై సోమవారం మండల కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్.సూర్యకుమారి మాట్లాడుతూ.. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల వయసులోపు పిల్లలకు వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలన్నారు. ర్యాలీలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


భామినిలో అవగాహన ర్యాలీ

బ్యాంకు ఖాతాకు ఆధార్ సీడింగ్ తప్పనిసరి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

భామిని: ఉపాధి హామీ వేతనదారులు బ్యాంకు ఖాతాలకు ఆధార్ సీడింగ్ తప్పనిసరని, దీనికి సహకరించాలని ఎంపీడీవో నిమ్మల మాస కోరారు. సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వేతనదారులు బ్యాంకు ఖాతాలకు, ఆధార్‌కు పొంతన లేకపోవడంతో తాము చెల్లించిన సొమ్ము ఖాతాల్లో జమకావడం లేదన్నారు. దీనిపై మంగళవారం నుంచి 14వ తేదీ వరకు బ్యాంకు అధికారులు, బ్యాంకు ఖాతాకు, ఆధార్ సీడంగ్ చేస్తారన్నారు. మంగళవారం బత్తిలి, మనుమకొండల్లో బ్యాంకు అధికారులు వేతనదారుల ఖాతాలకు ఆధార్ సీడింగ్ చేసేందుకు వస్తారన్నారు. కార్యక్రమంలో ఏపీవో ఆర్.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పరిసరాలు పరిశుభ్రం

భామిని: పాఠశాల ఆవరణను సోమవారం హెచ్ఎం సోంబాబు ఆధ్వర్యంలో పరిశుభ్రం చేశారు. ఇటీవల కొద్దిపాటి వర్షం కురవ డంతో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తున్నామన్నారు. కాగా స్వాతంత్ర్య దినోత్సవం సమీపిస్తుండడంతో క్రీడాప్మైదానం కూడా వీలు న్నంతవరకు చదును చేసి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహి స్తామన్నారు.


ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగిస్తున్న విద్యార్థులు

ముమ్మరంగా పారిశుధ్య పనులు

పాలకొండ టౌన్: పట్టణంలో సోమవారం పారిశుధ్య పనులు ముమ్మరంగా చేపట్టారు. అడపాదడపా వర్షాలు కురుస్తుండడంతో కాలువల్లో పేరుకుపోయిన చెత్త చెదారాలను తొలగించేందుకు కమిషనర్ పి.బాలాజీప్రసాద్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ప్రధాన వీధులతో పాటు కాలనీల్లోని కాలువల్లో పూడికలు తొలగించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.


పనులు పరిశీలిస్తున్న కమిషనర్

ఖాళీ స్థలానికి నెంబర్ కేటాయింపు

పాలకొండ టౌన్: పట్టణంలోని ఇళ్లతో పాటు ఖాళీ స్థలాలకు నెంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా సోమవారం హైదరాబాద్ నుంచి నుంచి ప్రాపర్టీ సర్వే నిమిత్తం మున్సిపల్ పరిపాలనా శాఖ నుంచి వి.బీ ష్మారావు వచ్చారు. ఈనెల 20 నుంచి ఈ సర్వే చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటి యజమాని, స్థలం యజమాని ఆధార్‌కార్డు, ఇంటి పన్ను రసీదు చూపించి డోర్ నెంబర్ వేయించుకోవాలని కమిషనర్ బాలాజీప్రసాద్ తెలిపారు. దీనిపై ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి డోర్ నెంబర్లను కేటాయించనున్నట్టు చెప్పారు. వీరితోపాటు టీపీవో, ఆర్ఐ, ఏఈలు ఉన్నారు.


సిబ్బందితో సమీక్షిస్తున్న కమిషనర్

విద్యాసంస్థల్లో సమస్యలను పరిష్కరించండి

సీతంపేట: విద్యాసంస్థల్లోని సమస్యలను పరిష్కరించాలని ఏజెన్సీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎం.లక్ష్మణరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం ఏజెన్సీలోని విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇటీవల రిలే నిరాహార దీక్షలు, వివిధ దశల్లో ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇందులో భాగంగానే అన్ని రకాల యాజమాన్యాల విద్యాసంస్థలను బంద్ చేయించేందుకు ప్రయత్నించినా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను బయటకు పంపించేందుకు నిరాకరిం చిందన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల వద్ద ర్యాలీ నిర్వహించేందుకు సిద్ధం కాగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని అనంతరం సొంత పూచీ కత్తుపై విడిచిపెట్టారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.కనకారావు, అప్పన్న, జిల్లా ఏపీ గిరిజన సంఘం అధ్యక్షుడు పత్తిక కుమార్, భాస్కరావు, చిరంజీవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

కొండపోడు పట్టాలు మంజూరు చేయండి

● గిరిజన దర్బార్‌లో పుబ్బాడ గ్రామస్థుల వినతి

సీతంపేట: కొండపోడు పట్టాలు మంజూరు చేయాలని పుబ్బాడ గ్రామానికి చెందిన ఎస్.నర్సయ్య, ఎం.భూషణరావు, చినపల్లంకి గ్రామానికి చెందిన సోమేశ్వరరావు, నర్సయ్య, భూషణ రావు కోరారు. పీఎంఆర్‌సీ భవనంలో సోమవారం ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ గిరిజన దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన విన తులిలా ఉన్నాయి... గ్రామంలో ఉన్న శ్మశాన వాటికకు రహదారి నిర్మించాలని, ఉపాధి నిధులతో షెడ్ నిర్మించాలని కంబగూడకు చెందిన నిమ్మక నారాయణరావు కోరారు. మా గ్రామానికి సీసీ రహదారి మంజూరు చేయాలని వీరఘట్టం మండలం కొండవారిగూడకు చెందిన ఆరిక త్రినాథ్, తాడిపాయికి చెందిన పల్లణరావు వినతిపత్రం అందించారు. గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కుడ్డపల్లి పంచాయతీ వలగజ్జిగూడకు చెందిన సవర చిన్నప్ప కోరారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ డీడీ ఎం.రోజారాణి, ఐటీడీఏ ఏపీవో కసవయ్య, ఈ ఈ కె.అశోక్, డీఈఈ సింహాచలం, డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు, ఐటీడీఏ పరిపాలనాధికారి ఆనందరావు, మేనేజర్ నాగేశ్వరరావు, డీపీవో సతీష్‌కుమార్, ఎంపీడీవో రాధాకృష్ణన్, తహసీల్దార్ ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


గిరిజన దర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న ఐటీడీఏ పీవో

ఆర్డీవో గ్రీవెన్స్‌కు రెండు...

పాలకొండ రూరల్: ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డివిజనల్ గ్రీవెన్స్‌సెల్‌కు రెండు వినతులు వచ్చినట్టు ఆర్డీవో ఆర్.గున్నయ్య తెలిపారు. గ్రామంలో 20 ఎకరాలకు పట్టాలు అందించాలని దరఖాస్తు చేసుకోగా ఆరుగురికి మాత్రమే ఇచ్చారని వాటిని రద్దు చేసి దరఖాస్తు చేసుకున్న 20 మందికి పట్టాలు అందించాలని భామిని మండలం బత్తిలికి చెందిన దళిత కులస్థులు కోరారు. సారవకోట మండలం దండు లక్ష్మీపురానికి చెందిన స్వాతి తాను నిరుపేదనని, రేషన్‌డిపో డీలర్ పోస్టు కేటాయించాలని విన్నవించింది.


పాలకొండ రూరల్: వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో

సినిమాలు

పాలకొండ

శ్రీరామ కళామందిర్: గౌతమ్ నంద

వెంకటగౌరి: ఫిదా

వీరఘట్టం

జీవంఆర్ థియేటర్: గౌతమ్ నంద

బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు

కరకవలస(ఎల్.ఎన్.పేట): స్థానిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు ఎ.విష్ణుమూర్తి, జె.నరేంద్ర, గోపి, తదితరులకు సోమవారం విద్యార్థులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు చెప్పారు. బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులందరినీ మండల ప్రత్యేకాహ్వానితుడు వి.ఆనందరావు దుస్సాలువాలతో సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు అంకితభావంతో చదువుకుని ఉపాధ్యాయుల సలహాలు, సూచనలను పాటిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోగలరని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.దీపక్‌కుమార్, సర్పంచ్ జె.భారతి, తదితరులు పాల్గొన్నారు.

'చంద్రన్న బీమాతో ఎంతో ప్రయోజనం'



బీమా నగదును పంపిణీ చేస్తున్న దృశ్యం

చాపర(మెళియాపుట్టి): చాపర గ్రామానికి చెందిన కిల్లంశెట్టి శంకరరావు మృతిచెందడంతో ఆయన భార్య మీనకు చంద్రన్న బీమా పథకం ద్వారా తక్షణ సహాయం కింద రూ.5 వేల నగదును సోమవారం టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి బీమా ఉంటే ఎంతో ఉపయోగమని, దీన్ని అందరూ గుర్తించాలని అన్నారు. ఆర్థికంగా చిదికిపోయిన కుటుంబాలకు చంద్రన్న బీమా ఎంతో ఆసరాగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లా కాంతం పుణ్యావతి, నాగేశ్వరరావు, గుప్త, శ్రీను, గోపి, సయ్యద్ సిలార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ బూత్ కమిటీల ఎంపికకు సన్నాహాలు



విలేఖరుల సమావేశంలో టీడీపీ నాయకులు

హిరమండలం: మండలంలోని అన్ని గ్రామాల్లో బూత్ కమిటీలను నియమించనున్నట్టు టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు గేతెల జగన్ మోహనరావు చెప్పారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలలో 52 బూత్ కమిటీలను ఎంపిక చేయినున్నట్టు తెలిపారు. వంద మంది ఓటర్లకు ఒక సభ్యుడిని, ప్రతి బూత్‌కు ఒక కన్వీనర్ ను నియమించనున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు గవర చిట్టిబాబు, ఎల్.లక్ష్మణరావు, అప్పలరాజు ఉన్నారు.

'చిన్నారులకు టీకాలు వేయించండి'



రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

హిరమండలం: తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి పిల్లలను రక్షించేందుకు టీకాలు వేయించాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్.పవన్‌కుమార్ చెప్పారు. సోమవారం ఆయన వైద్య సిబ్బందితో కలసి రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. మంగళవారం నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ ఉచితంగా వేయనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు టీకాలు వేస్తామన్నారు.

యూత్ ప్యాకేజీ అందించాలని వినతి

ఇరపాడు(కొత్తూరు): అర్హులైన యువతకు యూత్ ప్యాకేజీ అందించాలని పలువురు సోమవారం కలెక్టర్‌కు విన్నవించారు. అన్ని అర్హతలున్నప్పటికీ సర్వే సక్రమంగా చేయకపోవడంతో చాలామందికి యూత్ ప్యాకేజీ అందలేదన్నారు. గ్రామంలో లేని వారికి అధికారులు యూత్ ప్యాకేజీ మంజూరు చేశారని చెప్పారు. వినతి ఇచ్చిన వారిలో మురళి, బాబ్జీ, సుదర్శనరావు, వెంకటరావు ఉన్నారు.

బిల్లులు చెల్లింపులో జాప్యం ఉండదు

● హౌసింగ్ ఈఈ రాజేంద్రప్రసాద్

హిరమండలం: ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఇళ్లు నిర్మించిన వారికి బిల్లుల మంజూరులో జాప్యం ఉండదని గృహ నిర్మాణ శాఖ ఈఈ వి.రాజేంద్రప్రసాద్ చెప్పారు. సోమవారం ఆయన పింద్రువాడ, మహాలక్ష్మిపురంకాలనీ, తదితర గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి పనులు సత్వరం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. ఈ పథకం కింద డివిజన్‌లోని 13 మండలాల్లో 3750 ఇళ్లు మంజూరవగా 789 పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. పీఎంఈవై కింద 767 ఇళ్లు మంజూరవ్వగా వాటిలో 37 పూర్తయ్యాయని, 230 వివిధ దశల్లో ఉన్నాయని, మిగిలినవి ఇంకా ప్రారంభం కావాల్సి ఉందని తెలిపారు. సాంకేతిక కారణాల వలన ఉపాధి హామీ పథకం ద్వారా రావాల్సిన బిల్లుల్లో జాప్యం జరుగుతోందన్నారు. మొత్తంమీద డివిజన్‌లో 101 ఇళ్ల బిల్లులు పెండంగ్‌లో ఉన్నాయని చెప్పారు. ఆయన వెంట ఏఈ కృష్ణారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు రామినాయుడు, సింహాచలం ఉన్నారు.



పింద్రువాడలో ఇళ్లను పరిశీలిస్తున్న అధికారులు

'బడిబయట పిల్లలను గుర్తించాలి'

మెళియాపుట్టి: బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని సర్వశిక్ష అభియాన్ సెక్టోరియల్ అధికారి కె.జయకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన ఎమ్మార్సీలో సీఆర్‌పీలు, డ్రాయింగ్ ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే గ్రామాల్లో సర్వేచేసిన వారి సమాచారం పూర్తిగా తెలుసుకొని విద్యార్థులు ఎక్కడ చదువుతున్నారో గుర్తించాలని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేసి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. వలస వెళ్లిన విద్యార్థులు ఉన్నట్లయితే వారు ఏ పాఠశాలలో చదువుతున్నారో, లేదో తెలుసుకోవాలని సూచించారు. సమావేశంలో అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ డి.గోవిందరాజు, ఎంఈవో దేవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బడిబయట పిల్లలపై సర్వే

పాతపట్నం: బడిబయట పిల్లలపై సర్వే చేస్తున్నట్లు ఆర్‌వీఎం అధికారి జయకృష్ణ చెప్పారు. ఆయన స్థానిక ఎమ్మార్సీని ఆకస్మికంగా సందర్శించిన అనంతరం క్షేత్రస్థాయి స్థితిగతులపై సమీక్షించారు. ఏఎల్‌సీ కో-ఆర్డినేటర్ పూజారి గోవిందరావు విద్యార్థి గణనపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు, ఐఈఆర్‌టీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



సమావేశం పాల్గొన్న సెక్టోరియల్ అధికారులు

'గ్రీవెన్స్‌సెల్‌కు అధికారులు హాజరుకావాల్సిందే'



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

కొత్తూరు: గ్రీవెన్స్‌సెల్‌కు అధికారులు విధిగా హాజరుకావాల్సిందేనని ఎంపీడీవో రాజేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మండల స్థాయి అధికారులు నిర్ణీత సమయానికి హాజరుకాకపోతే శాఖాపరమైన చర్యలకు కలెక్టర్‌కు నివేదిస్తామని చెప్పారు. ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ నారాయణమూర్తి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ తులసి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

'నీటి తీరువా వసూలు చేయాలి'

ఎల్.ఎన్.పేట: రైతుల నుంచి నీటి తీరువా తొందరగా వసూలు చేయాలని తహసీల్దార్ కె.అప్పారావు ఆదేశించారు. సోమవారం ఆయన రెవెన్యూ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మండలంలో నాలా మార్కెట్ విలువకు అనుగుణంగా వసూలు చేయాలన్నారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్న సమయంలో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. హుద్‌హుద్ తుపానుకు రైతులకు వచ్చిన పంట నష్ట పరిహారం చెల్లించడంలో చోటుచేసుకున్న అక్రమాలపై లోకాయుక్తలో వచ్చిన ఫిర్యాదుల మేరకు భూమిలేని రైతులు పొందిన నష్టపరిహారాన్ని రికవరి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటి తహసీల్దార్ జి.వి.నారాయణమూర్తి, ఆర్‌ఐలు వైఎఆర్‌కే బాబ్జి, కె.గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ అప్పారావు

'త్వరలో వసతి గృహాల్లోకి ప్రవేశాలు'

ఎల్.ఎన్.పేట: వసతి గృహ సలహాదారుల సంఘం అనుమతి వచ్చిన వెంటనే విద్యార్థులను చేర్చుకుంటామని జిల్లా వసతి గృహాల సహాయ సంక్షేమాధికారి ఆర్.కృష్ణమూర్తి చెప్పారు. సోమవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్.మోహన్‌ప్రసాద్‌తో మాట్లాడారు. తన పరిధిలో 8 వసతి గృహాలు ఉన్నాయని, వీటిలో ప్రవేశానికి 100 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఎల్.ఎన్.పేట వసతి గృహంలో చేరేందుకు 33 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆయన వెంట వార్డెన్ ఇ.శ్రీరాములు ఉన్నారు.

'రైతులకు చేరువలో డీసీసీబీ'

హిరమండలం: రైతులకు అన్ని రకాల సేవలు అందించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ డోల జగన్ చెప్పారు. సోమవారం ఆయన స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడారు. జిల్లాలో 49 సొసైటీలు ఉన్నాయని, వీటిలో 19ని పూర్తిగా కంప్యూటరీకరించినట్లు తెలిపారు. ఈ సొసైటీల్లో రూ.700 కోట్ల లావాదేవీలు జరుగుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చే రాయితీలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమచేస్తామన్నారు. ఆయన వెంట సీఈవో లోలుగు లక్ష్మణరావు ఉన్నారు.

అదుపుతప్పి వ్యాన్ బోల్తా



పొలంలోకి దూసుకుపోయిన వ్యాన్

కోవిలాంకాలనీ(ఎల్.ఎన్.పేట): అలికాం-బత్తిలి రోడ్డుపై సోమవారం ఓ వ్యాన్ అదుపుతప్పి బోల్తా పడింది. శ్రీకాకుళం వైపు నుంచి కొత్తూరు కూరగాయాలతో వస్తున్న వ్యాన్ కోవిలాం కాలనీ సమీపానికి వచ్చే సరికి అదుపుతప్పడంతో పక్కనున్న కాలువలోకి దూసుకుపోయింది. వ్యాన్ డ్రైవర్ సురక్షితంగా బయటపడడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని తెలిసింది.

కడుపునొప్పి తాళలేక విద్యార్థి మృతి

మెళియాపుట్టి: మండలంలోని శేఖరాపురం గ్రామానికి చెందిన హనుమంతు తిరుమలరావు(14) అనే విద్యార్థి కడుపునొప్పితో సోమవారం ఉదయం మృతిచెందాడు. పెద్దలక్ష్మీపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న తిరుమలరావు ఆదివారం తన సోదరి గ్రామం పట్టుపురం వెళ్లి వచ్చాడు. ఆదివారం రాత్రి ఒక్కసారిగా కడుపు నొప్పి రావడంతో తల్లి రమణమ్మ మాత్ర ఇచ్చినప్పటికీ తగ్గలేదు. సోమవారం వేకువజామున ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకురాగా పరిస్థితి విషమించిందని చెప్పడంతో పర్లాఖిమిడి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఉన్న ఒక్క కుమారుడు మృతి చెందడంతో తండ్రి కూర్మారావు, తల్లి రమణమ్మ గుండలవిసేలా విలపిస్తున్నారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: గౌతమ్‌నంద

హిరమండలంలో..

వరలక్ష్మి : గౌతమ్‌నంద

కొత్తూరులో..

గౌరీశంకర : ఫిదా

ఉమాశంకర: గౌతమ్‌నంద

ఆంధ్రజ్యోతి
4
రాజాం
మంగళవారం 1 ఆగస్టు 2017
రాజాం । సంతకవిటి । రేగిడి । వంగర

మహిళా సంఘాలను బలోపేతం చేయండి

సంతకవిటి: గ్రామాల్లోని మహిళా స్వయంశక్తి సంఘాలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలని ఏపీఎం దదికుమార్ అన్నారు. సోమవారం ఐకేపీ కార్యాలయంలో సీఏఫ్‌లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. బ్యాంకుల నుంచి తీసుకుంటున్న లింకేజీలను సద్వినియోగం చేసుకునేలా చేయాలన్నారు. ఇంకా గ్రామాల్లో స్వయంశక్తి సంఘాల ఏర్పాటుకు మహిళా సభ్యులుంటే గుర్తించి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రికార్డుల నిర్వహణ, రుణాలు చెల్లింపులపై ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.

ఇక ప్రయోగాలే..!



మంజూరైన సైన్సు కిట్లు

- కస్తూర్బా పాఠశాలలకు సైన్సు కిట్లు మంజూరు
- ప్రయోజనం ఉంటుందన్న విద్యార్థినులు

సబ్జెక్టులపై అవగాహనకు మార్గం...



ఇప్పటి వరకు ఊహాజనిత ప్రయోగాలే ఉండేవి. ప్రభుత్వం సైన్సు కిట్లు మంజూరు చేయడం వల్ల విద్యార్థినులకు ప్రయోజనం. పూర్తిగా కిట్లు వినియోగంపై అవగాహన చేసుకోవాలి.

-ఎ.లక్ష్మి, పదో తరగతి

ఎంతో ఉపయోగకరం



ప్రభుత్వం సైన్సు కిట్లు మంజూరు చేయడం వల్ల మాకు ఎంతో ఉపయోగం. ఇంతకాలం డయాగ్రాం, ఛాయా చిత్రాలతో ప్రయోగాలు తీరును అవగాహన చేసుకునేవాళ్లం. కిట్లు మంజూరవడంతో ప్రత్యక్షంగా ప్రయోగాలకు అవకాశం కలుగుతుంది. దీనివల్ల మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాం.

-ఎస్.దివ్య, పదోతరగతి



గురవాం కస్తూర్బా పాఠశాల

రాజాంరూరల్: కస్తూర్బా పాఠశాలల్లో ఊహాజనిత ప్రయోగ విధానానికి స్వస్తి పలికి ప్రత్యక్షంగా చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.. జిల్లాలోని 32 కస్తూర్బా పాఠశాలలకు నాలుగు సబ్జెక్టులకు సంబంధించి సైన్సు ప్రయోగ కిట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. గతంలో సైన్సు తదితర ప్రయోగాలకు సంబంధించి కేవలం బొమ్మలు, డయాగ్రాంల ద్వారానే ఉపాధ్యాయులు బోధన చేసే వారు. ప్రస్తుతం ప్రయోగ పరీక్షలకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేయడంతో విద్యార్థినుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.. ప్రత్యక్ష ప్రయోగాల ద్వారా ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని, దీనివల్ల వివిధ కేటగిరీల్లో ఉన్న విద్యార్థినులకు అవ గాహన కలిగే అవకాశం ఉంటుందని పలు వురు సైన్స్ ఉపాధ్యాయులు పేర్కొంటు న్నారు.

కిట్లలో ఏమున్నాయంటే...

రసాయన, జీవ, భౌతిక శాస్త్రాలు, గణితానికి సంబంధించిన కిట్లను మంజూరు చేసి ఆయా పాఠశాలలకు సరఫరా చేసింది. గతంలో గణితానికి సంబంధించి ప్రయోగాత్మక కిట్లు ఇంటర్‌లో ఉండేవి.. ఇప్పుడు ఆ పరిస్థితికి అనుగుణంగా ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యార్థినులు నేరుగా ప్రయోగాలు చేసేందుకు అవకాశం కలుగుతుంది.

- గణితం కిట్‌లో త్రిభుజం, చతురస్రం, కోణమాణిని, దీర్ఘ చతురస్రం, వృత్తం, స్కేల్, ఘన పరిమాణాలు లెక్కింపునకు ఉపయోగ పడే పరికరాలు ఉన్నాయి.
- భౌతిక శాస్త్రానికి సంబంధించి తులాదండం, విద్యుత్ అయస్కాంత, ధ్వని నమోదు చేసే పరికరాలు.
- రసాయనిక శాస్త్రానికి సంబంధించి పలు రకాల రసాయనాలు, పరీక్ష నాళికలు, చిన్న స్టౌవ్ తదితర సామగ్రిని సరఫరా చేశారు. వీటితో ఆయా సబ్జెక్టులలో బోధన ఉపాధ్యాయులకు కూడా సులువుగా ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. వీటిని సక్రమంగా వినియోగించి విద్యార్థినులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాల్సిన బాధ్యత ఇకపై సంబంధిత ఉపాధ్యాయులపైనే ఉంది..

బెల్టుషాపులపై దాడులు

వంగర: సంగాం, శివ్వాం గ్రామాల్లో సోమవారం పాలకొండ ఎక్సైజ్ సీఐ బి.శ్రీధర్ తన సిబ్బందితో బెల్టుషాపులపై ముమ్మరంగా దాడులు నిర్వహించారు. శివ్వాంలో ఒక వ్యక్తి మద్యం విక్రయిస్తున్నట్టు గుర్తించి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

ఉపాధి సిబ్బందికి బదిలీలు

రాజాంఅర్బన్: సోపేరు, శ్యామపురంలలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న త్రినాథరావు, అప్పారావులకు రేగిడి బదిలీ అయిందని ఏపీవో ఈశ్వరమ్మ తెలిపారు. త్రినాథరావుకు టెక్నికల్ అసిస్టెంట్‌గా, అప్పారావుకు కంప్యూటర్ ఆపరేటర్‌గా బదిలీ చేశారన్నారు. రేగిడి మండలం లింగాలవలస ఫీల్డ్‌అసిస్టెంట్‌గా పని చేస్తున్న తవిటమ్మకు రాజాం టెక్నికల్ అసిస్టెంట్‌గా బదిలీ చేశారని ఆమె చెప్పారు.

శివారు భూములకు సాగునీరందిస్తాం

వీరఘట్టం: నాగావళి ఎడమ కాలువ పరిధిలో శివారు భూములకు సాగునీరు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని నీటిపారుదల శాఖ డీఈఈ గన్నిరాజు తెలిపారు. సోమవారం బుడ్డిడి సైఫన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం 414 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని చెప్పారు. రైతుల అవసరాలను బట్టి ఖరీఫ్‌కు అవసరమైన స్థాయిలో నీటిని సరఫరా చేస్తామన్నారు. ఏఈలు రాజేష్‌కు మార్, ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు.

భారీ వర్షాలకు నష్టం



నేలకొరిగిన భారీ వృక్షం

పాలకొండ రూరల్: పట్టణంలోని గారమ్మ కాలనీలో నివాసం ఉంటున్న కుప్పిలి రాముకు చెందిన పూరిల్లు కూలిపోయింది. ఆదివారం భారీ వర్షంతోపాటు ఈదురుగాలులు వీయడంతో రాత్రి పూరిల్లు కుప్పకూలింది. ఆ సమయంలో ఇంట్లో ఉన్న రాము కుమార్తె లక్ష్మికి స్వల్ప గాయాలయ్యాయి. వీరఘట్టం రహదారిలో చెక్‌పోస్టు సెంటర్ సమీపంలో భారీ వృక్షం నేలకొరిగింది. చెట్టు విద్యుత్ స్తంభంపై పడటంతో స్తంభం నెలకొరిగి విద్యుత్ వైర్లు తెగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం నెలకొంది.

ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకోండి

సీతంపేట: ఐటీడీఏ అందిస్తున్న ఆర్థిక చేయూతను సద్వినియోగం చేసుకోవాలని ఐటీ డీఏ పీవో ఎల్.శివశంకర్ కోరారు. సోమవారం పీఎంఆర్‌సీ భవనంలో కొత్తూరు మండలం సవర అప్పన్న, డెప్పిగూడకు చెందిన సింహాచలం, దాపాకులగూడకు చెందిన గోవింద, సవర సుధారాణిలకు మేకలు కొనుగోలుకు ముగ్గరికి రూ.40 వేలు చొప్పున చెక్కులను అందజేశారు. అలాగే సీతంపేటకు చెందిన ఆరిక అశ్విని, వీరఘట్టం మండలం గాదెలంకకు చెందిన ఆరిక దమయంతిలకు కుట్టుమిషన్లు అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ నాగేశ్వరరావు, డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు, డీపీవో సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఐటీడీఏ పీవో శివశంకర్

రహదారులిలా.. ప్రయాణమెలా?

చిత్రాల్లో చూస్తున్నారుగా.. కంచరాం గ్రామ రహదారులు ఇలా అధ్వానంగా ఉన్నాయి.. రోడ్లన్నీ గోతులమయమై ఉన్నా వాటిని పూడ్చేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందిపడుతున్నారు.. ఏమాత్రం వర్షంకురిసినా ఇలా బురదగా తయారై జారిపడి గాయాలపాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక పర్యాయాలు అధికారుల దృ ష్టికి రోడ్ల సమస్యలను తీసుకువెళ్లినా పట్టించుకోవడం లేదన్న వాదనలు విని పిస్తున్నాయి. ఈ గ్రామ ప్రధాన రహదారి గుండానే ఆగూరు, కొత్తకంచ రాం, దోశరి, రామినాయుడువలస, అమరాం తదితర గ్రామాలకు చెందిన ప్రజలు, విద్యార్థులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో తారు రోడ్డు నిర్మించినా అది కూడా మాయమై గోతులే మిగిలాయన్న ఆవేదన వ్యక్తమవు తోంది. గ్రామ ఎస్సీ కాలనీలో రోడ్డుపై పలువురు పశువులను కడుతుండడంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు స్పందించి రోడ్లకు మరమ్మ తులు చేపట్టేందుకు చర్యలు తీసుకో వాలని స్థానికులు కోరుతున్నారు.


-కంచరాం(రాజాంఅర్బన్)



రోడ్డుపై కట్టిన పశువులు



గోతులతో నిండిన రోడ్డు



బురదమయంగా మారిన కంచరాం ప్రధాన రహదారి

విద్యాభివృద్ధికి 'బొత్స' కృషి అభినందనీయం

వంగర: ఉపాధ్యాయుడుగా బి.వెంకటరావు విద్యాభివృద్ధికి, గ్రామానికి చేసిన సేవలు అభినందనీయమని ఎంఈవో దుర్గా రావు అన్నారు. సోమవారం మడ్డువలస ప్రాథమిక పాఠశాలలో ఆయన పదవీవిరమణ సందరర్భంగా సత్కరించారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పిం చడంలోనూ ఆయన విశేషంగా కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మజ్జి మదన్ మోహనరావు, ప్రదీప్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



వెంకటరావు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

అన్నిగ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం



రజనీ, ఏపీఎం, వంగర

వంగర: అన్ని గ్రామాల్లో ప్రధాన రహదారులకు ఇరు వైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నట్లు ఐకేపీ ఏపీఎం రజనీ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ పేర్కొన్నారు.

ప్రశ్న: మండలంలో ఎన్ని మొక్కలు నాటనున్నారు?

జవాబు: 27 గ్రామ పంచాయతీల్లో 15 వేలకు పైగా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర: ఒక్కో గ్రామంలో ఎన్ని మొక్కలు నాటనున్నారు?

జ: ఒక్కో గ్రామంలో ప్రధాన రహదారులను దత్తత తీసుకొని కిలోమీటరు దూరం వరకు మొక్కలు నాటనున్నాం.

ప్ర: ఐకేపీ నుంచి రైతులకు ఏ పథకాలు అందించనున్నారా?

జ: ఐకేపీ ద్వారా రైతులకు హార్టికల్చర్, గడ్డిపెంపకం యూనిట్ల మంజూరుకు సిద్ధంగా ఉన్నాం. ఇప్పటికే దరఖాస్తులను స్వీకరిస్తున్నాం.

ప్ర: ఇప్పటి వరకు ఎన్ని యూనిట్లు మంజూరుచేశారు?

జ: మండలంలో గడ్డిపెంపకానికి 37 ఎకరాల్లో 37 మంది రైతులను, ఉద్యాన పంటల పెంపకానికి 82 ఎకరాలు గుర్తించి 45 మంది లబ్ధిదారులను ఎంపికచేశాం.

తట్టు-రూబెల్లా వ్యాక్సిన్ వేయించండి

రేగిడి: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తట్టు-రూబెల్లా వ్యాక్సిన్‌ను తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు వేయించాలని ఆదేశించిందని, అందరు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించే విధంగా చైతన్యం చేయాలని స్థానిక పీహెచ్‌సీ పి.పవన్‌కుమార్ సూచించారు. సోమవారం వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలోను ఈ వ్యాక్సిన్ ను వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్ప వని హెచ్చరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విస్తృత ప్రచారం చేయండి

సంతకవిటి: ఎంఆర్ వ్యాక్సిన్ గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్యాధికారి గట్టి భార్గవి అన్నారు. సోమవారం పీహెచ్‌సీలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 15 ఏళ్ల లోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయాలన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ వల్ల పలు వ్యాధులు నివారణకు దోహదపసడుతుందని ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.



సంతకవిటి: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

పింఛన్ల పంపిణీ వేగవంతం చేయండి

రేగిడి: వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చేనేత కార్మికులకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని వేగవంతం చేయాలని ఎంపీడీవో బాసూరి శంకరరావు, సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ.. మండలంలో 8583 మంది పింఛన్ల దార్లకు రూ.92.21 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని, మంగళవారం నుంచి పంపిణీ చేయాలని సూచించారు. 5వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. మరుగుదొడ్ల లక్ష్యాలకు సాధించాలని సూచించారు. సమావేశంలో ఈవోపీఆర్డీ రామకృష్ణ, కార్యదర్శులు ఎం. సావిత్రి, సీతారాం, హైదరవల్లి తదితరులు ఉన్నారు.

బీమా చెక్కు పంపిణీ



మృతుడి భార్యకు చెక్కును అందిస్తున్న దృశ్యం

రాజాంఅర్బన్: పట్టణంలోని మేదరవీధి చెరువుగట్టుపై నివాసముంటున్న మండాది శ్రీను ఆదివారం పిడుగుపాటుకు గురై మృతి చెందడంతో అతని కుటుంబానికి తక్షణ సాయం కింద రూ.5 వేలు చెక్కును సోమవారం అందజేశారు. సీఎఫ్ రమ, జన్మభూమి కమిటీ సభ్యుడు బెజ్జి గౌరునాయుడు దీనిని అందించారు. కార్యక్రమంలో కరణం ఢిల్లీశ్వరరావు, అడ్డాల రమణ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా 'పైల'

● **సభ్యులను నియమిస్తూ ఉత్తర్వుల జారీ**



పైల వెంకటరమణ

రాజాంరూరల్: రాజాం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వంగర మాజీ ఎంపీపీ పైల వెంకటరమణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూడేళ్లుగా ఖాళీగా ఉన్న ఈ పోస్టులో 'పైల' నియామ కంతో ఎట్టకేలకు భర్తీ అయ్యింది. సభ్యులుగా టంకాల కన్నంనాయుడు, పాలూరు రామినాయుడు, కెల్ల పాపినాయుడు, చింతగుంట వెంకటసీతారాం, తోలేటి బుజ్జి, మరడాపు వెంకటదొర, శాసపు రాజేష్, కోడూరు సరోజిని, రెడ్డి గోపాలనాయుడు, చిగురుకోట రామకృష్ణ రంగారావు, తెర్లి నర్సింహులు, చింత చంద్రినాయుడు, సామంతుల చిరంజీవులు, షేక్ పీర్ సాహెబ్, పీఏసీఎస్ అధ్య క్షుడు వంగా గోవిందరావులను నియమించింది. అలా గే వ్యవసాయ మార్కెట్ కమిటీ, వ్యవసాయ శాఖ ఏడీలు వైవీ శ్యామ్‌కుమార్, సీహెచ్ వెంకటరావు, నగరపంచాయతీ ప్రత్యేకాధికారి రెడ్డి గున్నయ్యలను సభ్యులుగా నియమిస్తు న్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ సందర్భం గా పైల వెంకటరమణ 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చే సేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. రైతులకు సక్రమం గా సేవలందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర మంత్రి కిమిడి కళావెంకటరావు, మాజీ స్పీకర్ కావలి ప్రతిభాభారతిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పీఈటీల నియామకాల జాప్యంపై ఫిర్యాదు

వంగర: మండలంలోని కోణంగిపాడు, బాగేంపేట, యూకే గుమడ పాఠశాలల్లో పీఈటీ నియామకం చేపట్టి రోజులు గడుస్తున్నా విధుల్లోకి తీసుకోలేదని సోమవారం ఫిర్యాదుల విభాగంలో శ్రీహరిపురానికి చెందిన సన్యాసినాయుడుతో పాటు పలువురు ఫిర్యాదు చేశారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని లేకుంటే కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తామన్నారు. ఎంపీడీవో రామారావు ఎంఈవోని సంప్రదించగా ఆ మూడు పాఠశాలల చైర్మన్ల తీర్మానాలు రాలేదని, వచ్చిన వెంటనే వారిని విధుల్లోకి తీసుకుంటామని తెలిపారు.

అపరాధ రుసుంతో 8 వరకు గడువు

రాజాంఅర్బన్: దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆధ్వర్యంలో సెప్టెంబర్‌లో జరగనున్న పరీక్షలకు రూ.20 అపరాధ రుసుంతో ఈనెల 8వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని హిందీ ప్రచారక్ కొండవలస మధుసూదనరావు తెలిపారు. ప్రాథమిక, మాధ్యమిక, రాష్ట్ర, ప్రవేశిక, విశారద, ప్రవీణ పరీక్షలు రాసేందుకు అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. వివరాలకు 9949917365 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.


రాయితీపై విత్తన పొట్టేళ్ల పంపిణీ

రాజాంఅర్బన్: పశుసంవర్థకశాఖ ద్వారా రాయితీపై రైతులకు విత్తన పొట్టేళ్లను సోమవారం స్థానిక పశువైద్య కేంద్రంలో పంపిణీ చేశారు. బుచ్చెంపేటకు చెందిన రైతులకు పది యూనిట్లు, మారేడుబాక రైతులకు 23 యూనిట్లు, శ్యాంపరం రైతులకు మూడు, కొత్తవలసకు నాలుగు యూనిట్లు మంజూరు కాగా వాటిని ఏడీ ఎస్.మన్మథరావు, బొద్దాం పశువైద్యాధికారి యు.సుమన్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీటిని సక్రమంగా పెంచుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. పొట్టేళ్లకు ఎటువంటి సమస్యలు వచ్చినా ఆసుపత్రికి తీసుకురావాలన్నారు.



పొట్టేళ్లను అందజేస్తున్న అధికారులు

ఇద్దరు జేఈల నియామకం



శివ మనోజ్



రియాజ్

రాజాంరూరల్: రాజాం పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం పరిధిలో వంగర, రేగిడి మండలాలకు మండల ఇంజినీరింగ్ అధికారులను ప్రభుత్వం నియమించిందని డీఈ ఎన్.సీతంనాయుడు తెలిపారు. వంగర జేఈగా శివమనోజ్, రేగిడి జేఈగా రియాజ్‌లను నియమించిందన్నారు. వీరు సోమవారం సబ్‌డివిజన్ కార్యాలయంలో రిపోర్టు చేసినట్లు చెప్పారు. మంగళవారం నుంచి విధుల్లో చేరుతారన్నారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు గతనెల 31 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి మంగళవారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఓటరుగా నమోదు చేసుకోండి

రాజాంరూరల్: గ్రామాల్లోని 18 ఏళ్ల దాటిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రభావతి జాగృతి వ్యవస్థాపకుడు సప్పటి వసంతరావు అన్నారు. తిమ్మయ్యపేట గిరిజన కాలనీలో ఓటుహక్కుపై అవగాహన కలిగించారు. ఓటుహక్కు లేని వారు ప్రజా ప్రతినిధులను సమస్యలపై నిలదీసే అవకాశం ఉండదని, ఓటుహక్కును వినియోగించుకోవడం ద్వారా సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవచ్చన్నారు. కార్యక్రమంలో శ్రీరామ యువజన సంఘం ప్రతినిధులు బొడ్డేపల్లి సంతోష్, పాలవలస బోడెన్న, పాలవలస శ్రీలత, రాము పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయండి

సంతకవిటి : మండలంలో గ్రామాల వారీడి నియమితులైన జోనల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వేణుగోపాలరావు నాయుడు అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. స్థలాలు ఉండి మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ఆసక్తి లేకపోయినా అటువంటి వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. డిసెంబర్ నాటికి ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించి ఓడీఎఫ్ మండలంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఉపాధ్యాయులకు వీడ్కోలు

రాజాంఅర్బన్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పనిచేసిన 23 మంది ఉపాధ్యాయులు ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్‌లో బదిలీ అయ్యారు. వారిని సోమవారం హెచ్‌ఎం తులసీరావు రిలీవ్ చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. ఉపాధ్యాయులంతా పాఠశాలకు గుర్తింపు తెచ్చేందుకు విశేషంగా కృషి చేశారన్నారు. వీరి స్థానంలో ఇక్కడికి బదిలీ అయిన ఉపాధ్యాయులు మంగళవారం విధుల్లో చేరతారన్నారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్‌పర్సన్ అట్ల సూర్యకళ, పాఠశాల కార్యదర్శి వి.రామ్మూర్తినాయుడు, ప్రసాదరావు, కృష్ణకుమారి, ఉదయ్‌కుమార్, రమణ, శ్రీనివాసరావు, గోవింద తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెచ్‌ఎం

163 రోజులకు చేరిన దీక్షలు

వాల్తేరు(సంతకవిటి): వాల్తేరు-ఇసుకలపేట మధ్య నాగావళి నదిపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి 163 రోజులకు చేరుకున్నాయి. శాంతియుతంగా వంతెన సాధించుకుంటామని పోరాట సాధన కమిటీ కన్వీనర్ గురుగుబిల్లి నారాయణరావు స్వామి అన్నారు. నిధులు మంజూరు చేయకపోతే భవిష్యత్‌లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఫిదా

సీతారామా (ఎ.సి)- గౌతమ్‌నంద

సీతారామా (మినీ)- వాసుకి

'ఎస్సీ కార్పొరేషన్ విలీనం చేయడం అన్యాయం'

కలెక్టరేట్: ఎస్సీ కార్పొరేషన్‌ను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో విలీనం చేయటం సరికాదని ఎచ్చెర్ల మండల ఎస్సీ, ఎస్టీ సంఘ అధ్యక్షుడు యండ రాంబాబు ప్రకటనలో పేర్కొన్నారు. ఇలా విలీనం చేయడం వల్ల ఎస్సీలకు తీరని అన్యాయం జరగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ కార్పొరేషన్‌ను విలీనం చేయటం వారి ఆర్థికాభివృద్ధిపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం అన్యాయమన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బిల్లులేవీ..?

బకాయిలతో 'మధ్యాహ్న' నిర్వాహకుల కుదేలు

ఆరునెలలుగా ఇదే దుస్థితి

మరోపక్క ప్రైవేట్‌కు అప్పగింతపై ఆందోళన



పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం నగర పాలక సంస్థకు చెందిన పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం బిల్లులు సక్రమంగా మంజూరు కావడంలేదు. దీంతో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈమేరకు నగరపాలక సంస్థలో మొత్తం ఏడు ఉన్నత పాఠశాలలు, 33 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 5100 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాలల్లో సక్రమంగా మధ్యాహ్న భోజన పథకం అమలు అవుతున్నా.. సంబంధిత బిల్లు చెల్లింపుల్లో అధికారులు తాత్సారం చేస్తున్నారు. ఆరునెలల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. జనవరి నుంచి ఇప్పటివరకూ బిల్లులు విడుదల చేయని తీరుపై భోజన నిర్వాహకులు ఆవేదన చెందుతున్నారు. వారానికి మూడు కోడిగుడ్లు పెట్టడంతో పాటు భారం మరింత ఎక్కువైందంటున్నారు. విద్యాశాఖ కార్యాలయాల నుంచి సకాలంలో బిల్లులు ఖజానా శాఖకు చేరినా అక్కడ నుంచి చెల్లింపులు జరగడంలేదని వారంటున్నారు.

రూ.20 లక్షల మేర బకాయి..

దాదాపు రూ.20 లక్షల మేర మధ్యాహ్న భోజన పథకం బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో వంట ఏజెన్సీలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయాయి. పథకం అమలుకు చేసిన అప్పులతో వారు కుదేలవుతున్నారు.

ప్రైవేట్ యత్నాలపై వ్యతిరేకత..

మరోపక్క శ్రీకాకుళం నగరపాలక సంస్థలో మధ్యాహ్న భోజన పథక నిర్వహణ బాధ్యతలకు ఇస్కాన్ తదితర ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తామనే ప్రభుత్వ ప్రకటనపై నిరసన వ్యక్తంచేస్తున్నారు. ఇటు బిల్లులు చెల్లించక, అటు వేరొకరికి అప్పగించే యోచన చేస్తూ తమకు తీవ్ర అన్యాయం చేసే యత్నాలపై మండిపడుతున్నారు. ఈ నిర్ణయం వెనుక్కి తీసుకోవాలనేది వారి మాట.

నిర్వహణ కష్టంగా ఉంది...

ఉన్నత పాఠశాలల్లో రోజుకు సుమారు 500 మందికి పైగా విద్యార్థులకు భోజనం సిద్ధం చేయాలి. ఇందుకు వారానికి ఒక్కో విద్యార్థికి మూడు కోడిగుడ్లు చొప్పున నగదు చెల్లించి కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇప్పటికే బకాయిలు రూ.20 లక్షలు పేరుకుపోయాయి. దీంతో వడ్డీలకు అప్పులు చేసి సరుకులు, గుడ్లు కొనాల్సి వస్తోంది. నెలసరి బిల్లులు చెల్లిస్తేనే మాకు గి ట్టుబాటు అవుతుంది. క్రమం తప్పకుండా ప్రభు త్వం బిల్లు చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలి.

-ఎం.నాగమణి, గౌరవాధ్యక్షురాలు,
మధ్యాహ్నపథకం కార్మికుల సంఘం



రాజులమ్మకు చెక్కు అందజేస్తున్న ఎస్పీ త్రివిక్రమవర్మ

హోంగార్డు కుటుంబానికి ఆర్థికసాయం

శ్రీకాకుళం క్రైం: ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన హోంగార్డు చల్లా ఆదినారాయణ కుటుంబానికి జిల్లాలోని హోంగార్డులు అండగా నిలిచి ఆర్థికసాయం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే... 2004లో హోంగార్డు గా చల్లా ఆదినారాయణ విదుల్లో చేరాడు. ఆయన భార్య చల్లా రాజులమ్మ కూడా హోంగార్డుగా విధులు నిర్వహిస్తోంది. వీరికి బాబు, పాప ఉన్నారు. ఆదినారాయణ కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ రెండునెలల కిందట మృతి చెందాడు. దీంతో జిల్లాల్లో పనిచేస్తున్న హోంగార్డులంతా బిధిత కుటుంబానికి ఒక్కరోజు వేతనం వితరణ ప్రకటించారు. హోంగార్డుల నుంచి సమీకరించిన రూ.2,35,200లను జిల్లా ఎస్పీ త్రివిక్రమవర్మ చేతుల మీదుగా సోమవారం ఉదయం చల్లా రాజులమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... తోటి ఉద్యోగి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఉద్యోగులు సమష్టిగా ముందుకు అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో హోంగార్డు ల ఆర్ఐ కె.శ్రీనివాస్ కుమార్, హెచ్‌సీ ఎస్.అప్పలరాజు ఉన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై 'రెడ్‌క్రాస్' అవగాహన



ఎన్టీఆర్ ఎంహెచ్ స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సిన్ ప్రచార ప్రదర్శన

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ జరిగింది. ఎన్టీఆర్ ఎంహెచ్ స్కూల్, ఏనుగులమహల్ వీధిలోని నగరపాలక సంస్థ ప్రాథమికపాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు.. అఫీషియల్ కాలనీ ప్రాంతాల్లో మీజిల్స్, రుబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్‌పై ర్యాలీ నిర్వహించారు. ఎంఆర్ వ్యాక్సిన్ ఆవశ్యకత వివరించారు. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయించాలని నినదించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం, జూనియర్ రెడ్‌క్రాస్‌లో విద్యార్థుల నమోదు కార్యక్రమాలు చేపట్టారు. ర్యాలీలో రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.జగన్మోహనరావు, కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అధ్యాపకుడు 'పైడితల్లి'కి డాక్టరేట్



డాక్టరేట్ స్వీకరిస్తున్న పైడితల్లి

శ్రీకాకుళం సిటీ: ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)కు చెందిన అర్థశాస్త్ర విభాగం అధ్యాపకుడు డా. డి.పైడితల్లి ఆంధ్ర విశ్వవిద్యాయం నుంచి డాక్టరేట్ అందుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎల్.బాబూరావు తెలిపారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలో 83, 84వ ఉమ్మడి స్నాతకోత్సవం శనివారం జరిగిందని ఆయన వివరించారు. జిల్లాలో ఉపా. దిహామీ పథకం లబ్ధిదారుల ఆర్థిక, జీవన పరిస్థితులపై ఆయన పరిశోధన చేశారన్నారు. ఆచార్య మోపిదేవి సుందరరావు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టాను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారని పేర్కొన్నారు. స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రపంచ ప్రఖ్యాత నలంద విశ్వవిద్యాలయం కులపతి డా.విజయపాండురంగ భట్కర్ విచ్చేశారన్నారు. అధ్యాపకుడు పైడిల్లికి డాక్టరేట్ లభించడంపై ప్రిన్సిపాల్ బాబూరావుతో పాటు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఆయనన్ని అభినందించారు.

మెరుపు సమ్మెకు దిగిన కార్మికులు

●రిమ్స్‌లో స్తంభించిన సేవలు

●ఎనిమిదోరోజుకు చేరిన నిరాహారదీక్షలు



నిరాహారదీక్షలో రిమ్స్ కార్మికులు

శ్రీకాకుళం సిటీ: న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఏడురోజుల నుంచి రిమ్స్‌లో కార్మికులు రిలే నిరాహారదీక్షలు చేపడుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి హామీ రాని తీరుపై ఆవేదన చెందిన కార్మికులు ఆదివారం రాత్రి నుంచి మెరుపు సమ్మెకు దిగారు. సోమవారం రాత్రివరకు కొనసాగించారు. పారిశుధ్యకార్మికులతో పాటు సెక్యూరిటీగార్డులు, ఔట్ సో ర్సింగ్ ఉద్యోగులు, ఎస్‌టీపీ ప్లాంట్ కార్మికులు, ఫెస్ట్ కంట్రోల్ కార్మికులు సుమారు 500మంది విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెతో రిమ్స్‌లో సేవలు స్తంభించాయి. ఇదిలా ఉండగా.. మరోపక్క ఎనిమిదోరోజు నిరాహారదీక్షలను సీఐటీయూ డివిజన్ అధ్యక్షుడు ఎం.ఆదినారాయణమూర్తి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లాప్రధానకార్యదర్శి కోరాడ నారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రిమ్స్ కార్మికుల ఆవేదనపై మంత్రి స్పందించకపోవడం దారుణమన్నారు. రిమ్స్‌లో పారిశుధ్యపనులు ఇతర రాష్ట్రాలవారికి అప్పజెప్పి మనశ్రమను దోచేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికుల గౌరవాధ్యక్షుడు డి.గణేష్ మాట్లాడుతూ... ఈ ఒక్కరోజు సమ్మెతో యాజమాన్యాలు కళ్లు తెరవాలని కోరారు. ఈవిషయంలో కలెక్టర్ జోక్యం చేసుకుని చార్టర్ ఆఫ్ డిమాండ్స్‌పై చర్చలు జరపాలన్నారు. నిరాహారదీక్షలో బి.శ్రీను, రమణమ్మ, మాధవ, పోలమ్మ, మీనాకుమారి కూర్చున్నారు. సంఘనేతలు సింహాచలం, శ్యామలమ్మ, జయప్రద పాల్గొన్నారు.

శ్రీకాకుళం రైతుబజార్ ధరలు

కూరగాయలు	ధర(కిలో) రూ...
టమోటా	రూ. 68
వంకాయలు	రూ. 26
బెండకాయలు	రూ. 20
పచ్చిమిర్చి	రూ. 45
బీరకాయలు	రూ. 27
కాలీఫ్లవర్	రూ. 32
క్యాబేజీ	రూ. 17
క్యారెట్	రూ. 27
దొండకాయలు	రూ. 24
పచ్చిబఠాని	రూ. 32
ఉల్లి	రూ. 13
బీన్స్	రూ. 45
గోరుచిక్కుడు	రూ. 26
బంగాళదుంప	రూ. 11
అరటికాయ(జత)	రూ. 18
చామదుంప	రావడం లేదు
ఎర్రదుంపలు	రూ. 20
నూల్‌కోల్ దుంప	రూ.20
బీట్‌రూట్	రూ. 28
కీర	రూ. 25
ఫ్రెంచ్‌బీన్స్	రూ. 34
కాకరకాయలు	రూ. 29
అల్లం	రూ. 50
గోల్కొండచిక్కుల్లు	రూ. 32
స్వీట్‌పొటాటో	రూ. 16
వెల్లులి	రూ. 70
క్యాప్సీకం	రూ. 58

ఫిల్మ్ సర్టిఫికేషన్ సెంట్రల్ బోర్డు సభ్యురాలిగా 'శవ్వాన'



శవ్వాన ఉమామహేశ్వరి

డేఅండ్‌నైట్ జంక్షన్: శ్రీకాకుళం నగరానికి చెందిన బీజేపీ రాష్ట్రకార్యనిర్వాహక సభ్యురాలు శవ్వాన ఉ మామ హేశ్వరికి మంచి గుర్తింపు లభించింది. ఆమె సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సభ్యురాలిగా నియమితురాలైంది. ఈమేరకు సోమవారం ఆమెకు నియామకపు ఉత్తర్వులు అందాయి. ఉపరాష్ట్రపతి అభ్యర్థి వెంకయ్యనాయుడు సిఫారుసుల మేరకు ఈ నియామకం జరిగింది. ఉమామహేశ్వరి నియామకంపై బీజేపీ రాష్ట్రకార్యదర్శి పైడి వేణుగోపాలం, మాజీ ఎంపీ కణితి విశ్వనాథం, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటగిరి నారాయణరావు, సీనియర్ నాయకులు అట్టాడ రవిబాబ్జీ, దుప్పల రవీంద్రబాబు, సంపతిరావు నాగేశ్వరరావు, సన్యాసిరావు తదితరులు హర్షం ప్రకటించారు. తన నియామకానికి కృషిచేసిన ఎంపీ కంభంపాటి హరిబాబు, ఎమ్మెల్సీలు సోము వీర్రాజు, పీవీఎన్ మాధవ్‌కు.. ఉమామహేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. తనకిచ్చిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తానని ఆమె పేర్కొన్నారు.

జిల్లాస్థాయి చదరంగం పోటీలు రేపు

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2 బుధవారం ఉదయం 9 గంటలనుంచి జిల్లాస్థాయి చదరంగం పోటీలు నిర్వహించనున్నట్టు జిల్లాసంఘ కార్యదర్శి సనపల భీమారావు సోమవారం తెలిపారు. ఈ పోటీలకు 19ఏళ్లలోపు గలవారు అర్హులని, ఈ పోటీలు శ్రీకాకుళం పీఎన్‌కాలనీలోని జిల్లా చెస్‌కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు. ఇక్కడ విజేతలు 7, 8, 9 తేదీల్లో విశాఖలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 97019 59294 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

ఆర్టీసీని పరిరక్షించుకుందాం..

ఈ.యూ. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి దామోదరరావు

శ్రీకాకుళం సిటీ: ఏపీఎస్ ఆర్టీసీపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోంది. అసెంబ్లీని ముట్టడించి అయినా.. ఆర్టీసీని పరిరక్షించుకుందామం అని ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదరరావు అన్నారు. శ్రీకాకుళంలో సోమవారం జరిగిన యూనియన్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్టీసీ దూరమవుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. నష్టాలను సాకుగా చూపించి సంస్థను నిర్వీర్యం చేయడం తగదన్నారు. ఇటీవల విజయవాడ నగరంలో జరిగిన ప్రజా రవాణా-ప్రభుత్వ బాధ్యత అనే అంశంపై అఖిలపక్ష సదస్సు ఏర్పాటు చేశామనీ.. త్వరలో అన్ని జిల్లాలలో ఈ సదస్సులు ఏర్పాటు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. అవసరమైయితే అసెంబ్లీని ముట్టడించేందుకు వెనుకాడేది లేదని పేర్కొన్నారు. కార్మికులంతా పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఎన్ఈసీ రీజియన్ అధ్యక్షుడు బీకె మూర్తి మాట్లాడుతూ.. శ్రీకాకుళం జిల్లాలో సుమారు 60 ప్రైవేట్ బస్సులు స్టేజ్ కేరియర్లగా వివిధ ప్రాంతాల నుంచి తిరుగుతూ.. ఆర్టీసీకి నష్టాన్ని కలుగజేస్తున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. వాటి నియంత్రణకు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు ఇవ్వనున్నామనీ.. త్వరలో పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో ఏఈసీ రీజయన్ గౌరవాధ్యక్షుడు ఎస్ఎస్ఆర్ శర్మ, శ్రీకాకుళం డివిజన్ నాయకుడు కె.గనేశ్వరరావు, సుమన్, ఎస్వీ రమణ, జి.త్రినాథ్, ఎవీఆర్ మూర్తి, పీపీ రాజు, మూర్తి తదితరులున్నారు.



పలిశెట్టి దామోదరరావును సత్కరిస్తున్న యూనియన్ ప్రతినిధులు

ఎంఆర్ టీకా వేసుకో.. పెన్ను తీసుకో..

రోటరీ సెంట్రల్ క్లబ్ వినూత్న ప్రచారం



హెల్త్ అధికారికి పెన్నులు అందజేస్తున్న నటుకుల మోహన్

శ్రీకాకుళం సిటీ: మీజిల్స్, రుబెల్లా టీకా వేయించుకుని ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు చేసుకుందామని శ్రీకాకుళం నగరపాలక సంస్థ హెల్త్ అధికారి ధవళ భాస్కరరావు, రోటరీక్లబ్ శ్రీకాకుళం సెం ట్రల్ అధ్యక్షుడు నటుకుల మోహన్ పిలుపునిచ్చారు. ఈమేరకు పిల్లల తల్లిదండ్రులు సహకరించాలని వారు సోమవారం కోరారు. శ్రీకాకుళం కార్పొరేషన్ కమిషనర్ పీఏ శోభ ఆదేశాల మేరకు ఎంఆర్ టీకా వేసుకో.. పెన్ను తీసుకో అంటూ పిల్లలను ప్రోత్సహించేందుకు రోటరీ క్లబ్ అధ్యక్షుడు నటుకుల మోహన్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు నటుకుల మోహన్ నిర్ణయించారు. శ్రీకాకుళం నగరంలోని దమ్మలవీధిలో పిల్లలందరికీ పెన్నులను అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందుకు అవసరమైన పెన్నులను కార్పొరేషన్ అధికారులకు సోమవారం అందజేశారు. ఆయనతో అందవరపు శంకరనారాయణ, శ్రీనివాస్ ఉన్నారు.

'గ్రామాలను దత్తత తీసుకోండి'



బ్యాంక్ మేనేజర్‌ను సన్మానిస్తున్న స్వామినాయుడు

డేఅండ్‌నైట్ జంక్షన్: ప్రతి విద్యార్థి సమున్నత లక్ష్యంతో విద్యనభ్యసించి.. ఓ గ్రామాన్ని దత్తత తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణా వికాస్ బ్యాంక్ మేనేజర్ జె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మునసపుపేటలోని గాయత్రి కామర్స్, మేనేజ్‌మెంట్ కళాశాలలో సోమవారం జరిగిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశాన్ని , తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించడం విద్యార్థుల బాధ్యత అని గుర్తుచేశారు. విలువలతో కూడిన విద్యనభ్యసించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈసందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక, సంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో గురజాడ సంస్థల అధినేత జి.స్వామినాయుడు, ప్రిన్సిపాల్ పులఖండం శ్రీనివాసరావు, వి.మహేష్, పి.సీతారామనాయుడు, శ్రీనివాసబాబు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీఏ శోభ ఐఏఎస్	కమిషనర్	9849905787
నూకేశ్వరరావు	సహాయ కమిషనర్	9849908099
డి.భాస్కరరావు	ప్రజారోగ్య అధికారి	9849906972
జి.వేంకటేశ్వరరావు	ఇంజనీర్	9000902338
దేవకుమార్	సహాయ సిటీ ప్లానర్	9949996081
కిశోర్‌కుమార్	ప్రణాళిక అధికారి	8897626999
జగన్మోహనరావు	మెప్మా అధికారి	9701385743
అప్పలస్వామి	పట్టణ సర్వేయర్	9849906967
డి.గణేష్	శానిటరీ ఇన్‌స్పెక్టర్	8919228847
ప్రకాష్	శానిటరీ ఇన్‌స్పెక్టర్	9849908966

'104 ఉద్యోగులను రెగ్యులర్ చేయండి'



దీక్షాపరులకు పూలమాలలు వేస్తున్న నాయకులు

కలెక్టరేట్: చంద్రన్న సంచార చికిత్స 104 వాహనం లోపనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేయాలని సిటూ జి ల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట రెండోరోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...పనికి తగిన వేతనం అందించటంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధిక్కరిస్తున్నాయని మండిపడ్డారు. సంచార వాహనం ద్వారా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందిస్తున్న ఉద్యోగులకు తగిన వేతనాలు అమలు చేయకపోవటం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 151 జీవోను తక్షణమే అమలు చేయాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో 104 ఉద్యోగుల సంఘ నాయకులు ఆర్. సురేష్‌బాబు సంఘ నాయకులు అప్పారావు, మహేష్, సాయి, గోవింద్, ప్రసాద్, హరీష్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

బాధితులకు 'చంద్రజ ఛారిటీస్' వితరణ



బాధితులకు చేతికర్రలు, నిత్యావసర వస్తువుల పంపిణీ

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం నగరానికి చెందిన చంద్రజ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని లెప్రసీకాలనీలో బాధితులకు చేతికర్రలు, నిత్యావసర వస్తువులు, ఆహారపదార్థాలను వితరణగా అందజేశారు. వాడపల్లి లక్ష్మి వర్ధంతి పురస్కరించుకుని డీఆర్ఎల్ రాజేశ్వరి చంద్రజా చేతుల మీదుగా బాధితులకు సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తమ తల్లిదండ్రులు వాడపల్లి సుబ్రహ్మణ్యశర్మ, లక్ష్మి చూపించిన సేవామార్గంలోనే తానూ నడుస్తూ.. పలు సేవాకార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుబ్రహ్మణ్యశర్మ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్యాజువల్ లీవ్ మంజూరు

శ్రీకాకుళం సిటీ: ఉపాధ్యాయ సమస్యలపై ఫ్యాప్టో-జాక్టో సంఘాలు చేపట్టిన పదోతరగతి స్పాట్ బహిష్కరణ దినం ఈ ఏడాది ఏప్రిల్ 11ను క్యాజువల్ సెలవుగా మంజూరుచేస్తూ పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ఆదిత్యనాద్‌దాస్ సోమవారం మెమోనెంబర్ 577416 విడుదల చేశారు. స్పాట్ బహిష్కరణ రోజును క్యాజువల్ లేదా స్పెషల్ క్యాజువల్ సెలవుగా మంజూరుచేయాలని ఫ్యాప్టో-జాక్టో ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయడంతో అందుకు విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు మే 1న విశాఖలో జరిగిన సమన్వయసమావేశంలో అంగీకరించారు. ఈ ఉత్తర్వులు విడుదలపై ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలంతో పాటు వివిధ ఉపాధ్యాయసంఘాల ప్రతినిధులు హర్షం ప్రకటించారు.

వైద్యనిపుణుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ నిపుణులు, ఇతర నిపుణులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డా.బొడ్డేపల్లి సూర్యారావు సోమవారం తెలిపారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు, గైనకాలజిస్టులు-3, ఎనస్థీస్టులు-10, పీడియాట్రిస్టులు-6, స్టాఫ్‌నర్సులు-45 పోస్టులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమిస్తామన్నారు. ఆయా పోస్టులకు సంబంధించిన అర్హతలు, మెడికల్ కౌన్సెల్‌లో నమోదైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. ఆగస్టు 8వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలన్నారు. పూర్తి సమాచారంకోసం శ్రీకాకుళం జిల్లా వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.శ్రీకాకుళం.ఎన్ఐసీ.ఇన్ సందర్శించి అందులో పొందుపరిచిన విధంగా అభ్యర్థులు వారివారి దరఖాస్తులను జిల్లా అసుపత్రుల సమన్వయాధికారి, శ్రీకాకుళం కార్యాలయానికి నిర్ణీత గడువులోగా సమ ర్పించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో విజేత యశ్వంత్



యశ్వంత్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

డేఅండ్‌నైట్ జంక్షన్ : విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో పీఎస్ఎన్ఎం హైస్కూల్‌కు చెందిన విద్యార్థి గిడుతూరి యశ్వంత్‌కుమార్ పతకాన్ని గెలుచుకున్నారు. రాషస్థాయి విజేతగా నిలిచి పాఠశాల పేరుప్రఖ్యాతలు ఇనుమడింపచేసిన యశ్వంత్‌కుమార్‌ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివశంకరరావు, ఉపాధ్యాయులు సీహెచ్ రాధాకృష్ణవేణి, జీవరత్నం, డి.లక్ష్మి, టి.రమణకుమారి, చంద్రభూషణ్ శతపతి, టి.శ్రీపూర్ణిమ, విజయలక్ష్మీ, గౌరి, పీఈటీ భాగ్యలక్ష్మి అభినందించారు.

26 మంది ఉపాధ్యాయులకు బదిలీ

పొందూరు: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న 26 మంది ఉపాధ్యాయులకు బదిలీ అయింది. వారు సోమవారం విధుల నుంచి రిలీవ్ అయ్యారు. 44మంది ఉపాధ్యాయులు పనిచేసే పాఠశాల నుంచి ఒకేసారి 26 మంది ఉపాధ్యాయులు విద్యార్థులు ఆందోళనకు గురయాయ్యరు. బదిలీ అయిన హెచ్ఎం ఈదుల గోవిందరావుతో పాటు మిగిలిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా మిగిలిన ఉపా.ధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వారి సేవలను గుర్తుచేసుకున్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై కళింగపట్నంలో ర్యాలీ



కళింగపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కళింగపట్నం(గార) : కళింగపట్నం పీహెచ్‌సీ వైద్యుడు జి.వెంకటరావు ఆధ్వర్యంలో సోమవారం కళింగపట్నంలో ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంఆర్ వ్యాక్సిన్ వేసుకోవడం వల్ల ప్రాణాంత తట్టు, రుబెల్లా వ్యాధు లను పారదోలవచ్చునన్నారు. ఈ టీకా వాడకం వల్ల ఎలాంటి దుష్ప్ర భావాలు ఉండవని స్పష్టం చేశారు. తొమ్మిదినెలల నుంచి 15 ఏళ్ల లోపు వారందరికీ తల్లిదండ్రులు టీకా వేయించాలని కోరారు. ఈ పీహెచ్‌సీ పరిధిలో 3,512 మంది చిన్నారులు ఉన్నట్లు గుర్తించామనీ.. వీరందరికి వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ర్యాలీలో ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. :

మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలను చేరుకోండి



సూచనలు ఇస్తున్న ఎంపీడీవో కాంతారావు

గార : మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల లక్ష్యాలను సాధించేందుకు సిబ్బంది కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందిని ఎంపీడీవో పి.కాంతారావు ఆదేశించారు. అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరుగుదొడ్ల నిర్మాణాలకు జిల్లా అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు గ్రామాల్లో పర్యటించాలన్నారు. మండలంలో 1500 కుటుంబాలు ఉపాధి పనులు వందరోజులు పూర్తి చేయాల్సి ఉండగా.. 735 కుటుంబాలు మాత్రమే వందరోజులపని పూర్తిచేశాయనీ.. మిగిలిన వారూ.. లక్ష్యానికి చేరేలాచర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీవో సీహెచ్ నారాయణరావు, జేఈ నారన్నాయుడు ఉన్నారు.

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553

అలరించిన సంగీత నవావధానం

● తెలుగు వైభవానికి పద్యనాటకం వరం ●రంగస్థల కళాకారుడు డాక్టర్ మీగడ



మాట్లాడుతున్న మీగడ రామలింగస్వామి..హాజరైన నగరవాసులు

పాతశ్రీకాకుళం: తెలుగు వైభవానికి పద్య నాటకం వరం అని ప్రఖ్యాత రంగస్థల కళాకారుడు డాక్టర్ మీగడ రామలింగస్వామి అన్నారు. అంబేద్కర్ ఆడిటోరియంలో సోమవారం చంద్రజ కల్చరల్స్, ఛారిటీస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ రాజేశ్వరి చంద్రజ ఆధ్వర్యంలో సంగీత నవావధానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామలింగస్వామి హాజరై మాట్లాడారు. పాలమీగడ కన్న తెలుగుభాష తీయనిదని అన్నారు. తెలుగుభాషపై యువల సైతం మక్కువ చూపించి, సాహితీరంగంలో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. పద్యనాటకానికి శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో ప్రాధాన్యం ఉందనీ.. పద్యనాటకానికి, తూర్పు భగవతం ప్రాచుర్యంలోకి రావాలంటే కళాకారులకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సంగీతనవావధానిగా మీగడ రామలింగస్వామి ... పృశ్చకులుగా ఎన్.భాస్కరశాస్త్రి, నిష్టల నర్సింహస్వామి, డాక్టర్ పి.శాంతమ్మ, బి .శంకరరావు, పైడి హరనాథ్, బమిడిపాటి గౌరీశంకర్, మేడూరి నర్సింగరావు, జగదీశ్వరశర్మ తదితరుతు నాటకం, శ్లోకం, ప్రబంధం, శతకం, పురాణం, ఆధునికం, అవధానం వంటి ఏడు అంశాలపై ప్రశ్నలు వేశారు. అనంతరం మీగడ రామలింగస్వామిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పులఖండం శ్రీనివాసరావు, ఎల్.రామలింగస్వామి, నెలిమర్లకు చెందిన శ్రీదుర్గాపీఠం వ్యవస్థాపకుడు సమతానందస్వామి తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛతకు మారుపేరుగా జిల్లాను నిలపండి'

కలెక్టరేట్: స్వచ్ఛతకు మారుపేరుగా జిల్లా నిలపాలని నెహ్రూ యువకేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ కె. వెంకటరమణ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ఆగస్టు 1 నుంచి 15వరకు నెహ్రూ యువకేంద్రం ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. యువజన సంఘాలు, మహిళా సంఘాలు, సేవా వలంటీర్లు, ఎన్‌సీసీ కేడెట్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు భాగస్వాములు కావాలని కోరారు. ఆగస్టు 1న గ్రామాల్లో స్వచ్ఛత అవశ్యకతపై చర్చాగోష్ఠి ఉంటుందన్నారు. 2, 3 తేదీల్లో గ్రామాల శుభ్రత, 4 నుంచి 6వరకు మూడు రోజులపాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. 7 నుంచి 10 వరకు గ్రామాల్లో పాఠశాల, అంగన్‌వాడీ, పంచాయతీ భవనాల వద్ద ప్రముఖుల విగ్రహాలను శుభ్రం చేయటం జరుగుతోందన్నారు. 11 నుంచి 13 వరకు ప్రభుత్వం సామాజిక భవనాలు, ప్రాంగణాలు, ఆరోగ్య కేంద్రాలు, పరిసర గ్రామాల్లో యువజన సంఘాలతో సమావేశమై శ్రమదానం చేయటం జరుగుతుందన్నారు. 14న గ్రామాల్లో యువ చైతన్య ర్యాలీ నిర్వహించి స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం ఉంటుందన్నారు. 15న గడిచిన 14 రోజులుగా చేపట్టిన కార్యక్రమాలు వాటి ద్వారా వచ్చే ఫలితాలు మున్ముందు వాటిని కొనసాగించేందుకు చర్యలు నిర్ణయించటం జరుగుతుందని ఆయన వివరించారు.

నేటి నుంచి ఎంఆర్ వ్యాక్సినేషన్

పొందూరు: మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం నుంచి తట్టు, రుబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్ వేయనున్నట్లు తాడివలసపీ హెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ పి.రామతులసి తెలిపారు. సోమవారం ఈమేరకు మండలకేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్యసిబ్బందితోకి పాఠశాలల యాజమాన్యాలు సహకరించి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

లక్ష సంతకాల సేకరణకు శ్రీకారం



మాట్లాడుతున్న చింతాడ రవికుమార్

ఆమదాలవలస : మూతపడ్డ సహకార సుగర్ ఫ్యాక్టరీని తెరిపించే దిశగా కోఆపరేటివ్ సొసైటీ పరిధిలో లక్ష సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పరివర్తన్ ట్రస్టు కన్వీనర్ డాక్టర్ చింతాడ రవికుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఫ్యాక్టరీ సాధనకు ప్రచురించిన కరపత్రాలను ఇంటింటా పంపిణీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఇప్పటికే మండలంతో పాటు సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు, శ్రీకాకుళం, గార, నరసన్నపేట మండలాలలో అనేక గ్రామాలలో తిరిగి కరపత్రాల పంపిణీ చేపట్టామన్నారు. ఫ్యాక్టరీ మూతపడటానికి దాగిన నిజాలను రైతులకు తెలియజేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల, ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ఈ పోరాటంలో సహకరిస్తున్న అన్ని సంఘాలను కలుస్తామని, వాటి సలహాలు, సూచనలతో కలిసి నడుస్తామని స్పష్టం చేశారు. రైతులతో కలిసి ఫ్యాక్టరీని తెరిపించేందుకు ఉద్యమానికి కూడా సిద్ధమని ప్రకటించారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి కో-ఆపరేటివ్ సొసైటీకి అప్పగించేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో చింతాడ రఘు, కె.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బడుగులకు న్యాయం



గొర్రెలను పంపిణీ చేస్తున్న దృశ్యం

పొందూరు : తెలుగుదేశం ప్రభుత్వ పాలనలోనే రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని పీఏసీఎస్ అధ్యక్షుడు కూన సత్యానారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు సీహెచ్ రామ్మోహన్, ఏఎంసీ చైర్మన్ అన్నెపు రాము అన్నారు. సోమవారం కింతలిలో యాదవులకు నిర్వహించిన గొర్రెల యూనిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 50 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5,100 విలువచేసే గొర్రెలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ డి.గణపతి, ఎంపీటీసీ సభ్యుడు వెంకటరమణ, నాయకులు హనుమంతురావు రామారావు తదితరులు పాల్గొన్నారు.

జియో ట్యాగింగ్‌కు సహకరించండి

పొందూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆస్తుల జియో ట్యాగింగ్‌కు ప్రజలు సహకరించాలని మేజర్ పంచాయతీ ఈవో మోహన్‌బాబు కోరారు. పీఆర్ఐఎస్‌లో భాగంగా పంచాయతీల్లో ప్రభుత్వ, పంచాయతీ, ప్రైవేట్ వ్యక్తుల ఆస్తులు జియో ట్యాగింగ్ చేస్తున్నామని వివరించారు. ఇందుకు గ్రామస్థులు అవసరమైన పత్రాలు అందజేసి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

నందిగాంకు 4,340 మధ్యాహ్న భోజన ప్లేట్లు

నందిగాం: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 4,340 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిమిత్తం ప్లేట్లు వచ్చాయి. ఒకటి నుంచి పదో తరగతికి చెందిన విద్యార్థులకు ఈ ప్లేట్లు పంపిణీ చేస్తామని ఎంఈవో జి.నర్శింహులు సోమవారం తెలిపారు. గత విద్యా సంవత్సరం డైస్ రోల్ ప్రాప్తికి వీటిని మండలానికి అందించారని, వీటిని త్వరలోనే పాఠశాలల వారీగా పంపిణీ చేస్తామని చెప్పారు.

జ్ఞానభూమి పోర్టల్‌పై అవగాహన సదస్సు



జ్ఞానభూమి వెబ్ పోర్టల్‌పై శిక్షణ ఇస్తున్న దృశ్యం

కె.కొత్తూరు(టెక్కలి): మారిన విద్యార్థుల ఉపకారవేతనాల విధానం జ్ఞానభూమి వెబ్ పోర్టల్‌కు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని సోమవారం కె.కొత్తూరు దరి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించారు. డివిజన్‌లోని 122 కళాశాలల ప్రిన్సిపాళ్లు ఇందులో పాల్గొన్నారు. నోడల్ ఆఫీసర్ కె.ఎస్.ధనుంజయరావు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. జ్ఞానభూమి వెబ్‌పోర్టల్‌లో విద్యార్థులు రెన్యువల్స్, ఫ్రెష్ రిజిస్ట్రేషన్, రోజువారీ హాజరు, అంతర్జాలంలో నమోదు, ఇ-సిగ్నేచర్ ప్రక్రియ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే రెన్యువల్ విద్యార్థులకు హ్యాండ్ టు హ్యాండ్ శిక్షణ అందించారు.

మంచినీటి కుండీ నిర్మించిన ఉపాధ్యాయుడు



ఉపాధ్యాయుడు నిర్మించిన కుండీ

బోరుభద్ర(సంతబొమ్మాళి): స్థానిక ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు పిలక ధనుంజయ్‌కుమార్ విద్యార్థుల కోసం తన సొంత నిధులతో మంచినీటి కుండీని నిర్మించారు. పాఠశాలలో 60 మంది చదువుతుండగా మంచినీటికి, మధ్యాహ్న భోజనం కోసం ఈ కుండీని తన తండ్రి పిలక లచ్చయ్య జ్ఞాపకార్థం నిర్మించారు. పక్కనే ఉన్న వాటర్‌ట్యాంక్ నుంచి పైపులు ఏర్పాటుచేసి ఈ కుండీకి నీరు వచ్చేలా ఏర్పాటుచేశారు. ధనుంజయకుమార్‌ను గ్రామస్థులు అభినందించారు.

పాఠశాల తనిఖీ చేసిన ఎంఈవో



విద్యార్థులకు ప్రశ్నలు వేస్తున్న ఎంఈవో చిన్నవాడు

చిన్నతుంగాం(సంతబొమ్మాళి): స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఈవో జె.చిన్నవాడు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, వారి రోజువారీ హాజరు పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి పాఠ్యాంశాల్లో ప్రశ్నలు వేశారు. మధ్యాహ్నం భోజనం ఎలా ఉంది, నాణ్యతమైన భోజనం అందిస్తున్నారా అంటూ ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల నిర్వహణ పట్ల హెచ్‌ఎం కాంతారావును ఎంఈవో అభినందించారు.

కృష్ణాపురం తగాదాపై ఎస్పీ ఆరా

కొత్తూరు: మండల పరిధి కృష్ణాపురంలో ఇరువర్గాల మధ్య నెలకొన్న వివాదంపై ఎస్పీ ఆరా తీశారు. వివాదానికి గల కారణాలపై నివేదిక అందించాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. గ్రామంలో వండ్రంగి కుటుంబానికి ధనిక వర్గానికి మధ్య జరుగుతున్న తగాదాపై ఆయన పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి నివేదిక అందించాలని పోలీసులకు సూచించారు.

'తట్టు, రూబెల్లాను సమూలంగా నిర్మూలిద్దాం'

తిలారు(కోటబొమ్మాళి): తట్టు, రూబెల్లా వ్యాధులను సమూలంగా నిర్మూలిద్దామని ఎంపీపీ తర్ర రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన కోటబొమ్మాళి మండలం తిలారులో నిర్వహించిన ర్యాలీనుద్దేశించి మాట్లాడారు. తట్టు, రూబెల్లా వ్యాధులపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, చిన్నచిన్న సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే దగ్గర్లో ఉన్న పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిలారు పీహెచ్‌సీ వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక పీఎన్ కాలనీలోని బీసీ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా ర్యాలీ నిర్వహించి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.చిట్టిబాబు, ఏపీటీఎఫ్ నేత ఎల్.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన

సంతబొమ్మాళి: తట్టు, రూబెల్లా వ్యాధులపై విద్యార్థులకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు విద్యార్థులు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. ఆగస్టు 1 నుంచి అందరు విద్యార్థులు ఈ వ్యాక్సిన్ వేయించుకొని తట్టు, రూబెల్లా వ్యాధి నుంచి రక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అప్పలరాజు, ఏఎన్ఎం మేరీతో పాటు ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సంతబొమ్మాళి: విద్యార్థులకు రూబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం



కోటబొమ్మాళి: తిలారులో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, ప్రజాప్రతినిధులు

రహదారి సౌకర్యానికి స్థల పరిశీలన



రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న కళింగ కోమట్ల సంఘ ప్రతినిధులు

టెక్కలి: స్థానిక కొండ్రవీధిలోని వైశ్యచౌల్ట్రీకి పోలీస్ సీఐ కార్యాలయ సమీపం నుంచి రహదారి సౌకర్యం కల్పించేందుకు సోమవారం రెవెన్యూ అధికారులు కళింగ కోమట్ల సంఘం ప్రతినిధులతో కలిసి స్థలపరిశీలన చేశారు. రహదారికి ఎంత స్థలం అవసరం, ప్రస్తుతం ఉన్న స్థలం వివరాలను తహసీల్దార్ ఆర్.అప్పలరాజు, సర్వేయర్లు సుభాష్, వెంకటరమణ తదితరులు కొలతలు వేసి పరిశీలించారు. మంత్రి అచ్చెన్నాయుడు ఇటీవల టెక్కలిలో పాదయాత్ర చేసినప్పుడు వైశ్య సంఘం అధ్యక్షుడు లాడి శ్రీనివాసరావు అభ్యర్థన మేరకు స్థలాన్ని ఇచ్చేందుకు ఉన్న వనరులను పరిశీలించి రహదారి సౌకర్యం కల్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దీంతో రెవెన్యూ అధికారులు ఈ స్థల పరిశీలన చేశారు. ఈ పరిశీలనలో లాడి శ్రీనివాసరావు, జామి నర్శింహమూర్తి, బోయిన నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

'ఆక్రమణలు తొలగించి భూములు అప్పగించండి'



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

ఎల్.ఎన్.పేట: మండలంలోని సరడాం గ్రామ రెవెన్యూ పరిధిలోని తమ భూముల్లోని ఆక్రమణలు తొలగించి వాటిని అప్పగించాలని సీతంపేట మండలం ఆడలి గ్రామానికి చెందిన ఎన్.సోమయాజీ, వి.దేవకుమర్, సీతయ్యతోపాటు 30 మంది సోమవారం తహసీల్దార్ కె.అప్పారావుకు వినతిపత్రం ఇచ్చారు. 20 ఏళ్ల క్రితం ప్రభుత్వం ఒక్కొక్కరికి 3.98 ఎకరాల డీ పట్టాభూమిని సర్వే నెంబర్ 1-3/19లో ఇచ్చిందని, తమ పేరుమీదే 1బీ రికార్డులు ఉన్నాయని, అయితే బొత్తాడిసింగి గ్రామానికి చెందిన కొంతమంది ఆ భూములను ఆక్రమించుకుని తమకు అన్యాయం చేస్తున్నారు. ఆక్రమణదారులను ఖాళీ చేయించి తమకు భూములు అప్పగించాలని కోరారు. వారి వెంట కె.తవుడు, ఎస్.రాజారావు, ఎం.సూర్యనారాయణ, టి.ముఖలింగం, ఎన్.రామారావు, ఎన్.గానయ్య తదితరులు ఉన్నారు.

నర్సరీని సందర్శించిన అధికారులు

పాతపట్నం: అటవీ శాఖ సారథ్యంలో నిర్వహిస్తున్న నర్సరీలను అధికారులు సోమవారం ఆకస్మికంగా సందర్శించినట్లు పాతపట్నం రేంజర్ సోమశేఖర్ తెలిపారు. అటవీ శాఖ పాతపట్నం రేంజ్ పరిధిలో పెంచుతున్న వివిధ నర్సరీలను శ్రీకాకుళం, విశాఖపట్నంకు చెందిన అధికారులు శాంతిస్వరూప్, రాహుల్‌పాండే పరిశీలించినట్లు చెప్పారు.

నర్సరీని పరిశీలిస్తున్న అధికారులు →



ఎమ్మార్సీకి చేరిన పాఠ్యపుస్తకాలు



హెచ్‌ఎంలకు పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

పాతపట్నం: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించడానికి పాఠ్యపుస్తకాలు స్థానిక ఎమ్మార్సీకి సోమవారం చేరాయని మండల విద్యాశాఖాధికారి బి.సింహాచలం తెలిపారు. ఒడియా మాధ్యమానికి 15 వేలు, ఆంగ్ల మాధ్యమానివి 3267, తెలుగు మాధ్యమానికి సంబంధించి 9327 పుస్తకాలు వచ్చినట్లు చెప్పారు. వీటిని సంబంధిత పాఠశాలలకు పంపిస్తున్నట్లు పేర్కొన్నారు.

'క్రషర్ ఏర్పాటుకు అనుమతి రద్దు చేయండి'

పాతపట్నం: మండలంలోని కోదూరు పంచాయతీ పరిధిలో క్రషర్ ఏర్పాటుకు ఇచ్చిన అనుమతి రద్దుచేయాలని కోరుతూ ఆ గ్రామవాసులు గ్రీవెన్స్ సెల్‌లో సోమవారం అర్జీ ఇచ్చారు. ఈ వారం గ్రీవెన్స్ సెల్‌కు మూడు వినతులు వచ్చినట్లు ఎంపీడీవో బి.చిన్నమ్ముడు తెలిపారు.

'బదిలీలు పారదర్శకంగా జరగాలి'

పాతపట్నం: సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా జరగాలని ఆపస్ మండల శాఖ అధ్యక్షుడు మురళీ మోహన్ పాత్రో డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక అచ్యుతాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సంఘ సమావేశంలో మాట్లాడారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

పాతపట్నం: ప్రభుత్వం సరఫరా చేసిన ప్లేట్లను స్థానిక పిల్లివీధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం విద్యా కమిటీ చైర్‌పర్సన్ బోనెల పార్వతి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎన్.గణపతి మాట్లాడుతూ సర్కారు పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విషయమై గ్రామాల్లో ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్థల దాతలు ఇప్పిలి ఆదిలక్ష్మి దంపతులు, సిర్ల జోగారావు, ఉపాధ్యాయుడు పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ప్లేట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం →



నేటి నుంచి ఎంఆర్ వ్యాక్సినేషన్

నందిగాం: మండలంలో మంగళవారం నుంచి తట్టు, రూబెల్లా నివారణకు వ్యాక్సినేషన్ జరుపనున్నట్లు నందిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఎస్.చలమయ్య తెలిపారు. ఆయన సోమవారం విలేఖరులతో మాట్లాడుతూ ప్రాణాంతకమైన తట్టు, రూబెల్లా వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఈ వ్యాక్సినేషన్ చేయనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో సుమారు పదివేల మంది పిల్లలకు టీకాలు చేసేందుకు 52 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. నందిగాం ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఫెర్రో ఎల్లాయీస్ తెరిచేదెప్పుడో?

● వీధిన పడ్డ కాంట్రాక్ట్ కార్మికులు

టెక్కలిటౌన్: టెక్కలికి అతి సమీపంలోని రావివలస ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమ మూతపడడంతో ఆ పరిశ్రమను నమ్ముకొని కాంట్రాక్ట్ కార్మికులు వీధిన పడ్డారు. ఈ ఫ్యాక్టరీ ప్రారంభమైన మొదట్లో లాభాల బాటలో పయనించింది. ప్రముఖ కార్పొరేట్ కంపెనీలు శారదా ఫెర్రో ఎల్లాయిస్, జీఎంఆర్, కెయిల్, మెట్‌కోర్ వంటి సంస్థలు నడిపించినప్పుడు ఈ పరిశ్రమలో పనిచేసే కార్మికులకు సక్రమంగా జీతాలు అందేవి. ఒడిశా నుంచి ముడిసరుకు దిగుమతి చేసుకొని రోజుకు సుమారు 80 టన్నుల ఐరన్ మెటల్ తయారుచేసి విశాఖ స్టీల్‌ప్లాంట్‌తో పాటు పలు రాష్ట్రాలకు ఎగుమతి చేసేవారు. అయితే నష్టాల పేరుతో ఈ ఫ్యాక్టరీని రెండేళ్ల కిందట మూసివేశారు. దీంతో ఈ పరిశ్రమను నమ్ముకొన్న 500 మంది కాంట్రాక్ట్ కార్మికులు వీధిన పడ్డారు. వీరు మరో గత్యంతరం లేక ఫ్యాక్టరీ ఎప్పుడు తెరుస్తారా అని ఎదురుచూస్తున్నారు. ఫ్యాక్టరీలో పనిచేసే ఉద్యోగులకు ప్రతినెలా జీతాలు చెల్లిస్తుం డడంతో మళ్లీ తెరుచుకుంటుందని కాంట్రాక్ట్ కార్మికులు ఆశిస్తున్నారు. తమ కష్టాలు తీర్చాలని గతంలో రాష్ట్ర కార్మిక మంత్రి బాధ్యతలు నిర్వహించిన కింజరాపు అచ్చెన్నాయుడుకు విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినా నేటికీ ఫ్యాక్టరీ తెరుచుకోకపోవడంతో వీరి బతుకులు అగమ్యగోచరంగా మారాయి. నవ్యాంధ్రప్రదేశ్‌లో కొత్త పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ప్రకటిస్తున్న ప్రజాప్రతినిధులు ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమ మూతనపడినా ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడంపై కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లాభాలు వచ్చే ఈ పరిశ్రమ ఖాయిలా పడడంతో ప్రభుత్వం స్పందించి ఈ పరిశ్రమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



రావివలసలో మూతపడిన మెట్‌కోర్ ఫెర్రో ఎల్లాయీస్ ఫ్యాక్టరీ

బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కాపుగోదాయవలస(సంతబొమ్మాళి): స్థానిక బీసీ స్కూల్ నుంచి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను సోమవారం గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాలలో పనిచేసిన ఎస్.గురునాధరావు, ఎం.ప్రభాకరరావు, కె.వైకుంఠరావు బదిలీపై వెళుతున్నారు. పాఠశాలలో విద్యాబోధన మెరుగుకు వీరు ఎంతో కృషిచేశారని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సామ సంజీవరావు, ఎం.సీతారాం, టి.హరిప్రియ, అంగన్‌వాడీ కార్యకర్త ముత్యాలమ్మ, నరసమ్మ, మీనమ్మ పాల్గొన్నారు.

'గ్రీవెన్స్‌సెల్‌కు డుమ్మా కొడితే తీవ్ర చర్యలు'


గ్రీవెన్స్ సెల్ నిర్వహిస్తున్న అధికారులు

కోటబొమ్మాళి: మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌సెల్‌కు గైర్హాజరయ్యే అధికారులపై చర్యలు తీవ్రంగా ఉంటాయని ఎంపీడీవో ఎం.రేణుక అన్నారు. గ్రీవెన్స్‌సెల్‌కు కొన్ని శాఖల అధికారులు డుమ్మా కొట్టడం, మరికొందరికి సమయపాలన లేకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకముందు గ్రీవెన్స్ సెల్‌కు రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు ఎప్పుడు హాజరవుతారో తెలియదని, ఈ విషయాన్ని అధికారులంతా దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురి నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.శివబ్రహ్మానంద్, ఎంఈవో టి.నారాయణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కె.కనకేశ్వరరావు, విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్, ఉపాధి ఏపీవో జి.హరిప్రసాద్, హౌసింగ్ ఏఈ మాధవరావు, పశువైద్యశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ సెల్‌కు అధికారుల తాకిడి


గీవెన్స్ సెల్‌కు హాజరైన అధికారులు

సంతబొమ్మాళి: చాలారోజుల తరువాత మండల గ్రీవెన్స్ సెల్‌కు అధికారుల తాకిడి పెరిగింది. కొన్ని వారాలుగా అధికారులు ఈ కార్యక్రమానికి డుమ్మా కొట్టడం పరిపాటయింది. ఇటీవల జడ్పీ సమావేశంలో దీనిపై చర్చ కూడా జరిగింది. గైర్హాజరైన అధికారులపై చర్యలు తప్పవన్న హెచ్చరికల నేపథ్యంలో సోమవారం వారి హాజరీ పెరిగింది.

అంగన్‌వాడీ రిజర్వేషన్ మార్చాలని వినతి

సంతబొమ్మాళి: మండలంలోని కాపుమర్రువాడకు సంబంధించి అంగన్‌వాడీ ఆయా పోస్టు రిజర్వేషన్ మార్చాలని వైస్ ఎంపీపీ సూరాడ భీమారావు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ పోస్ట్ బీసీ-డీకి కేటాయించారని, అయితే ఆ కేటగిరికి సంబంధించి రిజర్వేషన్ ఉన్న వ్యక్తులు ఎవరూ ఆ గ్రామంలో లేకపోవడంతో కొంతకాలంగా ఆ పోస్టు భర్తీకాకుండా ఉందన్నారు. దీంతో పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని రిజర్వేషన్ మార్చి గ్రామంలో ఉన్న ఇతర కులస్తుల రిజర్వేషన్‌తో నోటిఫికేషన్ జారీచేయాలని కోరారు.

'రిజిస్ట్రేషన్ ఆదాయం పెరిగింది'


రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా రిజిస్ట్రార్ జానకిదేవి

టెక్కలిటౌన్: భూములు, భవనాలు ఇతర రిజిస్ట్రేషన్లకు సంబంధించి ప్రభుత్వం ఆగస్టు 1 నుంచి అమలుచేయనున్న మార్కెట్ విలువలను టెక్కలి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో మార్పు చేశారా, లేదా అన్నదానిపై జిల్లా రిజిస్ట్రార్ సిహెచ్.జానకీదేవి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గిందని, అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది ఆదాయం మెరుగుపడిందని తెలిపారు. జిల్లాలో అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను సోమవారం పరిశీలించినట్లు చెప్పారు. మార్కెట్ విలువల పెంచుతూ ప్రభుత్వం జీవో జారీచేసిన వెంటనే 25 శాతం పెంచుతూ కొత్త రేట్ల ప్రకారం రిజిస్ట్రేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈమెతో పాటు సబ్‌రిజిస్ట్రార్ సనపల వేణు ఉన్నారు.

మరుగుదొడ్ల బిల్లులు చెల్లించరూ...

నందిగాం: మరుగుదొడ్లు నిర్మించాం బిల్లులు చెల్లించండంటూ నందిగాంకు చెందిన లబ్ధిదారులు గ్రీవెన్స్‌సెల్‌లో విజ్ఞప్తి చేశారు. సో మవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్య క్రమానికి ఐదు వినతులు వచ్చాయి. అన్నీ మరుగుదొడ్ల బిల్లుల కోసమే రావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.రాంబాబు, కె.సురేష్, రాజారావు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'అభివృద్ధిని చూసి ఓర్వలేకే మంత్రిపై విమర్శలు'

టెక్కలి: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని టెక్కలి సర్పంచ్ కృష్ణవేణి బెహరా అన్నారు. సోమవారం ఆమె టెక్కలిలో విలేఖరులతో మాట్లాడుతూ పదేళ్ల కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు టెక్కలి పంచాయతీని ఏ అభివృద్ధి చేశారో చెప్పగలరా అని ప్రశ్నించారు. మూడేళ్లలో అచ్చెన్నాయుడు చేసిన కార్యక్రమాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. సత్తారు ఉషారాణి ప్రాదేశిక పరిధిలోనే రూ.50 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు జరిగాయని గుర్తుచేశారు. ఉనికి కోసం విమర్శలు చేయడం సహేతికం కాదన్నారు. ఈ సమావేశంలో కాళీ బెహరా, బర్ల తవిటయ్య, దల్లి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.


విలేఖరుల సమావేశంలో టీడీపీ నాయకులు

'వికలాంగుల పథకాలు సద్వినియోగం కావాలి'

కోటబొమ్మాళి: రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల కోసం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారి సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు రత్నాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మూడు చక్రాల సైకిళ్లు అవసరమైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివాహం చేసుకున్న వికలాంగులకు ప్రభుత్వం రూ.లక్ష ఇస్తోందని చెప్పారు. దరఖాస్తులు తమ వద్ద అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు సంప్రదించాలని సూచించారు.


మాట్లాడుతున్న శ్రీనివాస్

'టెక్కలి అభివృద్ధి ఇన్నాళ్లకు గుర్తుకొచ్చిందా?'

టెక్కలి: మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడుకు టెక్కలి నియోజకవర్గ అభివృద్ధి ఇప్పుడు గుర్తుకొచ్చిందా అని వైసీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు చింతాడ మంజు ప్రశ్నించారు. సోమవారం ఆమె టెక్కలిలో విలేఖరులతో మాట్లాడుతూ తొమ్మిది నెలల్లో మంత్రి టెక్కలి రూపురేఖలు మారుస్తానని, ఎంపీ రైల్వేస్టేషన్ అభివృద్ధి చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టెక్కలికి మహిళా జూనియర్ కళాశాల, టెక్కలి నుంచి తరలిపోయిన ప్రభుత్వ కార్యాలయాలు వెనక్కిరప్పించడంలో విఫలమైన మంత్రి, ఎంపీ ఇప్పుడేమో అభివృద్ధి జపం చేస్తున్నారన్నారు. రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయని ఏడాదిగా చెబుతున్న మంత్రి, ఎంపీ పనులు చేయించడంలో ఎందుకు తాత్సారం చేయిస్తున్నారని ప్రశ్నించారు.

'మంత్రిగారూ టెక్కలి పారిశుధ్యం మాటేమిటి'

టెక్కలిటౌన్: టెక్కలిని సుందరంగా తీర్చిదిద్దుతానని ప్రతి బహిరంగ సమావేశంలో చెబుతున్న మంత్రి అచ్చెన్నాయుడు పారిశుధ్యాన్ని మాత్రం పట్టించుకోవడం లేదని వైసీపీ మండల శాఖ అధ్యక్షుడు బెండి గౌరీపతి అన్నారు.


విలేఖరుల సమావేశంలో వైసీపీ నాయకులు

ఆయన విలేఖరులతో మాట్లాడుతూ టెక్కలిలో విద్యుత్ స్తంభాలు ఎన్నివున్నాయో తెలియని అధికారులతో పరిపాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. 98 గ్రామాలకు తాగునీరు ఇవ్వాల్సిన ప్రాజెక్ట్‌ను ఒక టెక్కలికే పరిమితం చేశారని ఆరోపించారు. రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లు తొలగిస్తున్నారు తప్ప రోడ్లు ఎక్కడా ప్రారంభించకుండా పైలాన్‌లు కట్టడం తెలుగుదేశం నాయకులకే దక్కిందన్నారు. ఆయన వెంట చింతాడ గణపతిరావు, తిర్లంగి జానకిరామయ్య, సత్తారు సత్యం తదితరులు ఉన్నారు.

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: గౌతమ్‌నంద
భవాని	: ఫిదా

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: నిన్నుకోరి
అనుపమ	: గౌతమ్‌నంద